

పురాతనమైన సమస్తరోగాలకు

**ఆయుర్వేద చికిత్స**

మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల నొప్పులకు వనమూలికలతో వైద్యం చేయబడును.

శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము

నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం

మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :41 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | శుక్రవారం 19 జూన్ 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


## ఈ-కేబినెట్ విధానానికి తెలంగాణ

# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

### ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో అమలులో ఉన్న ఈ-కేబినెట్ విధానం

### ఈ విధానం కోసం రూ. 2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్న వైనం

### ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించే వెసులుబాటు




తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. క్యాబినెట్ సమావేశాలను డిజిటల్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విధానం అమలు కోసం రూ.2 కోట్ల వ్యయంతో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం ఉత్తరాఖండ్ రాష్ట్రంలో అమలులో ఉన్న క్యాబినెట్ డిజిటల్ విధానాన్ని తెలంగాణ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసి అమలు చేయనున్నారు.

**ప్రధాన అంశాలు:**

నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ సర్వీసెస్ ఇన్‌కార్పొరేటెడ్ **(NICSI)**తో చర్చలు జరిపి సాఫ్ట్‌వేర్‌ను అనుకూలీకరిస్తున్నారు. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ (టీడీటీఎస్)ను నోడల్ ఏజెన్సీగా నియమించారు. ప్రాజెక్టు మొదటి విడతగా రూ.20 లక్షల నిధులు విడుదల చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ట్యాబ్‌లు, కంప్యూటర్ల ద్వారా ఎజెండాలు, ఫైల్స్ పరిశీలించవచ్చు. క్యాబినెట్ నోట్స్, ప్రతిపాదనలు, నిర్ణయాలు పూర్తిగా డిజిటల్ రూపంలో ఉంటాయి. ఈ విధానం ద్వారా పరిపాలనలో వేగం, పారదర్శకత, సౌలభ్యాన్ని పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డేటా లీకేజీ, హ్యాకింగ్ నివారణకు ప్రత్యేక లాగిన్ ఐడీలు, పాస్‌వర్డ్‌లు, బలమైన సెక్యూరిటీ వ్యవస్థలను అమలు చేయనున్నారు.

## రాయదుర్గం భూముల వేలంపై

# తెలంగాణ హైకోర్టు స్టే..



**హైదరాబాద్:** రాయదుర్గం భూముల వేలంపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. మూడు వారాల పాటు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మూడు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఈ సందర్భంగా ప్రతివాదులను న్యాయస్థానం ఆదేశించింది. రాయదుర్గంలోని సర్వే నంబర్ 83/1లోని భూమికి ఇటీవల వేలం నిర్వహించారు. ఈ స్థలాన్ని ఎకరాకు రూ.237కోట్ల చొప్పున గౌరా వెంచర్స్ కొనుగోలు చేసింది. అయితే, ఆ భూమిలో 5 ఎకరాలు తమదేనంటూ హైకోర్టును ఎస్బీఐ బ్యాంక్ ఆశ్రయించింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేసింది. సర్వే నెంబర్ 83/1లోని 5 ఎకరాల భూమి తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై ఈరోజు (గురువారం) విచారణ చేపట్టిన ధర్మాసనం.. రాయదుర్గం భూముల వేలంపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## హర్మ్యూజ్ జలసంధి

# తెరుచుకుంది...



**న్యూఢిల్లీ జూన్ 18:**మిడిలీస్ట్‌ను కుదిపేసిన ఇరాన్-అమెరికా యుద్ధానికి ముగింపు దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ యుద్ధ విరమణకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసినట్లు వైట్ హౌస్ ప్రకటించింది. ఈ ఒప్పందంతో ప్రపంచ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోనుంది. అయితే ఒప్పందాన్ని ఇజ్రాయెల్ పూర్తిగా అమలు చేస్తుందా లేదా అన్నదానిపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. ఈ ఒప్పందం తర్వాత ఇరాన్ ఒక ప్రకటన చేసింది. శాంతి ఒప్పందంపై చర్చలు పూర్తయ్యాని పేర్కొంది. ఒప్పంద అములుకు ఇది పరీక్ష సమయం అని తెలిపింది. అయితే ఈ రెండు దేశాల మధ్య దాదాపు 14 అంశాలపై రాజీ కుదిరినట్టు తెలుస్తోంది. ఈ 14 అంశాలకు ఏవి అని కూడా తాజాగా అమెరికా ప్రకటించింది. లెబనాన్‌తో పాటు అన్ని వైపులా సైనిక చర్యల నిలిపివేతకు అమెరికా అంగీకరించింది. ఇరాన్-అమెరికా తుది ఒప్పందానికి 60 రోజుల గడువు ఉంటుంది. పరస్పర అంగీకారంతో ఇరు దేశాలు ఈ గడువును పెంచుకోవచ్చు. 30 రోజుల్లో హర్మ్యూజ్ దిగ్బంధనాన్ని పూర్తిగా ఎత్తివేసి, టోల్ లేకుండా ఇరాన్ నౌకలను అనుమతించాలి.. ఇరాన్ పునర్నిర్మాణ కోసం 300 బిలియన్ డాలర్ల నిధి ఏర్పాటు చేస్తారు. అణ్వాయుధాన్ని ఎప్పటికీ తయారు చేయకూడదని ఇరాన్ అంగీకరించింది. అలాగే ఆంక్షలు ఎత్తివేసే వరకు స్వేచ్ఛగా చమురు అమ్ముకునేందుకు అంగీకరించాలని ఇరాన్ కోరింది. అయితే ఈ మొత్తం 14 అంశాల్లో యురేనియం సంబంధించి ఎక్కడా ప్రస్తావన జరగలేనట్టు కనిపిస్తోంది.

## రికార్డు స్థాయి

# వరి దిగుబడి..



## తెలంగాణలో సన్న బియ్యానికి రెక్కలు..

**హైదరాబాద్, జూన్ 18:**దేశంలోనే అత్యధిక ధాన్యం ఉత్పత్తి సాధించిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచినప్పటికీ.. మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు మాత్రం ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు సన్న బియ్యం నిల్వలను అక్రమంగా దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. గత 10 రోజుల్లోనే కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు ధరలు పెరిగాయి. ముఖ్యంగా డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యాన్ని తక్కువ పరిమాణంలో మార్కెట్లోకి వదులుతూ వ్యాపారులు సామాన్య, మధ్యతరగతి వినియోగదారులను నిలువునా దోచుకుంటున్నారు. దేశంలోనే అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. కానీ ఈ రికార్డు స్థాయి దిగుబడులు స్థానిక వినియోగదారులకు మాత్రం ఎలాంటి ఉపశమనాన్ని - మిగతా3లో

## ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ విడుదల చేయండి...



మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్:**ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడి 30 నెలలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ టీజీఎస్ఆర్టీసీ పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సచివాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం - మిగతా3లో

## త్వరలో రైతు భరోసా

# నిధులు విడుదల

### కేబినెట్‌లో కీలక నిర్ణయాలు.. వెల్లడించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, జూన్18**: వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. జూన్ 30వ తేదీన మధిరలో రైతు సమ్మేళనం పేరిట నిర్వహించే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేస్తారని తెలిపారు. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్ల సమావేశంలో వివరించారు. ఏడు రకాల సన్నాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి ఉత్తమ్. మార్కెట్లో వాటికి ఉన్న డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మన రాష్ట్రం నుంచి కేంద్రం తక్కువ ధాన్యం సేకరించడంపై ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తమైందని పేర్కొన్నారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని డిమాండ్ చేశామని తెలిపారు. కేంద్రం కనీస మద్దతు ధర ఇచ్చి కొనే ధాన్యాన్ని మాత్రమే తెలంగాణ కొనాలని నిర్ణయించామన్నారు. ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై పలుమార్లు కేంద్రానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలు రాశారని గుర్తు చేశారు. త్వరలో ఢిల్లీకి వెళ్లి ఆయా అంశాలను కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయించామన్నారు. రామగుండంలో తయారయ్యే యూరియాలో అత్యధిక శాతాన్ని తెలంగాణకే కేటాయించాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే హైదరాబాద్ మెట్రో విస్తరణకు కూడా సహకరించాలని కేంద్రాన్ని కోరారు. అందుకు మెట్రో



రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఐఆర్ఎఫ్‌సీ **(IRFC)** నుంచి రావాల్సిన రుణాన్ని వెంటనే విడుదల చేయించాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకులు లేకుండా ప్రాజెక్టుల అనుమతులు ఇప్పించడానికి కలిసి రావాలని బీజేపీ ఎంపీలకు ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు. ఇకపై డిజిటల్ క్యాబినెట్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూన్ 21వ తేదీన జరిగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇక వీబీ-జీ ఆర్‌ఏఎం జీ **(VB-G RAM G)**పై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సబ్ కమిటీలో మంత్రులు సీతక్క, తుమ్మల, ఉత్తమ్ ఉంటారు. దీనిపై ఇతర రాష్ట్రాల్లో అధ్యయనం తర్వాత.. జూన్ 25 లోపు ప్రభుత్వానికి కేబినెట్ సబ్ కమిటీ నివేదిక అందజేయనుందని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

## గులాబీ ఓవర్

# కాన్ఫిడెన్సేనా...




**హైదరాబాద్ జూన్ 18:**తెలంగాణలో బీఆర్ఎస్ తన ఓట్ల శాతాన్ని కాపాడుకునే ప్రయత్నం మొదలు పెట్టింది. గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం కంటే పెంచుకునేందుకు అవసరమైన వ్యూహాలను రచిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో పాటు తమకు అనకూల ఓటు పెరుగుతుందని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఎవరు అవునన్నా కాదన్నా బీఆర్ఎస్ తెలంగాణలో క్షేత్రస్థాయిలో బలంగా ఉంది. మరొకవైపు బీజేపీ బలపడుతుంది. బీజేపీ తమ ఓటు బ్యాంకును చీల్చకుండా జాగ్రత్తలు తీసుకుంటూనే కాంగ్రెస్ పై వ్యతిరేక ఓటును తాము రాబట్టుకునే ప్రయత్నంలో కారు పార్టీ ఉంది. పార్టీ అగ్రనేత కేసీఆర్ సూచనల మేరకు కీలక నేతలు ఇప్పటికే ఆ పనిలో నిమగ్నమయ్యారు. సహజంగా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ఖచ్చితంగా అంతో ఇంతో వ్యతిరేకత ఉంటుంది. పాజటివిటీ కంటే నెగిటివిటీ ఓటు ఎక్కువగా ఉంటుంది. అందుకు కాంగ్రెస్ కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే గతంలో బీఆర్ఎస్ రెండు దఫాల తర్వాత వచ్చిన వ్యతిరేకతతోనే కాంగ్రెస్ మొన్నటి ఎన్నికల్లో విజయం సాధించింది. అయితే ఎప్పుడూ పదేళ్లు ఒకే పార్టీ ఉంటుందని అనుకోవడం కేవలం గణాంకాల కోసమే. ప్రాక్టికల్ గా కుదరదు. మరొకవైపు - మిగతా3లో




## నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు

# తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం

హాల్ టికెట్ చూపిస్తే బస్సు ప్రయాణం ఉచితమని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

నీట్ పరీక్షలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో మళ్లీ పరీక్ష నిర్వహిస్తున్న ఎన్టీఏ

- మిగతా3లో

## సంపాదకీయం

# మళ్లీ తెరపైకి డిలిమిటేషన్

జనాభా ఆధారిత డీలిమిటేషన్ ఫార్ములాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసి, దేశ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నందుకు తమకు సీట్లను తగ్గించి శిక్షిస్తారా? అని చంద్రబాబు నాయుడు, స్టాలిన్ వంటి నేతలు ఇప్పటికే బహిరంగంగానే ప్రశ్నించారు. ఒకవేళ కేంద్రం 50 శాతం పెంపు ఫార్ములాను మొండిగా ముందుకు తీసుకెళ్తే దక్షిణాది పార్టీలు ఖచ్చితంగా వ్యతిరేకిస్తాయి. అయితే, ఒకవేళ ప్రధాని ఆర్థిక సలహా మండలి ప్రతిపాదించిన 'టార్గెటెడ్ అండ్ వెయిటెడ్' పద్ధతిని ప్రవేశపెట్టి.. జనాభా నియంత్రించిన రాష్ట్రాలకు ప్రత్యేక వెయిటేజీ ఇస్తే మాత్రం దక్షిణాది పార్టీలు ఆ ఫార్ములాకు ఓటేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టంగా మారినప్పటికీ, అది అమలు కావాలంటే డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి కావడం సాంకేతికంగా అత్యంత కీలకం. ఉత్తరాదిలోని ఎస్పీ, ఆర్జేడీ వంటి పార్టీలు కోటాలో కోటా ఓబీసీ మహిళలకు ప్రత్యేక రిజర్వేషన్ డిమాండ్ చేస్తున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే డీలిమిటేషన్ బిల్లు, ఒక దేశం, ఒక ఎన్నిక బిల్లు రెండింటికీ పార్లమెంటరీ ఆమోదం పొందాలని ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తున్నది. డీలిమిటేషన్ బిల్లును ఆమోదింపచేయడానికి ప్రభుత్వం గతంలో చేసిన ప్రయత్నానికి పార్లమెంట్‌లో అవసరమైన మద్దతు లభించకపోవడంతో ఈ అంశం మళ్లీ వెలుగులోకి వచ్చింది.అయితే, పార్లమెంట్‌లో ఎన్డీఏ బలం పెరుగుతున్న తరుణంలో, మహిళా ఓటర్ల మద్దతును పూర్తిగా స్వంతం చేసుకోవడానికి కేంద్రం ఈ రెండు బిల్లులను ఒకేసారి ముడిపెట్టి ఆమోదించే వ్యూహంతో ముందుకు వెళ్తోందిరాబోయే రోజుల్లో డీలిమిటేషన్ చర్చ కేవలం సీట్ల సంఖ్యకు పరిమితం కాకుండా.. భారతదేశ సమాఖ్య స్ఫూర్తి కి ఒక పెద్ద పరీక్షగా మారబోతోంది. మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌లో లభించిన 2/3 వంతు మెజార్టీతో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందా, లేదా దక్షిణాది రాష్ట్రాల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ఆర్థిక సలహా మండలి సూచించిన సమతుల్య ఫార్ములా వైపు మొగ్గు చూపుతుందా అనేది తేలాల్సి ఉంద దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన , మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుపై రాజకీయ సమీకరణాలు అత్యంత వేగంగా మారుతున్నాయి. గతంలో ఎన్డీఏ కూటమికి పార్లమెంట్‌లో మూడింట రెండు వంతుల మెజార్టీ లేకపోవడం వల్ల ఈ రాజ్యాంగ సవరణల ప్రక్రియ సాధ్యం కాదనే చర్చ నడిచింది. అయితే, లోక్‌సభలో అనూహ్యంగా తృణమూల్ కాంగ్రెస్ కి చెందిన సుమారు 20 మంది ఎంపీలు ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం, ఇండీ కూటమిలోని సమాజ్‌వాదీ పార్టీ వంటి కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా మహిళా రిజర్వేషన్ల క్రెడిట్ కోసం సానుకూల సంకేతాలు ఇస్తుండటంతో మోదీ-షా ద్వయానికి అవసరమైన సంఖ్యాబలం సమకూరుతున్నట్లు స్పష్టమవుతోంది. అసలు డీలిమిటేషన్ ఏ ప్రాతిపదికన జరగబోతోంది? దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తు ఏంటి? ఈ ఫార్ములా ప్రకారం.. ప్రస్తుతం ఉన్న లోక్‌సభ సీట్ల సంఖ్యను నేరుగా దాదాపు 50 శాతం పెంచుతారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని కూడా ఇదే సంఖ్యాబలానికి అనుగుణంగా నిర్మించారు. కేవలం జనాభా ప్రాతిపదికన సీట్లను పెంచితే, జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు భారీగా సీట్లు పెరుగుతాయి. ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం రాజకీయ సమీకరణాలు గణనీయంగా మారిపోయాయి. తమిళనాడు ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్-డీఎంకే కూటమి విచ్ఛిన్నమైందన్న వార్తలు చర్చనీయాంశంగా ఉన్న కీలక పరిణామాల్లో ఒకటి. బిల్లుకు విస్తృత మద్దతు కూడగట్టే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం డీఎంకేను సంప్రదించే ప్రయత్నాలను ప్రారంభించినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. అదే సమయంలో తృణమూల్ కాంగ్రెస్‌లోని పరిణామాలను కూడా నిశితంగా గమనిస్తున్నారు. ఒకవేళ గణనీయ సంఖ్యలో ఎంపీలు టీఎంసీ నుంచి విడిపోతే అది పార్లమెంటరీ సమీకరణాలను మార్చివేసి బిల్లు ఆమోదానికి అవసరమైన మద్దతును కూడగట్టడంలో ప్రభుత్వానికి సులభతరం చేస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.పోయినసారి డీలిమిటేషన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినపుడు దాని ఆమోదం పొందేందుకు ప్రభుత్వానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమైంది. అంటే బిల్లుకు అనుకూలంగా కనీసం 362 ఓట్లు అవసరం. అయితే బిల్లుకు 298 మంది సభ్యుల మద్దతు మాత్రమే లభించింది. బిల్లుకు వ్యతిరేకంగా 230 మంది ఎంపీలు ఓటు వేశారు. ఫలితంగా బిల్లుకు అవసరమైన సంఖ్యాబలం దక్కక సభలో వీగిపోయింది.జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్లు పెంచితే దేశ సమగ్రతకు, సమాఖ్య స్ఫూర్తికి నష్టం వాటిల్లుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఒక ప్రత్యామ్నాయాన్ని సూచించింది. కేవలం జనాభాయే కాకుండా.. భౌగోళిక విస్తీర్ణం, ఆర్థిక వృద్ధి, అక్షరాస్యత వంటి వివిధ సూచీలను పరిగణనలోకి తీసుకుని 'టార్గెటెడ్ నియోజకవర్గాల విభజన' చేయాలని ప్రతిపాదించింది. దీనివల్ల ఉత్తరాదికి సీట్లు పెరిగినప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు మరీ ఘోరంగా నష్టపోకుండా ఒక సమతుల్యత సాధ్యమవుతుంది.

# 200 జిల్లాల్లో నీటి కటకట

**న్యూఢిల్లీ జూన్ 18:**మొన్నటికి మొన్న దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయని.. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయని.. ఎల్ నీనో ప్రభావం అంతగా ఉండదని మీడియాలో వార్తలు వచ్చాయి.. కానీ ఈ మురిపం రెండు మూడు రోజులకే పరిమితమైంది. ఎందుకంటే రుతుపవనాల విస్తరణకు అనుకూలమైన వాతావరణం లేకపోవడంతో దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల మినహా మిగతా అన్నిచోట్ల ఎండలు దంచి కొడుతున్నాయి. వర్షపాతం ఏకంగా 36% లోటుకు చేరుకుంది. జూన్ నెలలో వర్షపాతం 36% లోటు పెద్ద ఇబ్బంది కాకపోయినప్పటికీ.. రుతుపవనాల విస్తరణకు ఏమాత్రం అనుకూల వాతావరణ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.జూన్ 16 నాటికి దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు ఏకంగా 35 శాతానికి చేరుకుంది. మహారాష్ట్ర.. కొంకన్ తీరంలో ఇంతవరకు నైరుతీ రుతుపవనాలు విస్తరించలేదు. ఈ ప్రాంతంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడి వర్షాలు కురిస్తేనే గోదావరి నదికి వరద వస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఆ వరదే జీవనాధారం. పొడి వాతావరణం వల్ల కొన్ని రోజులుగా ఉత్తర దిశగా రుతుపవనాల విస్తరణ పూర్తిగా ఆగిపోయింది.. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఈ సమయానికి వాయవ్య భారతదేశం మాత్రమే సాధారణ వర్షపాతం కంటే ఒక ఐదు శాతం ఎక్కువగా పొందింది. తూర్పు, ఈశాన్యం, మధ్య భారతదేశం, దక్షిణ దీపకల్పంలో లోటు వర్షపాతం కొనసాగుతోంది.ఈశాన్య భారతదేశంలో 43%.. మధ్య భారత దేశంలో 63%.. దక్షిణ ద్వీపకల్పంలో 14 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది.



2000 నుంచి ఎల్ నీనో సంవత్సరాలను ఒకసారి పరిశీలిస్తే.. జూన్ వర్షపాత వ్యత్యాసాల విశ్లేషణలో 2015 జూన్ నెల నిలిచింది. ఆ సంవత్సరం జూన్ నెలలో సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం 14% అధికంగా నమోదయింది. 2002 జూన్.. 2024 జూన్ నెలలో వర్షపాతం సాధారణ స్థాయిగా నమోదయింది.. అనంతరం జూలై నుంచి మిగతా నెలలో వర్షపాతం తక్కువగా నమోదయింది.2009లో జూన్ నెలలో సాధారణం కంటే 47% తక్కువగా వర్షపాతం నమోదయింది. 2014లో సాధారణం కంటే 44 శాతం తక్కువగా వర్షపాతం నమోదయింది. 2023లో సాధారణం కంటే ఎనిమిది శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రం కాలానుగుణంగా వేడిగా మారడం వల్ల అది భారత దేశంలో రుతు పవనాల గమనాన్ని పూర్తిగా మార్చేస్తోంది. ఎల్ నీనో సాధారణంగా రుతుపవనాల ప్రారంభం.. రుతుపవనాల ముగింపు పై తీవ్రమైన ప్రభావం చూపిస్తోందని.. అందువల్లే ఈ స్థాయిలో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని అధికారులు చెబుతున్నారు.ఈ ఏడాది కాస్త ఆలస్యంగా జూన్ 4న కేరళలో వృత్తిపవనాలు ప్రవేశించాయి. అయితే అప్పటికే పశ్చిమ తీరం వెంబడి రుతుపవనాల పురోగతి వేగాన్ని కోల్పోయింది. వాతావరణంలో మార్పుల ఆధారంగా రుతుపవనాలు విడతలవారీగా కదులుతూ ఉంటాయి. ముంబై శివారు ప్రాంతానికి చేరుకున్న మొదటి విడత రుతుపవనాలు స్థిరంగా నిలబడలేకపోయాయి. దీనికి బదులుగా ముంబై నగరానికి ఉత్తరాన ప్రతికూల వాతావరణం వల్ల రుతుపవనాలు స్తంభించిపోయాయి.. ఒకవేళ వర్షాలు కురవాలి అంటే కచ్చితంగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడాలి.. అప్పుడుగాని ఎల్ నీనో ప్రభావం తగ్గుతుంది.ఇప్పటి అంచనాల ప్రకారం దేశంలో దాదాపు 20 జిల్లాలు డేంజర్ జోన్ లో ఉన్నాయి. ఇక్కడ ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలని.. తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు మాత్రమే రైతులు వేసేలా అవగాహన కల్పించాలని కేంద్రం సూచించింది.. ఒకవేళ కరువు వల్ల పంటలు పండకపోతే రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే చైనా ఎరువుల తయారీకి సంబంధించిన ముడి పదార్థాలపై ఆంక్షలు విధించింది. దీంతో దేశీయంగా యూరియా ఉత్పత్తి వ్యయం కూడా పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# యూపీలో ఎన్డీయే సరికొత్త వ్యూహాలు

**లక్నో, జూన్ 18:**ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో సమాజ్ వాదీ పార్టీ ని లక్ష్యంగా చేసుకుని అధికార ఎన్డీయే కూటమి సరికొత్త వ్యూహాలకు తెరలేపింది. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో పార్టీల ఎంపీలు చీలిపోయి ఎన్డీఏకు మద్దతు ప్రకటించడంతో యూపీలోనూ అదే తరహా రాజకీయాలు జరుగుతాయన్న చర్చ ప్రారంభమయింది. యోగి ఆదిత్యనాథ్ క్యాబినెట్‌లో మంత్రి, సుహెల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ అధినేత ఓం ప్రకాష్ రాజ్‌భర్ చేసిన సంచలన వ్యాఖ్యలు యూపీ రాజకీయాల్లో పెను తుఫానును సృష్టించాయి. సమాజ్ వాదీ పార్టీకి చెందిన దాదాపు 21 మంది లోక్‌సభ ఎంపీలు బీజేపీ వైపు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని, త్వరలోనే ఎస్పీలో భారీ చీలిక రాబోతోందని ఆయన ప్రకటించారు.యూపీ మంత్రి ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన సోషల్ మీడియా వేదికగా ఎస్పీ అగ్రనేత రామ్ గోపాల్ యాదవ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఒక రహస్య లేఖ సమర్పించారని ఆరోపించారు. యూపీని గతంలో కుదిపేసిన మైనింగ్ కుంభకోణం, గోమతి రివర్ ఫ్రంట్ స్కామ్‌ల మాస్టర్‌మైండ్ ఎవరో అందరికీ తెలుసని.. ఇప్పుడు ఆ కేసుల ఉచ్చు గట్టిగా బిగుస్తుండటంతో ఎస్పీ నేతల్లో ఆందోళన మొదలైందని ఆయన పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థల భయంతో , నియోజకవర్గాల నిధుల కోసమే స మొత్తం సమాజ్ వాదీ పార్టీ బీజేపీలో చేరేందుకు లోపాయకారీగా లైన్ క్లియర్ చేసుకుంటోందని, అందులో భాగంగానే 21 మందికి పైగా ఎంపీలు టచ్‌లోకి వచ్చారని రాజ్‌భర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.మంత్రి రాజ్‌భర్ చేసిన ఈ మైండ్ గేమ్‌పై సమాజ్ వాదీ పార్టీ అధినేత, లోక్‌సభ ఎంపీ అఖిలేష్ యాదవ్ అత్యంత ఘాటుగా స్పందించారు. ఇవన్నీ కేవలం ఓటమి భయంతో బీజేపీ ఆడుతున్న చౌకబారు నాటకాలని కొట్టిపారేశారు. లోక్‌సభ ఎన్నికల్లో యూపీ ప్రజలు బీజేపీకి గట్టి బుద్ధి చెప్పారని, ఆ పరాజయాన్ని జీర్ణించుకోలేక ఇటువంటి మైండ్ గేమ్స్ ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం లోక్‌సభలో 37 స్థానాలతో మూడో అతిపెద్ద పార్టీగా అవతరించిన తమ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని, తమ పార్టీ ఎంపీలు ఎవరూ కూడా ప్రలోభాలకు లొంగే ప్రసక్తే లేదని అఖిలేష్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చీలిక వస్తుందంటూ జరుగుతున్న ప్రచారాన్ని అఖిలేష్ తిప్పికొడుతూ.. రాబోయే 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము కాంగ్రెస్ పార్టీతో కలిసి ఉమ్మడిగానే పోటీ చేస్తామని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఏ విధంగానైతే మట్టికరిపించామో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే ఫార్ములాతో యోగి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని పునరుద్ఘాటించారు. ప్రతిపక్షాల మధ్య విభేదాలు సృష్టించి మైలేజ్ పొందాలని చూస్తున్న బీజేపీ పప్పులు ఉమ్మడి యూపీలో ఉడకవని, అసలైన ప్రజా సమస్యలైన నిరుద్యోగం, ఆరోగ్య రంగా పతనంపై



మాట్లాడకుండా అధికార పక్షం ఇలాంటి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆరోపించారు. మహారాష్ట్రలో శివసేన కి చెందిన ఎంపీలు షిండే వర్గంలో విలీనం అయ్యారు. రాజ్‌భర్ చేసిన ఈ వ్యాఖ్యలు యూపీ రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. లోక్‌సభలో మేజిక్ ఫిగర్ దాటినప్పటికీ, విపక్షాల బలాన్ని మరింత కుంగదీయాలనే వ్యూహంతో బీజేపీ ఆపరేషన్ లోటస్ ను దేశవ్యాప్తంగా విస్తరిస్తోందనే అనుమానాలు బలపడుతున్నాయి. అయితే, అఖిలేష్ యాదవ్ తన ఎంపీలు, కేడర్‌ను కాపాడుకుంటూ 2027 పోరుకు ఎలా సిద్ధం కాబోతున్నారనేది రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాల సరళిని శాసించనుంది

# పీఓకేలో గో బ్యాక్ పాక్...

**న్యూఢిల్లీ జూన్ 18:** పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్.. దీన్ని ఆక్రమించిన పాకిస్తాన్ .. దీన్ని 'అజాద్ కశ్మీర్'గా పిలుస్తారు. అక్టోబర్ 24, 1947లో ఏర్పడింది. గిల్గిట్ బాల్టిస్టాన్, అజాద్ కశ్మీర్ ను పాక్ ఆక్రమించింది. ఇది 77 ఏళ్లుగా పాకిస్తాన్ కాలనీగా ఉంది. పేరుకు స్వతంత్ర ప్రాంతం.. కానీ పాకిస్తాన్ పాలనలోనే మగ్గింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. వారు భారత్ లో జమ్మూకశ్మీర్ ఎలా మారుతుందో చూస్తున్నారు.2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370 రద్దు తర్వాత పరిస్థితులు కశ్మీర్ లో పరిస్థితులు మారాయి. ఐఐటీలు, ఐఐఎంలు లాంటి 10 అత్యున్నత సంస్థలు వచ్చాయి. రోడ్లు, మౌళిక వసతులు, బాగా వచ్చాయి. భారత్ ఏమో శత్రుదేశంగా చూస్తే కశ్మీరీలకు భారత్ వల్లే మేలు జరిగింది.



పాక్ ఆక్రమిత కశ్మీర్ మాత్రం అక్కడ నష్టం జరిగిందని ఇతర దేశాల్లో ఉన్న కశ్మీరీలు గ్రహించి ఇప్పుడు పీఓకే లో ఆందోళనలు చేపడుతున్నారు.ఒకనాడు కేవలం ఆర్థిక డిమాండ్ల వరకే ఉన్నాయి. గత 10 రోజుల ఆందోళనలో ఈరోజు రాజకీయ డిమాండ్ గా మారింది. మా కశ్మీర్ లో మీరు ఎవరు అంటూ పాక్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. మీ పాక్ సైన్యం ఇక్కడ ఎందుకు అంటూ నినదిస్తున్నారు.పాక్ ఆర్మీ, పాక్ అధికారులు వెళ్లిపోవాలని నినాదాలు చేస్తున్నాడు. ఆడవారు, వేలాది మంది పబ్లిక్ ర్యాలీలు తీస్తున్నారు. మా దేశం వేరు.. మీది వేరు అంటూ మాట్లాడడం మొదలుపెట్టారు. ఉగ్రవాదానికి ఊతం ఇచ్చి పెంచి పోషించిందే పాక్ ఆక్రమిత కశ్మీర్. కానీ ఇవ్వాల హిందుస్తాన్ తో అయినా కలుస్తాం అని అంటున్నారు.

# బొమ్మకల్ పంచాయతీ వినూత్న తీర్మానం

## ప్రభుత్వ స్కూల్లో పిల్లలను చేర్పిస్తే ఇంటి పన్ను, నల్లా బిల్లు పూర్తిగా మాఫీ

**కరీంనగర్, జూన్ 18:**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, వాటిని బలోపేతం చేసేందుకు కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామ పంచాయతీ ఒక వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక లేదా ఉన్నత పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే తల్లిదండ్రులకు ఇంటి పన్ను, నల్లా బిల్లుల నుంచి పూర్తి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. సర్పంచ్ వేముల శ్రీకాంత్ నేతృత్వంలోని పాలకవర్గం ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ ఆఫర్ ప్రస్తుత పాలకవర్గ పదవీకాలం ముగిసే వరకు వర్తిస్తుందని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల మనుగడను కాపాడుకునేందుకు, ప్రైవేటు పాఠశాలల మోజులో పడి సర్కారు బడులను నిర్లక్ష్యం చేస్తున్న తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చేందుకు ఒక గ్రామ పంచాయతీ దేశంలోనే ఎక్కడా లేని విధంగా విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం బొమ్మకల్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే ఏకైక లక్ష్యంగా ఒక అద్భుతమైన ఆఫర్ ప్రకటించింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే తల్లిదండ్రులకు, ఆయా ఇళ్లకు సంబంధించిన వార్షిక ఇంటి పన్ను, నల్లా బిల్లులను పూర్తిగా మాఫీ చేస్తామని ప్రకటన చేసింది.ప్రస్తుతం బొమ్మకల్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 62 మంది విద్యార్థులుండగా.. ఉన్నత పాఠశాలలో ఆ సంఖ్య కేవలం 23కి పడిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉపాధ్యాయుల కొరతతో పాటు, భవిష్యత్తులో స్కూల్ పూర్తిగా మూతపడే ప్రమాదం ఉందని గ్రామస్తులు, అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే ఎలాగైనా హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్యను భారీగా పెంచాలనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచి వేముల శ్రీకాంత్ అధ్యక్షతన ఆరుగురు వార్డు సభ్యులు అత్యవసర ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం.. ప్రభుత్వ బడికి పిల్లలను పంపే కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కలిగిస్తూ పన్నులు మాఫీ చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ ప్రత్యేక రాయితీ ప్రస్తుత పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం పూర్తయ్యే వరకు వర్తిస్తుందని సర్పంచ్ వేముల శ్రీకాంత్ స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లేదా ఉన్నత పాఠశాల.. ఈ రెండింటిలో ఏ బడిలో పిల్లలను చేర్చినప్పటికీ ఆయా కుటుంబాల ఇంటి పన్ను, నల్లా బిల్లుల రద్దు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. కేవలం పన్నుల మినహాయింపు మాత్రమే కాకుండా.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కుటుంబాలకు భవిష్యత్తులో గ్రామ పరిధిలో అమలు చేసే వివిధ సంక్షేమ పథకాలలో సైతం మొదటి ప్రాధాన్యత కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పాలకవర్గం వెల్లడించింది.గ్రామ పంచాయతీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి క్షేత్రస్థాయిలో, సోషల్ మీడియా వేదికగా అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి ఈ పన్నుల మాఫీ పథకం గురించి వివరిస్తున్నారు. ఈ వినూత్న ఆఫర్ ప్రకటించిన అతి తక్కువ సమయంలోనే ఇప్పటికే 12 మందికి పైగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా అడ్మిషన్లు పొందడం విశేషం. మరికొందరు తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను చేర్పించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. విద్యా వ్యవస్థను రక్షించుకోవడానికి గ్రామీణ స్థాయిలో తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం ప్రస్తుతం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారడమే కాక.. రాష్ట్రంలోని ఇతర గ్రామాలకు రోల్ మోడల్‌గా నిలుస్తోందని విద్యావేత్తలు ప్రశంసిస్తున్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్..
# HMDA సరికొత్త కారిడార్ ప్లాన్..

**హైదరాబాద్, జూన్ 18:** హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కీలకమైన ప్రణాళికలను సిద్ధం చేసింది. నగరంలో వ్యక్తిగత వాహనాల సంఖ్య 80 లక్షలు దాటడంతో, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు యూనిఫైడ్ మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ ద్వారా కూకట్‌పల్లి వై జంక్షన్ నుంచి గండిమైసమ్మ, ఎల్బీనగర్ నుంచి నాగోల్ వంటి ముఖ్యమైన ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ ప్రణాళికలో భాగంగా రహదారుల విస్తరణతో పాటు ఆక్రమణల తొలగింపు, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం , విద్యుత్, గ్యాస్ పైపులైన్ల కోసం భూగర్భంలో ప్రత్యేక మార్గాలు చేపట్టనున్నారు. దీనివల్ల రోడ్లను పదేపదే తవ్వాల్సిన అవసరం ఉండదు. అలాగే పాదచారులకు, దివ్యాంగులకు అనుకూలమైన ఫుట్‌పాత్‌లు, ర్యాంపులు, ఆధునిక బస్ షెల్టర్ల నిర్మాణం , సిగ్నల్ రహిత ప్రయాణం కోసం ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లను కూడా నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా నగరంలో ట్రాఫిక్ వేగం ప్రస్తుతమున్న గంటకు 15 కిలోమీటర్ల నుండి 30-40 కిలోమీటర్లకు పెరగడమే కాకుండా, ప్రమాదాలు తగ్గడం , భూముల విలువలు పెరగడం వంటి ప్రయోజనాలు కలుగుతాయని అంచనా. అయితే, భూసేకరణ , పనుల సమయంలో ఎదురయ్యే ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు సరైన ప్రణాళిక అవసరమని పేర్కొన్నారు

**గ్రేటర్ చుట్టూ లింక్ రోడ్లు**


మహానగరం హైదరాబాద్‌తో పాటు శరవేగంగా విస్తరిస్తున్న శివారు ప్రాంతాల రూపురేఖలను మార్చేలా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఒక సరికొత్త రవాణా వ్యూహాన్ని సిద్ధం చేసింది. నగరంలో రోజురోజుకూ



పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, ఐటీ కారిడార్‌ను ఇతర శివారు మండలాలతో సులభంగా అనుసంధానించేలా మరో 50 కొత్త లింక్ రోడ్ల నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు ఖరారు చేశారు. ప్రధాన జాతీయ రహదారులు, రేడియల్ రోడ్లను కలుపుతూ సాగే ఈ మిస్సింగ్ లింక్ రోడ్ల ప్రాజెక్టు.. గ్రేటర్ పరిధిలోని ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా, నగర విస్తరణకు కొత్త ద్వారాలు తెరవబోతోంది హెచ్‌ఎండీఏ సిద్ధం చేసిన ఈ తాజా రోడ్ మ్యాప్‌లో తూర్పు మరియు ఉత్తర హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యత లభించింది. ముఖ్యంగా ఉప్పల్-వరంగల్ హైవేను ఆనుకుని ఉన్న పీర్జాదిగూడ, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధితో పాటు నాగారం, దమ్మాయిగూడ, కీసర రూట్లలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేలా ఈ లింక్ రోడ్లను డిజైన్ చేశారు. మరోవైపు, శరవేగంగా పారిశ్రామికంగా, నివాస ప్రాంతాలుగా ఎదుగుతున్న మేడ్చల్, గుండ్లపోచంపల్లి కారిడార్ల నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు తక్కువ సమయంలో చేరుకునేలా అవుటర్ రింగ్ రోడ్ కి సమాంతరంగా, అనుసంధానంగా కొత్త రోడ్డు మార్గాలు ఈ ప్లాన్ ద్వారా అందుబాటులోకి రానున్నాయి. ఈ మెగా కనెక్టివిటీ ప్రకటన వెలువడటమే ఆలస్యం.. ఆయా కారిడార్లలోని రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో ఒక్కసారిగా కదలిక మొదలైంది. కొత్త లింక్ రోడ్లు ప్రయాణించబోయే గ్రామాలు, లేఅవుట్లలో భూముల ధరలకు డిమాండ్ భారీగా పెరిగింది. మౌలిక వసతుల కల్పన వేగవంతం కానుండటంతో.. ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలు చదరపు గజానికి కనీసం రూ. 3,000 నుండి రూ. 5,000 వరకు తక్షణమే పెరిగే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ మార్కెట్ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. నిన్నమొన్నటి వరకు రవాణా సౌకర్యం సరిగా లేక వెనుకబడిన శివారు భూములు సైతం.. ఇప్పుడు ఈ లింక్ రోడ్ల మాస్టర్ ప్లాన్ ఎఫెక్ట్‌తో హాట్ కేకుల్లా మారుతున్నాయి. ఈ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు హెచ్‌ఎండీఏ ఉన్నతాధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. రోడ్డు కనెక్టివిటీ స్పష్టంగా ఉండటంతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ల్యాండ్ డెవలపర్లు, బిల్డర్లు పీర్జాదిగూడ, మేడ్చల్, శంషాబాద్ పరిసర బెల్ట్‌లలో వందలాది ఎకరాలలో కొత్త డీటీసీపీ, హెచ్‌ఎండీఏ అప్రూవ్డ్ లేఅవుట్లు, గేటెడ్ కమ్యూనిటీలను ప్లాన్ చేస్తున్నారు. నగరానికి దూరంగా ఉన్నా సరే, సులభంగా ఐటీ కారిడార్‌కు చేరుకునే వెసులుబాటు లభించనుండటంతో మధ్యతరగతి కొనుగోలుదారులకు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఈ శివారు ప్రాంతాలు ఇప్పుడు అత్యంత సురక్షితమైన మరియు లాభదాయకమైన గమ్యస్థానాలుగా మారుతున్నాయి.

# ఫారెస్ట్ శాఖ వర్సెస్ రెవెన్యూ శాఖ

**నిజామాబాద్, జూన్ 18:** బోథ్ నియోజకవర్గ పరిధిలో అటవీ శాఖ, రెవెన్యూ శాఖల మధ్యన ఉన్న అటవీ భూముల లెక్క ఇప్పటికీ తేలక పోవడంతో కొంతమంది మొరం మాఫియా కీడుగాలకు అందినంత దోచుకునే అవకాశం లభించింది. దీంతో నేరడిగొండ బోత్ ఇచ్చోడ బజార్హత్నూర్ మండలాల్లో విచ్చలవిడిగా మొరం వ్యాపారం కొనసాగుతున్నది. రాత్రిపూట మొరం మాఫియా మూట కాపలాదారులను పెట్టి విచ్చలవిడిగా మొరం తవ్వకు పోతున్నారు. నేరడిగొండ మండలంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిని అనుకుని ఉన్న కుమారి చుట్టుపక్కల ఉన్న ఎర్ర మొరం గుట్టలు మొరం మాఫియా బంగారు బాతులా మారాయి. 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న ఎర్ర మొరం క్వారీని ఆనుకొని అటవీశాఖ భూమి ఉండడం ఆ భూమిలో ఏ కొంచెం తవ్విన అటవీ శాఖ వారు పట్టుకొని జరిమాణాలు విధిస్తుండటంతో అక్రమ మొరం వ్యాపారులు రెవెన్యూ భూములపై దృష్టి సారించి విచ్చలవిడిగా తరలించకపోతున్నారు. లోకల్ నేరడిగొండ మండలంలోని వడూర్ ,రాజుల తాండ, బుద్ధికొండ, బోథ్ మండలంలోని పిప్పలదరి ,కొత్త కరత్వాడ ,బోత్, ధనుర్ , రఘునాథపూర్, సోనాల మండలంలోని సాకెర, కోట కె సోనాల టివి టి గ్రామాల పరిసరాలలో ఉన్న గుట్టలలో నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో తిప్పల ద్వారా మొరం తరలించకు పోతున్నారు . బోథ్ సోనాల మండలాల్లో అక్రమ మొరం తవ్వకాలు ప్రభుత్వ కార్యాలయాల ముందు నుండి పట్టపగలే మొరం ట్రాక్టర్లో తరలిస్తున్నారు. అడిగేవాడు లేకపోవడంతో మొరం మాఫియా పట్టపగలు గుట్టలను తవేసి మొరం అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కొంతకాలం పాటు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కంటూ అధికారుల వద్ద నుండి అనుమతులు పొంది బయట వ్యక్తులకు విచ్చలవిడిగా విక్రయించు కున్నారు.. సహజ వనరులు అయినా మొరం గుట్టలను పట్టపగలు రాత్రిపూట తవ్వకాలు కొనసాగిస్తూ విచ్చల విడిగా ఇసుక మొరం అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ప్రైవేటు భవనాలకు సమీపంలోని వాగుల నుండి నల్ల ఇసుకను పునాదులకు అవసరమైన పునాది రాళ్లను తరలిస్తున్నారు. పో చ్చర సమీపంలో నిర్మిస్తున్న ఓ ప్రైవేటు భవనానికి గ్రామం సమీపంలోని వాగులో నుండి నల్ల ఇసుక పునాది రాళ్లను తరలించిపోయారు. అక్రమ దందా కొనసాగుతున్న అటవీ శాఖ రెవెన్యూ శాఖల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయివాస్తవానికి మైనింగ్ అధికారుల నిబంధనల ప్రకారం మూడు ఫీట్ల కన్నా ఎక్కువ లోతుగా తగిలితే అవసరమైన అనుమతులు పొందాల్సి ఉంటుంది కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే కొత్త కర త్వాడ మిషన్ భగీరథ ట్యాంక్ కుడివైపున ఉన్న రెవెన్యూ గుట్టను 15 నుండి 20 ఫీట్ల వరకు తవ్వి మొరం తరలించారు. ఇంత బహిరంగంగా జరుగుతున్న ఈ వ్యాపారంపై అధికారులు



చూడనట్లు వ్యవహరిస్తుండటంతో విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న బట్టలు తమవి కావలి అటవీశాఖ వారు పేర్కొంటుండగా రెవెన్యూ శాఖ వారు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ శాఖ గుట్టలుగా పేర్కొంటున్న వాటి పైన ఉన్న చెట్లు అటవీ శాఖ వారివి అయితే గుట్టలేము రెవెన్యూ శాఖ వారిగుట్టపై చెట్లను కొడితే అటవీ శాఖ వారు కేసులు చేస్తుంటే మొరం తీసుకువెళ్తే తమకు సంబంధం లేదంటూ అటవీ శాఖ వారు చేతులెత్తేస్తున్నారు రెండు శాఖల సమన్వయ లోపం వల్ల కోట్లాది రూపాయల మొరం తరలిపోయింది .

# ప్రాంతీయ పార్టీల పని అయిపోయిందా...

అప్పట్లో బెంగాల్ ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ ఉన్నప్పుడు చికెన్ నెక్ రహదారి విషయంలో అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టింది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. వ్యక్తిగతంగా అమిత్ షా రిక్వెస్ట్ చేసినప్పటికీ మమత కరగలేదు. పైగా కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారుల మీద ఉల్టా కేసులు పెట్టింది. బెంగాల్లో అడుగుపెట్టిన వారి మీద దాడి చేసింది. ఢిల్లీలో అప్పట్లో రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమం జరిగింది. గణతంత్ర దినోత్సవం రోజు ప్రధానమంత్రి జండా ఎగరవేసిన తర్వాత.. ఎర్రకోట మీద ఖలిస్తాన్ వేర్పాటు వాదులు జెండా ఎగరవేశారు. అప్పట్లో ఈ చర్యను ఆప్ ప్రభుత్వం సమర్థించింది. అదే కాదు పంజాబ్ నుంచి.. హర్యానా నుంచి కొంతమంది ప్రతీప శక్తులు ఢిల్లీ రావడానికి కారణమైందిమహారాష్ట్రలో శివసేన అధికారంలో ఉన్నప్పుడు బీజేపీ నాయకుల మీద విపరీతంగా కేసులు పెట్టారు. కొన్ని సందర్భాలలో వేరే శక్తులకు అవకాశం కల్పించారు. తద్వారా భారత ప్రభుత్వానికి ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. అంతేకాదు, మాఫియా శక్తులు బలపడేందుకు శివసేన కారణమైందని అప్పట్లో ఆరోపణలు వినిపించాయి. ఇవన్నీ కూడా మోడీకి.. అమిత్ షా కు చికాకు కలిగించాయి. అందువల్లే ఈ దారుణాలకు ప్రాంతీయ పార్టీలు కారణమని వారు బలంగా నమ్మారు. పైగా దేశంలో జరుగుతున్న ఘోరాలకు.. అవాంఛనీయ సంఘటనలకు ప్రాంతీయ పార్టీలు దోహదం చేస్తున్నాయని వారిలో ఒక నమ్మకం ఏర్పడింది. ఇక అప్పటినుంచి వారు ఆపరేషన్ లోటస్ మొదలుపెట్టారు. కొన్ని సంవత్సరాల క్రితమే మహారాష్ట్రలో శివసేన పార్టీని నిలువునా చీల్చి పడేశారు మోడీ, షా. ఇప్పుడు ఏకంగా ఉద్ధవ్ వర్గంలో ఉన్న 9 మంది ఎమ్మెల్యేలలో ఆరుగురిని ఆకర్షించారు. కాకపోతే వారు నేరుగా బిజెపిలో చేరకుండా.. ఇతర పార్టీలో చేరబోతున్నారు. ఆ తర్వాత బీజేపీలోకి చేరడానికి ఆస్కారం కల్పిస్తున్నారు. మహారాష్ట్రలో ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. 2024 ఎన్నికల్లో మహారాష్ట్రలో చెప్పుకునే స్థాయిలో బిజెపి పార్లమెంటు స్థానాలను గెలుచుకోలేకపోయింది. అందువల్లే తమకు ప్రతిబంధకంగా ఉన్న శివసేనను మరొకసారి చీల్చి పడేసే పనిని భుజాలకు ఎత్తుకున్నారు మోడీ, షా. పశ్చిమ బెంగాల్లో టిఎంసి పార్టీకి 28 మంది ఎంపీలు ఉన్నారు. వారిలో ఇప్పుడు 20 మంది బయటకు వచ్చారు. వారంతా నేరుగా బిజెపిలో చేరలేదు. ఎన్ సి పి ఐ పార్టీలో చేరారు. వీరంతా దశలవారీగా మళ్లీ బిజెపి తీర్థం పుచ్చుకుంటారు. కేవలం ఎంపీలు మాత్రమే కాదు ఎమ్మెల్యేలు కూడా దాదాపు 58 మంది వేరే కుంపటి పెట్టారు. ప్రతిపక్షంగా తమనే గుర్తించాలని ఇప్పటికే స్పీకర్ కు లెటర్ రాశారు. మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ కంటే ముందుగానే ఆమ్ ఆద్మీ పార్టీలో కొంతమంది రాజ్యసభ సభ్యులు బిజెపిలో చేరారు. దీంతో ఎగువ సభలో బిజెపికి బలం పెరిగింది. రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను చీల్చివేయడం.. రాజ్యసభ సభ్యులను.. పార్లమెంట్ సభ్యులను చేర్చుకోవడం ద్వారా బిజెపి గెట్టి ప్లాన్ వేసింది. ఇదంతా కూడా పార్లమెంట్లో 2/3 మెజారిటీ కోసం.. ఎందుకంటే ప్రస్తుత ఎన్డీఏ భుత్వం టిడిపి, నితీష్ కుమార్ సపోర్ట్ తో నడుస్తోంది. ఆర్జేడీ బీహార్ లో నితీష్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో బిజెపి అభ్యర్థి ముఖ్యమంత్రి కొనసాగుతున్నారు.. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం బలంగా ఉంది.. ఇన్ని సానుకూలతలు కనిపిస్తున్న నేపథ్యంలో బిజెపి పెద్దలు వేసిన స్కెచ్ భారీగానే ఉంది. పార్లమెంట్లో బలం పెంచుకోవడం.. అప్పర్ హౌస్ లో మరింత స్ట్రాంగ్ గా ఉండడంతో కీలకమైన బిల్లులు ఆమోదింప చేసుకోవాలని మోడీ, షా భావిస్తున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు.. డిలిమిటేషన్.. ఇంకా చాలా బిల్లులు ఈ టర్ములోనే పూర్తి చేసుకొని.. 2027 లేదా 2028 ఎన్నికలకు సంపూర్ణ ఆత్మవిశ్వాసంతో వెళ్లాలని మోడీ, షా భావిస్తున్నారు.. బీహార్ లో జేడీయు.. ఆంధ్రప్రదేశ్లో టిడిపి ఎన్డీఏ ప్రభుత్వానికి సపోర్ట్ ఇస్తున్నాయి. అలాంటప్పుడు ఆ పార్టీల కోరికలు తీర్చాల్సిన అవసరం లేకుండానే.. బిజెపి ఇలా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను టార్గెట్ చేసి.. ఓడిస్తోందని.. ఆ పార్టీల ఎంపీలను కలిపేసుకుంటున్నదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఆపరేషన్ లోటస్ రాకెట్ వేగంతో దూసుకుపోతోంది. దీనిని ఆపే ప్రయత్నం గాని.. ఆపే సాహసం గాని ఎవరూ చేయడం లేదు. మరో వైపు ప్రాంతీయ పార్టీలకు ఒకే కుటుంబం ఆధిపత్యం వహిస్తుంది. పార్టీని వృద్ధిలోకి తీసుకురావడానికి ఎంతో కష్టపడిన సీనియర్ నాయకులను పక్కకు తప్పిస్తారు. ఇదే పార్టీలో అంతర్గత ఘర్షణలకు కారణమవుతుంది. చీలికలకు కారణమవుతుంది. పార్టీలోని యువతరం దీనిని సరిపెట్టుకోలేకపోతోంది. వంశపారంపర్య రాజకీయాలను యువతరం వ్యతిరేకిస్తోంది. అవినీతి ఆరోపణలు: ప్రాంతీయ పార్టీల్లో ప్రధానంగా కనిపించేది అవినీతి ఆరోపణలు. పార్టీ నాయకులు ఆరోపణలను ఎదుర్కోవడం, జైలుకు వెళ్లడం ఉమ్మడిగా కనిపించే అంశం. ఈ పార్టీల్లో అవినీతి తీవ్రమైన అంశమని చాలా మంది చెబుతూ ఉంటారు. నాయకత్వం అహంకారం: ప్రాంతీయ పార్టీల నాయకులు అహంకారాన్ని ప్రదర్శిస్తూ ఉంటారు. సెలబ్రిటీలు అహంకారంతో నెట్టుకొస్తారు. కానీ రాజకీయవేత్తలు ప్రజాబలంతో అధికారంలో కొనసాగుతారు. మద్దతుదారులకు దూరం అయినవారు అధికారానికి దూరం అవుతూ ఉంటారు. జరుగుతున్నది ఇదే. పరిపాలనలో పేలవత్వం: అనువంశిక పాలన మాత్రమే కాకుండా అవినీతి ఆరోపణలు ప్రాంతీయ పార్టీలను దెబ్బతీస్తున్నాయి. అంతేకాకుండా సరైన పాలన లేకపోవడం కూడా ఒక కారణం. ఆర్థిక పరమైన బలహీన పరిస్థితి, కులాలు, ఇతర వర్గాలపై అతిగా ఆధారపడటం, మతపరమైన కారణాలు మొదలైన వాటివల్ల ప్రాంతీయ పార్టీలు క్షీణిస్తున్నాయి. నేర్చుకోవలసిన పాఠాలు: ఒడిశాకు 24 ఏళ్ల పాటు సీఎంగా పని చేసిన నవీన్ పట్నాయక్ చక్కని ఉదాహరణ. రాజకీయ అనువంశికంపై ఆయన ఆధారపడలేదు. ఆయన పాలనలో అవినీతి ఆరోపణలు ఎక్కువ రాలేదు. రాష్ట్రాన్ని ఆయన మంచిగా పరిపాలించారు. ప్రాంతీయ పార్టీల పతనానికి అవే కారణాలు. ఇతరులను నిందించడం ఎందుకు? ప్రాంతీయ పార్టీలను బీజేపీ మింగేస్తోందన్న ఆరోపణలు మీడియా చర్చల్లో తరచూ వస్తున్నాయి. కాంగ్రెస్ ఇతర పార్టీలను తమ పార్టీలో కలుపుకోవాలని చూస్తోందన్న అభిప్రాయం కూడా ఉంది. రాజకీయాల్లో పోటీ తత్వం పెరిగింది. ఓడిన వారి పట్ల సానుభూతి చూపరు. కొన్ని దేశాల్లో ఓడిన నాయకులు జైళ్లలో మగ్గడమో, నికృష్టమైన జీవనం గడపడమో చూస్తున్నాం. ప్రాంతీయ పార్టీల పతనానికి అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ప్రధాన కారణాలు. ప్రాంతీయ పార్టీలు మారుతున్న వాస్తవాలను దృష్టిలో ఉంచుకుంటే అవి నిలదొక్కుకోగలుగుతాయి. అలా చేయలేకపోతే అవి రాజకీయ యవనికపై నుంచి తెరమరుగు అవుతాయి. ఇతరులను నిందించడం ఎందుకు? మార్పులను ఆహ్వానించవల్సిందే, లేదా కాలగర్భంలో కలిసిపోవల్సిందే. ఎందుకంటే మోడీ, షా తలుచుకుంటే ఏం చేస్తారో వారికి తెలుసు.

# రికార్డు స్థాయి వరి దిగుబడి..

- మొదటి పేజీ తరువాయి

ఇవ్వడం లేదు. ఓ పక్క రాష్ట్రంలో పండించిన సన్న వడ్ల నిల్వలు పుష్కలంగా ఉన్నప్పటికీ.. ఓపెన్ మార్కెట్లో మాత్రం సన్న బియ్యం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొంతమంది రైస్ మిల్లర్లు, పెద్ద ఎత్తున వ్యాపారం చేసే హోల్‌సేలర్లు కుమ్మక్కై మార్కెట్లో సన్న బియ్యానికి కృత్రిమ కొరత సృష్టించడమే దీనికి ప్రధాన కారణం. ఈ అక్రమ నిల్వలు, సిండికేట్ దందా కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల బడ్జెట్ తలకిందులవుతోంది. ట్రేడర్లు, రిటైల్ వ్యాపారుల చెప్పిన వివరాల ప్రకారం.. గత 10 రోజుల్లోనే వివిధ రకాల సన్న బియ్యం ధరలు కిలోకు రూ. 5 నుంచి రూ. 7 వరకు పెరిగాయి. మధ్యతరగతి ఇళ్లల్లో ఎక్కువగా ఉపయోగించే సాంబ మసూరి రకం ధర నిన్నమొన్నటి వరకు కిలో రూ. 62 ఉండగా.. అది ఇప్పుడు ఏకంగా రూ. 68 కి చేరింది. మార్కెట్లో అత్యధిక డిమాండ్ ఉన్న రెండేళ్ల నాటి పాత బియ్యం నిల్వలను మిల్లర్లు గోడౌన్లలోనే తొక్కిపెట్టారని, వాటిని హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ ఏజెంట్ల ద్వారా అత్యధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు గడిస్తున్నారని తెలుస్తోంది. డిమాండ్ ఎక్కువగా ఉన్న రకాలను మాత్రమే టార్గెట్ చేసి ఈ కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏటా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని ప్రభుత్వం, వివిధ సంస్థలు సేకరిస్తున్నాయి. దీనికి అదనంగా మరో 10 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్న వడ్లను మిల్లర్లు నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. మొత్తంగా చూస్తే.. రాష్ట్రంలో ప్రతి ఏటా సుమారు 70 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉత్పత్తి అవుతోంది. ఇంత భారీ స్థాయిలో ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ మార్కెట్లో కొరత ఏర్పడటం వెనుక పెద్ద స్కామ్ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. పేద, దిగువ మధ్యతరగతి వర్గాల నుంచి సంపన్నుల వరకు అందరూ రోజువారీ ఆహార అవసరాల కోసం సన్న బియ్యాన్నే ఇష్టపడుతుండటంతో వీటికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా కర్నూలు, నిజామాబాద్, బాపట్ల, కరీంనగర్ జిల్లాల సోనామసూరి రకాలకు మార్కెట్లో విపరీతమైన క్రేజ్ ఉంది. సన్న బియ్యం పోషక విలువలతో కూడిన ముఖ్యమైన ఆహారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వైట్ రేషన్ కార్డు కలిగిన పేద కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సబ్సిడీ ధరలకే సరఫరా చేస్తుంది. దీంతో బహిరంగ మార్కెట్లో సన్న బియ్యానికి డిమాండ్ మరింత పెరిగింది. ఈ మార్కెట్ డిమాండ్‌ను కొందరు మిల్లర్లు, హోల్‌సేల్ వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. నిల్వలను బ్లాక్ చేసి, మార్కెట్లోకి తగినంత స్టాక్ రాకుండా అడ్డుకుంటున్నారు. బియ్యం ధరల నియంత్రణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని.. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలతో రైస్ మిల్లులపై దాడులు నిర్వహించాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# గులాబీ ఓవర్ కాన్ఫిడెన్సేనా...

- మొదటి పేజీ తరువాయి

అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు బీజేపీ నుంచి కూడా ప్రమాదం పొంచి ఉంది. బీజేపీ ఎంత బలపడితే అంత కాంగ్రెస్ కే నష్టమన్న అంచనాలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎటు వెళుతుందన్నది పక్కన పెడితే మూడు పార్టీలు బలంగా ఓట్లు చీల్చుకుంటే అది తమకే లాభమని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. తమకు ఇప్పటికే క్షేత్రస్థాయిలో వస్తున్న మద్దతు అందుకు ఉదాహరణ అని చెబుతున్నారు. ప్రస్తుతానికి కేటీఆర్, హరీశ్ రావులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఇటు క్యాడర్ తో పాటు ఓటు బ్యాంకును కూడా రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో తమ పాలనకు, ప్రస్తుత పాలనకు బేరీజు వేసుకుంటే తామే ఎక్కువ ఓట్లు సాధిస్తామని గులాబీ పార్టీ నేతలు అంచనాలు వేసుకుంటున్నారు. గత ఎన్నికల్లోనూ అనేక నియోజకవర్గాల్లో స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయిన విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ ఈసారి ఎన్నికల్లో తమకు అధికారం గ్యారంటీ అన్న ధీమాతో ఉంది. మరి చివరకు ఓటర్లు ఎలా తీర్పు చెబుతారన్నది చూడాల్సి ఉంది.


# ఆర్టీసీ గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియ షెడ్యూల్ విడుదల చేయండి...

- మొదటి పేజీ తరువాయి

నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. 2023-26 మధ్యకాలంలో ప్రజా పాలన ప్రభుత్వం రూ. 1,078 కోట్ల వ్యయంతో 2,815 నూతన బస్సులను కొనుగోలు చేసిందని తెలిపారు. అలాగే ఏటూరు నాగారం, పెద్దపల్లి ప్రాంతాల్లో రెండు కొత్త డిపోలను మంజూరు చేసినట్లు వెల్లడించారు. తార్నాక ఆర్టీసీ ఆసుపత్రిని ప్రాథమిక వైద్య సేవల స్థాయి నుంచి సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే ఆసుపత్రిగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్, మెడికల్ ఇన్వాలిడేషన్ కింద మొత్తం 1,137 కారుణ్య నియామకాలు చేపట్టినట్లు చెప్పారు. వీరిలో 888 మంది కండక్టర్లు, 10 మంది డ్రైవర్లు, 43 మంది శ్రామిక్‌లు, 196 మంది కానిస్టేబుళ్లు ఉన్నారని వివరించారు. ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల సీఎస్ఎస్ బకాయిలు రూ. 1,096.90 కోట్ల నుంచి రూ. 862 కోట్లకు తగ్గాయని, పీఎఫ్ బకాయిలు రూ. 2,018.15 కోట్ల నుంచి రూ. 1,714.39 కోట్లకు తగ్గాయని తెలిపారు. అలాగే ఎస్ఆర్బీఎస్, ఎస్బీటీ బకాయిలను కూడా రూ. 493.02 కోట్ల మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్హులైన కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వీసు నుంచి తొలగించబడిన 490 మంది ఉద్యోగుల్లో ఇప్పటికే 244 మందిని విధుల్లోకి తీసుకున్నామని, మిగిలిన కేసులను త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. మహాలక్ష్మీ పథకం మహిళల ఆర్థిక సాధికారతపై చూపుతున్న ప్రభావాన్ని అధ్యయనం చేసి ఫీడ్‌బ్యాక్ నమోదు చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాలను 553 బస్సులకు యజమానులుగా చేసి ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన అందిస్తున్న నేపథ్యంలో వారి అభిప్రాయాలను కూడా సేకరించాలని సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,050 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయని, అవి ఏ రూట్లలో నడుస్తున్నాయి, లాభదాయక రూట్లు ఏవి, నష్టాలు వస్తున్న మార్గాలు ఏవి అనే అంశాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, ఈడి లు, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నీట్ రీ-ఎగ్జామ్ విద్యార్థులకు
# తెలంగాణ సర్కార్ గుడ్ న్యూస్

- మొదటి పేజీ తరువాయి




నీట్ (యూజీ) రీ-ఎగ్జామినేషన్‌కు హాజరయ్యే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పరీక్ష రోజైన జూన్ 21న టీజీఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులు తమ హాల్ టికెట్ చూపించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వంటి నగరాల్లోని పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి ఉచిత ప్రయాణానికి ఆదేశాలు జారీ చేశారని మంత్రి వివరించారు. ఇటీవల నీట్ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) రీ-ఎగ్జామ్‌ను నిర్వహిస్తోంది. ఈ తరుణంలో విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో నీట్ అభ్యర్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. పంజాబ్, ఢిల్లీ, హర్యానా, ఒడిశా వంటి ఇతర రాష్ట్రాలు కూడా విద్యార్థుల కోసం ఇలాంటి ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ నిర్ణయంతో వేలాది మంది విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు తగ్గడమే కాకుండా, ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునే వీలు కలుగుతుంది.

వార్తాతరంగాలు
శుక్రవారం 19 జూన్ 2026

# రికార్డు స్థాయిలో ధాన్యం ధర

**కేసముద్రం(మహబూబాబాద్):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ధాన్యం ధర ఈ సీజన్‌లో అత్యధికంగా క్వింటాకు రూ.2,906 నమోదైంది. గత 15 రోజులుగా ఈ మార్కెట్‌లో ఆర్ఎన్ఆర్ రకం వడ్లరేట్ రోజురోజుకూ పెరుగుతోంది. స్థానిక మార్కెట్‌కు బుధవారం ధాన్యాన్ని 11 మంది రైతులు 274



బస్తాల్లో తీసుకురాగా, ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలోని 'ఈ- వేలం'లో క్వింటాకు గరిష్ఠంగా రూ.2,906, కనిష్ఠంగా రూ.2, 226, సగటున రూ.2,589 ధరలతో వ్యాపారులు ఖరీదులు చేశారు. ధాన్యానికి ప్రభుత్వ కనీస మద్దతు ధర (ఎంఎ?సపీ) క్వింటాకు రూ.2,389 ఉండగా, ఈ సీజన్‌లో అంతకంటే ఎక్కువగానే మార్కెట్లో ధరలు ఉన్నాయి. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా ఉంటాయనే కారణాలతో వ్యాపారులు నిల్వ చేసేందుకు మార్కెట్లో ధాన్యం ఖరీదులు పెంచారు. ఈ క్రమంలో దేశీయంగా ధాన్యానికి డిమాండ్ ఏర్పడడంతో మార్కెట్లో ఈ సీజన్‌లో గత 15 రోజులుగా ధాన్యం సగటు ధర పెరుగుతూ వస్తోంది. ఈ నెల 1న ధాన్యం సగటు ధర రూ.2,475 నుంచి రూ.2,495 వరకు ఉన్నాయి. ఆ తర్వాత ఈనెల 4న సగటు ధర రూ.2, 589, 5న రూ.2636, 8న రూ.2,689, 9న రూ.2,729గా నమోదయ్యాయి. తాజా గా గరిష్ఠ ధర రూ.2,900 మార్కు దాటడం విశేషం.

# సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత విమర్శలా?: కొప్పుల ఈశ్వర్

**కరీంనగర్:** మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ధాన్యం కొనుగోళ్లు, సంక్షేమ హాస్టళ్ల టెండర్లలో భారీ అవినీతి జరిగిందని ఆరోపించిన ఆయన, ఈ విషయాలపై సమాధానం చెప్పకుండా



వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. ధర్మపురి నియోజకవర్గంలోని ఇసుక రీచ్‌లు మాయమయ్యాయన్న అంశం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు నిజంగా ధైర్యం ఉంటే మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాల్ విసిరారు. మంత్రి పదవికి రాజీనామా చేయడం అంత సులభమైన విషయం కాదని, ఎన్నో కష్టాలు పడి ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచిన లక్ష్మణ్‌కు రాజీనామా చేసే ధైర్యమే లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు, అవినీతి ఆరోపణలపై సమాధానాలు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. హరీశ్‌రావును 'దొర' అంటూ కులాన్ని ప్రస్తావిస్తూ రాజకీయాలు చేస్తున్నావా? అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

**7,600 మృతుల కుటుంబాలకు బీమా డబ్బులు రాలేదు: జీవన్ రెడ్డి**

**బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తున్నారన్న జీవన్ రెడ్డి**

**కాంగ్రెస్ నాయకులనే ప్రజలు కనుమరుగు చేస్తారని వ్యాఖ్య**

**ఉన్న పథకాలను చెడగొట్టొద్దని హితవు**

తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కనుమరుగు చేయాలని చూస్తే... ప్రజలు ఈ



కాంగ్రెస్ నాయకులనే కనుమరుగు చేస్తారని అన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో దాదాపు 7,600 మంది రైతులు మరణిస్తే... వారికి అందాల్సిన రైతు బీమా డబ్బులు ఇప్పటివరకు రాలేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎల్ఐసీకి ఇన్స్యూరెన్స్ ప్రీమియం సకాలంలో చెల్లించకపోవడం వల్లే ఈ క్లెయిమ్స్ ఆగిపోయాయనే వార్తలు వస్తున్నాయన్నారు. ఇది కేసీఆర్ తీసుకొచ్చిన పథకం కాబట్టే... దీనిని ఎలాగైనా మూలనపడేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. చేతనైతే కొత్త పథకాలు తేవాలి తప్ప, ఉన్న పథకాలను చెడగొట్టవద్దని హితవు పలికారు. మొత్తం 33 రకాల వడ్లు ఉంటే.. ప్రభుత్వం కేవలం 7 రకాల వడ్లను మాత్రమే బోనస్‌కు గుర్తిస్తోందన్నారు. అయితే ఈ 7 రకాల వడ్లు సాగు చేస్తే ఎకరానికి కేవలం 20 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వస్తుందని, అదే మిగతా 26 రకాల వడ్లు వేస్తే ఎకరానికి ఏకంగా 30 క్వింటాళ్ల పంట పండుతుందని చెప్పారు. ప్రభుత్వం చెప్పిన ఆ 7 రకాల వడ్లు పండించడం వల్ల రైతులు ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి నష్టపోతారని... అంటే ఒక్కో రైతు ఎకరానికి దాదాపు రూ. 24 వేల ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.

# ఈ నెలాఖరు నుంచే యూపీఐ, ఏటీఎం ద్వారా పీఎఫ్ నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం

**న్యూఢిల్లీ, జూన్ 18:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఙూఖీూ) తన చందాదారులకు త్వరలోనే ఒక భారీ ఉపశమనాన్ని కలిగించనుంది. సరికొత్త డిజిటల్ ప్లాట్ ఫామ్ 'ఙూఖీూ 3.0' కింద పీఎఫ్ (గ్రాఖీ) చందాదారులు ఇకపై తమ పీఎఫ్ డబ్బును నేరుగా యూపీఐ (ఖ్రూ×) యాప్‌లు, ఈపీఎఫ్ఓ అనుసంధానిత ఏటీఎంల ద్వారా సులభంగా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఈ



సరికొత్త సదుపాయం ఈ నెలాఖరు నాటికి అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడుతుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ గతంలోనే సూచించిన సంగతి తెలిసిందే.

**75 శాతం వరకు తక్షణ విత్‌డ్రా అవకాశం**

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా **(NPCI)** భాగస్వామ్యంతో అభివృద్ధి చేసిన ఈ సరికొత్త సిస్టమ్ ట్రయల్స్ ఇప్పటికే విజయవంతంగా పూర్తయ్యాయి. దీంతో పీఎఫ్ ఖాతాదారులు తమ మొత్తం నిల్వలో గరిష్ఠంగా 75 శాతం వరకు నగదును యూపీఐ లేదా ఏటీఎంల ద్వారా తక్షణమే విత్‌డ్రా చేసుకోవచ్చు. భవిష్యత్తు అవసరాల కోసం కనీసం 25 శాతం నిధిని ఖాతాలోనే ఉంచాల్సి ఉంటుంది.

**ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీ**

ఈ సరికొత్త విధానం ఫలితంగా పీఎఫ్ ఖాతాదారులు తమ గుర్తింపును నిరూపించుకోవడానికి వివిధ పత్రాలు సమర్పించాల్సిన అవసరం ఉండదు. దానికి బదులుగా 'ఉమాంగ్' యాప్ ద్వారా ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్‌గా గుర్తింపును ధ్రువీకరించుకోవచ్చు. అలాగే యూఏఎన్ యాక్టివేషన్ ప్రక్రియ మరింత సులభతరం కానుంది.

## నేతలు మించిపోతున్న

# అవినీతి అనకొండలు...

**హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ వరుసగా జరుపుతున్న మెగా దాడులు, అందులో దొరుకుతున్న అక్రమ ఆస్తుల వివరాలు చూసి సామాన్య పౌరుల మైండ్ బ్లాంక్ అవుతోంది. ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి నివాసాలపై జరిగిన దాడుల్లో మంచాల కింద లభించిన కోట్లాది రూపాయల నోట్ల కట్టలు, కిలోల కొద్దీ బంగారం, లగ్జరీ ఫ్లాట్ల డాక్యుమెంట్లు ఒక ఎత్తయితే.. అంతకు వారం ముందే రోడ్లు, భవనాల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ మోహన్ నాయక్ నివాసాల్లో రూ. 200 కోట్ల మార్కెట్ విలువైన అక్రమ ఆస్తులు బయటపడటం మరో ఎత్తు. మే నెలలోనే మెద్చల్ డిప్యూటీ కలెక్టర్ వంశీ మోహన్ ఇళ్లపై జరిగిన దాడుల్లోనూ వంద కోట్ల విలువైన ల్యాండ్ల పత్రాలు దొరికాయి. ఇవన్నీ చూస్తుంటే తెలంగాణలో అవినీతి అనేది ఏదో ఒకరిద్దరు అధికారులకో, ఒక శాఖకో పరిమితం కాలేదని.. వ్యవస్థల్లో ఏ స్థాయిలో వేళ్లునురుకుపోయిందో స్పష్టమవుతోంది. రాష్ట్రంలోని రెవెన్యూ, రిజిస్ట్రేషన్, టౌన్ ప్లానింగ్, మైనింగ్, ఎక్సైజ్, గృహ నిర్మాణ శాఖల్లో కింది స్థాయి క్లర్క్ నుండి పైస్థాయి డైరెక్టర్ల వరకు ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్ లాగా అవినీతి సాగుతోందని మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. జీతం కొన్ని వేలలో ఉండే అధికారుల ఇళ్లలో వందల కోట్ల మార్కెట్ విలువైన బినామీ ఆస్తులు, ఓపెన్ ప్లాట్లు, ఫార్మ్‌హౌస్‌లు బయటపడటం దేనికి సంకేతం? ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు హెచ్చరిస్తున్నా క్షేత్రస్థాయిలో లంచాల పర్వం ఆగకపోగా.. అవినీతి తిమింగలాల ఆస్తుల వేగం మాత్రం జెట్ స్పీడ్ తో దూసుకుపోతోంది. ఏసీబీ కేవలం పక్కా సమాచారం ఉన్న కొద్దిమందిపైనే దాడులు చేస్తుంటేనే ఈ స్థాయి సంపద కుప్పలుగా తెలుతోంది. రాష్ట్రంలో ఒకరిద్దరు అధికారులను కాకుండా.. కీలక శాఖల్లో ఉన్న క్లాస్-1, క్లాస్-2 గ్రేడ్ అధికారులందరిపై ఆపరేషన్ క్లీన్-అప్ తరహాలో ఏకకాలంలో రాష్ట్రవ్యాప్త తనిఖీలు నిర్వహిస్తే ఎలా ఉంటుంది? అనుమానితులైన ప్రతి ఉన్నతాధికారి సంపాదనను, వారి బినామీల నెట్‌వర్క్‌ను జల్లెడ పట్టి ఆస్తులన్నీ లెక్కతేల్చి, వాటిని గనుక ప్రభుత్వం జప్తు చేస్తే.. అక్షరాలా తెలంగాణ రాష్ట్ర వార్షిక బడ్జెట్ కు సమానమైన నిధులు ఒకే ఏడాదిలో సమకూరడం ఖాయమని లెక్కలు వేస్తున్నారు. అంతలా



ప్రజాధనం అక్రమార్కుల లాకర్లలో మూలుగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం నిధుల కొరతతో, ప్రాజెక్టుల రుణాల బదిలీల కోసం ఢిల్లీ చుట్టూ తిరుగుతుంటే.. మరోవైపు రాష్ట్రంలోనే కొంతమంది అధికారులు సమాంతర ఆర్థిక వ్యవస్థను నడుపుతున్నారు. ఈ డిజిటల్ యుగంలో బినామీల పేరిట స్థిరాస్తులు కొనడం, హవాలా మార్గాల్లో పెట్టుబడులు పెట్టడం పెరిగిపోయింది. ప్రభుత్వం కేవలం సంప్రదాయ ఏసీబీ దాడులకే పరిమితం కాకుండా.. ఆధునిక టెక్నాలజీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ , ఐటీ శాఖల సమన్వయంతో వ్యవస్థాగత శస్త్రచికిత్స చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ అవినీతి తిమింగలాల గొంతు నొక్కి, అక్రమ ఆస్తులను ప్రజా సంక్షేమానికి మళ్లిస్తేనే.. తెలంగాణ సమాజానికి అసలైన ఆర్థిక స్వాతంత్రం లభిస్తుందని అనుకోవచ్చు.

**రెండు సంవత్సరాలు.. 441 కేసులు..**

కేవలం రెండు సంవత్సరాలు.. 441 కేసులు.. ఇదేదో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ లో నమోదు చేసిన కేసులు కాదు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై నమోదు చేసిన కేసులు కాదు. తెలంగాణలో ఏసీబీ ఆఫీసర్లు కరప్షన్ కు పాల్పడుతున్న అధికారుల మీద నమోదు చేసిన కేసులు. పైగా వీరిలో చాలామంది లంచం తీసుకుంటూ దొరికిపోయారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచం తీసుకుంటే ట్రాప్ చేస్తున్నారు. అక్రమంగా ఆస్తులను కూడ పెడితే రైడ్ చేస్తున్నారు. 2024 నుంచి ఇప్పటివరకు ఏకంగా 441 కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంత స్థాయిలో కేసులు నమోదు చేస్తున్నప్పటికీ అవినీతి అధికారులు తమ ధోరణి మార్చుకోవడం లేదు. ఇటీవల కాలంలో డిప్యూటీ కలెక్టర్ హోదాలో ఉన్న రాము నాయక్ అనే అధికారిని ప్రభుత్వం డిస్మిస్ చేసింది. అతడు ఏకంగా ప్రభుత్వ భూములను ఇతర వ్యక్తులకు అక్రమంగా పట్టా చేయించాడు. దీనికోసం భారీగా లంచం తీసుకున్నాడు. ఇటీవల మోహన్ నాయక్ అనే అధికారి 100 కోట్లకు పైగా ఆస్తులను కూడబెట్టిన నేపథ్యంలో.. అతని మీద కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అవినీతి అధికారుల మీద ఏసీబీ అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ వారి ప్రవర్తన మారడం లేదు. ఇటీవల కాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సింహులపేట మండలంలో ఒక ఎంపీడీవో, ఎంపీవో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పకడ్బందీగా పట్టుకున్నారు. పైగా ఆ మహిళా అధికారి తన కుమారుడిని కూడా వసూళ్లకు ప్రత్యేకంగా నియమించుకోవడం విశేషం. ఏసీబీ అధికారుల తనిఖీలు ఆ ఎంపీడీవో, ఎంపీవో పట్టుబడిన నేపథ్యంలో.. అక్కడి ప్రజలు పటాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అవినీతి అధికారులు రోజురోజుకు ప్రజల మీద పడి దోచుకుంటున్నారు. ఏదైనా పని ఉందని వెళ్తే.. మొహమాటం లేకుండా ఏమిస్తామని అడుగుతున్నారు. తాజాగా ల్యాండ్స్ అండ్ సర్వే డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. అతడికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని అధికారులు గుర్తించారు. పాతబస్తీలోని ఛత్రినాక ప్రాంతంలో అతడి నివాసం.. కార్యాలయం.. బంధువుల గృహాలలో తనిఖీలు చేపట్టారు. నరహరి ఇంట్లో ఏకంగా 1.10 కోట్ల నగదును గుర్తించారు. ఇవే కాక బంగారు ఆభరణాలు.. ఇతర రికార్డులను కూడా స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్ నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతాలలో అతడికి ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ భూమి ఉంది. బహిరంగ మార్కెట్లో వీటి విలువ వందల కోట్లు ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల కాలంలో పెద్దపెద్ద ఆఫీసర్లను ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకుంటున్నప్పటికీ. అవినీతి అధికారులు తమ ధోరణి మార్చుకోవడం లేదు.

# కార్పొరేట్‌కు దీటుగా సర్కారీ స్కూల్

**నర్సరీ టు ఇంటర్ ఫ్రీ..**

**హైదరాబాద్, జూన్ 18:** తెలంగాణ విద్యా రంగంలో సరికొత్త చరిత్ర ఆవిష్కృతం కాబోతోంది. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ రూపురేఖలను మార్చి, పేద, మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం సరికొత్త విప్లవానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రంగారెడ్డి జిల్లా ఆరుట్లలో రూపుదిద్దుకున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ నేడు ప్రారంభం కానుంది. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా తొలి విడతలో పైలట్ ప్రాజెక్ట్‌గా నాలుగు పాఠశాలలను ప్రభుత్వం ఎంపిక చేసింది. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందించే ఈ స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ఉచిత బస్సు సౌకర్యం, కార్పొరేట్ స్థాయి క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 1,814 మంది విద్యార్థులతో ప్రైవేటు పాఠశాలలను తలదన్నేలా రూపుదిద్దుకున్న ఈ విద్యా మోడల్‌ను దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా 100 పాఠశాలలకు విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్ల, మంచాల పాఠశాలలతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వంగూరు, పోల్కంపల్లి పాఠశాలలను మొదటి విడతలో అభివృద్ధి చేశారు. ఈ పైలట్




ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో ఇదే కాన్సెప్ట్‌ను రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 100 పాఠశాలలకు విస్తరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణను సిద్ధం చేసింది. ప్రస్తుతం ఆరుట్ల టీపీఎస్‌లో రికార్డు స్థాయిలో 1814 మంది విద్యార్థులు చదువుతుండగా.. ప్రైవేట్ స్కూళ్ల నుంచి తమ పిల్లలను ఇక్కడికి మార్చేందుకు తల్లిదండ్రులు భారీగా తరలివస్తుండటంతో అప్పుడే నో అడ్మిషన్ బోర్డు పెట్టాల్సిన పరిస్థితి రావడం ఈ ప్రాజెక్ట్ విజయానికి నిదర్శనంగా నిలిచింది.

**ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రత్యేకతలివే..**

కార్పొరేట్ విద్యా సంస్థలకు పూర్తి భిన్నంగా.. ఒకే ప్రాంగణంలో నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులోకి వచ్చింది. విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం కోసం ప్రతిరోజూ ఉదయం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, మధ్యాహ్నం నాణ్యమైన భోజనంతో పాటు సాయంత్రం వేళల్లో హెల్తీ స్నాక్స్ కూడా ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. ఆరుట్ల చుట్టుపక్కల గ్రామాల నుండి విద్యార్థులు సురక్షితంగా, సకాలంలో పాఠశాలకు చేరుకోవడానికి వీలుగా ప్రభుత్వం ప్రత్యేకంగా ఐదు స్కూల్ బస్సులను రవాణా సౌకర్యం కోసం ఏర్పాటు చేసింది. అంతర్జాతీయ పాఠశాలలను తలదన్నేలా ఇక్కడ వినూత్నమైన డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, సుసంపన్నమైన లైబ్రరీ, అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో కూడిన సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, విశాలమైన గాలి-వెలుతురు వచ్చే క్లాస్ రూమ్‌లను నిర్మించారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతనిస్తూ క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నిస్, క్యారమ్స్ వంటి ఆటల కోసం ప్రత్యేక కోర్టులను, అంతర్గత జిమ్ వసతిని ఏర్పాటు చేశారు. వీరికి శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక క్రీడా శిక్షకులను నియమించారు. ఈ పాఠశాలల నిరంతర నిర్వహణ బాధ్యతను జిల్లాల్లో అదనపు కలెక్టర్లకు అప్పగించారు. ప్రతి స్కూల్ వద్ద వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ విభాగాల నుంచి ఒక్కో అధికారి నిరంతరం అందుబాటులో ఉంటూ విద్యార్థుల రక్షణను, అవసరాలను పర్యవేక్షిస్తారు. ప్రభుత్వ విద్యను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి ఆరుట్లలో ప్రారంభమవుతున్న ఈ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఒక సజీవ సాక్ష్యంగా నిలవడమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర విద్యా రంగంలో ఒక సరికొత్త మైలురాయిగా నిలిచిపోనుంది.

## ఉస్మానియా యూనివర్సిటీకి అరుదైన గౌరవం..

# దేశంలోనే తొలి వర్సిటీగా ఓయూ రికార్డు

**దేశంలోనే తొలిసారిగా ఒకేసారి 4 ఐఎస్ఓ సర్టిఫికెట్లు పొందిన ఓయూ**

**విద్యా, పర్యావరణ, ఇంధన, ఆహార భద్రత నిర్వహణలో అంతర్జాతీయ గుర్తింపు**

**బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నుంచి ధ్రువపత్రాలు స్వీకరించిన వర్సిటీ**

**ప్రమాణాలు నిలబెట్టుకోవడమే అసలైన సవాల్ అని సూచించిన బీఐఎస్**

**వర్సిటీ 109 ఏళ్ల చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టమన్న వీసీ ప్రొఫెసర్ కుమార్**

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) దేశ ఉన్నత విద్యా రంగంలో చారిత్రాత్మక ఘనత సాధించింది. దేశంలోనే తొలిసారిగా ఒకేసారి నాలుగు అంతర్జాతీయ ఐఎస్ఓ (ఐఎస్ఓ) సర్టిఫికెట్లను అందుకున్న ఏకైక విశ్వవిద్యాలయంగా రికార్డు సృష్టించింది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) ఈ ప్రతిష్ఠాత్మక ధ్రువపత్రాలను నిన్న జరిగిన ఒక కార్యక్రమంలో వర్సిటీకి అందజేసింది. విద్యాసంస్థల నిర్వహణ, పర్యావరణం, ఇంధనం, ఆహార భద్రత వంటి కీలక రంగాల్లో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు ఈ గుర్తింపు లభించింది. యూనివర్సిటీ సెనేట్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో బీఐఎస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (సదరన్ రీజియన్) సందీప్ కుమార్ కనోజియా ఈ సర్టిఫికెట్లను వీసీకి అందజేశారు.

**ఓయూకు లభించిన నాలుగు ఐఎస్ఓ సర్టిఫికేషన్లు ఇవే:**

*ISO* 21001:2018: విద్యా సంస్థల నిర్వహణ వ్యవస్థలకు **(Educational Organisations Management Systems)** సంబంధించినది. ఇది బోధన, అకడమిక్ పరిపాలనలో నాణ్యతా ప్రమాణాలను నిర్ధారిస్తుంది. **ISO** 14001:2015: పర్యావరణ నిర్వహణ వ్యవస్థలకు **(Environmental Management Systems)**



చెందినది. క్యాంపస్‌లో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలకు ఈ గుర్తింపు లభించింది. **ISO** 50001:2018: ఇంధన నిర్వహణ వ్యవస్థలకు **(Energy Management Systems)** సంబంధించినది. విద్యుత్ వాడకంలో సామర్థ్యం, ఇంధన పొదుపు చర్యలకు ఈ ధ్రువీకరణ ఇచ్చారు. **ISO** 22000:2018: ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థలకు **(Food Safety Management Systems)** చెందినది. క్యాంపస్‌లోని హాస్టళ్లు, క్యాంటీన్లలో విద్యార్థులకు అందించే ఆహారంలో భద్రతా ప్రమాణాలకు ఈ సర్టిఫికెట్ లభించింది. ఈ సందర్భంగా సందీప్ కుమార్ కనోజియా మాట్లాడుతూ.. ఈ ఘనత సాధించడం అభినందనీయమని, అయితే ఈ ప్రమాణాలను నిలబెట్టుకోవడమే అసలైన సవాల్ అని అన్నారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో

# ఘోర ప్రమాదం..

**బొలెరో లోయలో పడి దారుణం..**

**హిమాచల్ ప్రదేశ్:** చంబా జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ఛత్రుండ్ వద్ద మస్రుండ్-చంబా రహదారిపై బొలెరో వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతులందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో తీవ్ర విషాదం నెలకొంది. మృతుల్లో ముగ్గురు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. బుధవారం నాడు కుథేడ్ గ్రామానికి చెందిన ఓ కుటుంబం కాకదోతలో జరిగిన ముండన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లింది. వేడుకలో పాల్గొన్న అనంతరం అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమైంది. అయితే, ఛత్రుండ్ వద్దకు రాగానే బొలెరో ప్రమాదవశాత్తూ అదుపుతప్పింది. కొండ ప్రాంతం కావడంతో వాహనం లోయలో పడిపోయింది. దీంతో డ్రైవర్‌తో పాటు బాధిత కుటుంబానికి చెందిన మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ప్రమాదం గురించి తమకు ఈరోజు (గురువారం) ఉదయం సమాచారం అందిందని జిల్లా అదనపు ఎస్పీ దినేశ్ శర్మ తెలిపారు. పోలీసు బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయని చెప్పారు. స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చంబా ఆస్పత్రికి తరలించినట్లు అదనపు ఎస్పీ దినేశ్ శర్మ తెలిపారు. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతిచెందారని, ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కాగా, ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మరణించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు కుథేడ్ గ్రామస్థులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు సంకల్పం తీసుకుందాం

**కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక...**

**నారాయణపేట జూన్ 18: (స్కైన్యూస్)** నారాయణ పేటను బాల్య వివాహా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నేటి నుంచి సంకల్పం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. జిల్లా అంటే అందమైన రోడ్లు, సుందరమైన భవనాలే కాదని, జిల్లాలో అక్షరాస్య త, బాలల హక్కులు, మహి ళా చట్టాలు, సంపూర్ణంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఆర్ గార్డెన్స్ లో జిల్లా మహిళాభివృద్ధి – శిశు సంక్షేమ సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ చట్టం 2006 , లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం 2012 పై నారాయణ పేట ఐ సీ డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలోని బాలల సంరక్షణ కమిటీ సభ్యులకు, ప్రజా ప్రతినిధులకు, సంబంధిత శాఖల అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథు లుగా జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నా భవిష్యత్తు నా సంకల్పం అనే నినాదంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం సాదారణమైనది కాదని, ఇక నుంచి గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలోనూ ఈ కార్యక్రమాలు కొనసాగు తాయని చెప్పారు.ఈ కార్య క్రమం ద్వారా మనం వేసే ప్రతీ అడుగు ఆడపిల్లందరూ చదువుకోవాలని, పెళ్ళీడు వచ్చాకే వివాహం చేసుకు నేలా క్షేత్ర స్థాయిలో అవ గాహన కల్పించడమే అని ఆమె స్పష్టం చేశారు. బాల్య వివాహాలు ఎక్కువ జరిగే జిల్లాగా మన జిల్లాకు పేరుం దని, మనం సంకల్పించు కుంటే ఆ పేరును చెరిపే యవచ్చని అన్నారు. ఒక ప్పుడు వితంతుల పెళ్లిళ్లు ఆశ్చర్యం కలిగించేలా ఉండే వని, కానీ ఇప్పుడు సాధార ణం అయ్యాయని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన వాళ్లం దరూ బాల్య వివాహాలను నిరోధించే అధికారం ఉన్న వాళ్లే నని, న్యాయ, చట్ట పరంగా ప్రోహిబిషన్ అధికా రులు అని అన్నారు. బాల్య వివాహాలను జరగక ముందే ఆపాలని, సమాచారం ఇవ్వాలన్నారు. ఒకవేళ బాల్య వివాహం జరిగిన విషయం చెప్పక పోయినా, బాల్య వివాహాన్ని ప్రోత్స హించినా రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని





కలెక్టర్ తెలి పారు. జిల్లాలో నేటికి ఇంకా చాలా గ్రామాల్లో ప్రజలకు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి తెలియదని, ఇకపై అన్ని గ్రామాల్లో చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రచారం చేయా లని సంబంధిత అధికారు లను ఆమె ఆదేశించారు. ఇది మొదటి కార్యక్రమం అని, జిల్లా అంతటా ఇలాం టి అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తారన్నారు. ఇక పై ఎక్కడైనా బాల్య వివాహం జరిగినట్లు రుజువైతే సంబం ధిత క్షేత్ర స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. గ్రామాల్లో సర్పం చులు కూడా బాల్య వివా హాలను అరికట్టాలనీ ఆమె సూచించారు. జిల్లాలో ఈ సంవత్సరం ఏ గ్రామంలో అయితే ఒక్క బాల్య వివా హం జరగకుండా అడ్డుకు న్న, అరికట్టిన సర్పంచులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ సర్పంచి గా అవార్డు ఇప్పిస్తా నని కలెక్టర్ సమావేశంలో ప్రకటించారు. బాల్య వివా హాల నిర్మూలనకు జిల్లా విద్యా శాఖ, జిల్లా గ్రామీ ణాభివృద్ధి సంస్థ అధికారు లు సమన్వయంతో పని చేసి జిల్లాలో డ్రాఫ్ అవుట్ పిల్లలు లేకుండా చూడాలని, అవస రమైతే ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అయినా చదివించా లని, ఈ సంవత్సరం జిల్లాలో బాల్య వివాహాల సంఖ్య జీరో గా డిక్లేర్ చేసి రాష్ట్ర స్థాయిలో మన జిల్లా బాల్య వివాహ రహిత జిల్లాగా రికార్డు పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ బాల్య వివాహం నేరమని, 2006 లోనే చట్టం వచ్చింద ని, చట్టం అమలులోకి వచ్చి ఇరవై ఏళ్ళు అవుతున్నా నెలకో కేసు నమోదు కావడం దురదృష్టకరం అన్నారు. సంప్రదాయ మార్పు రాక పోతే చట్టాలున్నా వృధా అని అభిప్రాయ పడ్డారు. ముఖ్యం గా సరిహద్దు ప్రాంతాల్లో బాల్య వివాహాలు చేస్తున్నా రని, ఆడపిల్ల ను వేరే ఇంటికి తొందరగా పంపించాలనే ఆలోచన ధోరణి తల్లిదండ్రు లలో మారాలని ఎస్పీ తెలి పారు. డ్రాఫ్ అవుట్ అయిన ఆడపిల్లలకు బాల్య వివాహా లు చేస్తున్నారని, అందుకే డ్రాఫ్ అవుట్ పిల్లలను గుర్తిం చి పాఠశాలల్లో చేర్పించాలని ఆయన సూచించారు. నిరుపేదలైన తల్లిదండ్రులకు ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ మిష న్ మోడ్ లో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా బాలల సంరక్షణ సలహాదారు డేవిడ్ రాజ్ , బాల్య వివాహ నిరోధక చట్టం, పోక్సో చట్టం గురించి అధికారులు, ప్రజాప్రతినిధు లకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీ సీ ఈ వో శ్రీనివాస్ రావు, డిఆర్డిఓ వెంకట్ రాములు, ఆర్డిఓ రమేష్, డీ డబ్ల్యు ఓ రాజేంద ర్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీడబ్లుసీ చైర్మన్ అశోక్ కుమార్, డీసీపీవో కరిష్మా, సీ డబ్ల్యు సీ కమిటీ సభ్యులు, తహ సిల్దారులు, ఎంపీడీవోలు, సిడిపిఓలు, సూపర్ వైజర్లు, ఎంపీ ఓలు, ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు, వీ సీ పీ సీ లు, డీ సీ పీ వో బృందం, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# యాప్ సేవలపై మరింత అవగాహన కల్పించాలి...

**పారదర్శకత కోసమే డిజిటల్ విధానం**

**ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ జూన్ 18 (స్కై న్యూస్)** రైతుల ప్రయోజనాలు కాపాడడంతోపాటు పారదర్శకతతో యూరియా సరఫరా చేసేందుకు డిజిటల్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ వివరించారు గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో యూరియా బుక్ చేసేందుకు రూపొందించిన యాప్ ను ఎమ్మెల్సీ ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ సులభతరంగా దళారుల ప్రమేయం లేకుండా రైతులకు యూరియా అందించడమే లక్ష్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యాప్ రూపొందించడం జరిగిందని యాప్ ద్వారా అందించే సేవలను విస్తృతంగా ప్రచారం కల్పించి రైతులకు అవగాహన పెంపొందించాలని కోరారు. రాబోయే రోజులలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడకూడదని బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లాలోని 20 మండలాలలో సేవలను ప్రారంభించడం జరిగిందని వివరించారు. వ్యవసాయ అధికారులు డీలర్లు సహకార సంఘాల ప్రతినిధులు విస్తృతంగా గ్రామాలలో సమావేశాలు నిర్వహించి సేవలను విజయవంతంగా అమలు చేసే విధంగా





అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే యూరియా నిలువలను సిద్ధం చేసిందని తెలిపారు జిల్లాలో కొరత ఏర్పడకుండా పంపిణీ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంతా కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతుల అవసరాలకు అనుగుణంగా వాటిని సరిపడా చేసేందుకు అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతులు యాప్ ద్వారా అవసరాలకు అనుగుణంగా యూరియాను ముందుగానే బుక్ చేసుకోవచ్చని దీనికోసం డీలర్ల వద్ద పడి కాపులు కాయ వలసిన అవసరం లేదని వివరించారు అక్రమ నిల్వలు బ్లాక్ మార్కెట్కు తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు జిల్లా సహకార అధికారి రఘునాథ్ రావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అశోక్ హర్షవర్ధన్ తో పాటు మండలాల వ్యవసాయ అధికారులు హాకా మరియు ఆగ్రోస్ ప్రతినిధులు సహకార సంఘాల అధికారులు డీలర్లు పాల్గొన్నారు

## పేటలో కొనసాగుతున్న న్యాయవాదుల కోర్టు విధులు బహిష్కరణ



**నారాయణపేట జూన్ 18: (స్కైన్యూస్)** మహబూబ్ నగర్ లో న్యాయవాది వి.నరేందర్ నాయక్ పై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ నారాయణపేట బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోర్టు విధులను న్యాయవాదులు బహిష్క రించారు.వరుసగా మంగ ళవారం నుంచి విధులను మూడోరోజు గురువారం కొనసాగించారు.ప్రభుత్వం న్యాయ వాదుల పరిరక్షణ చట్టం తీసుకువచ్చినప్పటికీ మహ బూబ్ నగర్ రూరల్ ఎస్సై న్యాయవాదిపై అక్రమ కేసు నమోదు చేయడం చట్టాన్ని ఉల్లంఘించడమే నని పేర్కొ న్నారు.అక్రమ కేసు ఎత్తివే యాలని డిమాండ్ చేస్తూ కోర్టు విధులను న్యాయవా దులు బహిష్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు దామో దర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీని యర్,జూనియర్ న్యాయ వాదులు పాల్గొన్నారు.

# మేధావులు ప్రధానికి అండగా నిలవాలి..





**నాగురావు నామాజీ**

**నారాయణపేట జూన్ 18 : (స్కైన్యూస్)** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ సుపరిపాలన మరింత ముందుకు సాగేందుకు భారత్ విశ్వగురుగా నిలిచేందుకు మేధావులు అండగా నిలవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు,సంపర్క్ అభియాన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగురావు నామాజీ కోరారు.ప్రధాని నరేంద్రమోడీ 12 యేండ్ల సుపరిపాలన పూర్తి చెసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు గురువారం నారాయణపేట మండలం జాజాపూర్ గ్రామంలో సమాజ ప్రతిష్ఠిత వ్యక్తుల సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భగంగా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి,రిటైర్డ్ ఉపాద్యాయులు గోపాల్గౌడ్,నిజలింగప్ప,ప్రస్తుత సర్పంచ్ సంగీత రాములు ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ గురించి, కేంద్ర ప్రభు త్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిం చారు. అన్ని రాష్ట్రాలు సమానమనీ,అన్ని మతాలు సమానమని సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాన్ని ముందు కుతీసుకెళు తున్నారని అన్నారు.దేశ హితం కోసం దేశాన్ని విశ్వ గురుగా నిలబె ట్టేందుకు ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ బి.కిష్టప్ప,ఉప సర్పంచ్ లక్ష్మణ్ ,బిజెపి నాయకులు ఆర్ .సూర్యకాంత్, బిజెపి గ్రామ అధ్యక్షుడు వడ్ల గోవిందు, మిడియా కన్వినార్ కిరణ్ పాల్గొన్నారు.

## ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక



**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం మేనేజింగ్ కమిటీ ఎన్నికలు గురువారం నిర్వహించగా, సంఘం అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్ (క్యాసెట్ శ్రీను) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఉపాధ్యక్షుడిగా గోవిందు యాదయ్య (నర్సప్పగూడ), ప్రధాన కార్యదర్శిగా ఎర్ర ఆంజనేయులు (ఎస్‌బి పల్లి), కోశాధికారిగా క్యామ నర్సిములు (షాద్‌నగర్) ఎన్నికయ్యారు డైరెక్టర్లుగా కొంగంద్ల పద్మమ్మ (కాకునూర్), గుండ్ల సిద్ధమ్మ (షాద్‌నగర్), గౌర వెంకటయ్య (వీర్లపల్లి), ఎమ్మె వెంకటయ్య (ఎస్‌బి పల్లి), ఎదిర జంగయ్య (బోదునంపల్లి)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చంద్రకుమార్ ప్రకటించారు నూతన కమిటీ ఎన్నికల సందర్భంగా సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నికైన ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డి. నర్సిములు, గోవిందు, జంగిలి మల్లయ్య, గడ్డం సుధాకర్, రాజుల యాదయ్య, ఎమ్మె బాలరాజు, ఎమ్మె ధనవంతు, ఎర్ర రవి, పిప్పళ్ల జంగయ్య, ఎదిర వెంకటయ్య, టి. శ్రీనివాస్, క్యామ సురేష్, క్యామ శ్రీశైలం, గడ్డం వెంకటేష్, కేంద్యాల రాజేష్, క్యామ రమేష్, కేంద్యాల శేషు కుమార్ తదితర సభ్యులు పాల్గొన్నారు.



## సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి...

**ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాంజలి**

**నాగర్ కర్నూల్ జూన్ 18( స్కై న్యూస్)** నేటి సమాజంలో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యత రోజుకు పెరుగుతుందని విద్యార్థులు డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నాయకత్వ లక్షణాలు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రభుత్వ ఆర్ట్స్ మరియు కామర్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాంజలి కోరారు గురువారం కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించే ఏఐ డిజిటల్ టీచింగ్ మరియు అభ్యసన కార్యక్రమాన్ని ప్రారంభించారు రెండు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి నోడల్ అధికారులు డాక్టర్ దీపిక డాక్టర్ అశోక్ కుమార్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు సందర్భంగా వనపర్తి కేటీఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన మాస్టర్ ట్రైనర్ తేజ్ ప్రతాప్ విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన ఏఐ టూల్స్ మరియు స్మార్ట్ క్లాస్ రూమ్ వ్యక్తిగత అభ్యాసన డిజిటల్ టీచింగ్ అనే అంశాలపై బోధించారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. తెలంగాణ కోడ్ మిత్ర పోర్టల్ ద్వారా విద్యార్థుల నమోదు హాజరు కార్యకలాపాల నివేదిక పర్యవేక్షణ జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు



## పాఠశాల విద్యార్థులకు సాంకేతిక విద్య

**భవిష్యత్తు విద్యాబోధనలో ఏఐ కీలకపాత్ర. ..**

**బిజినేపల్లి జూన్ 18 (స్కై న్యూస్)** భవిష్యత్తు విద్యాబోధనలో ఏఐ కీలక పాత్ర పోషించనుందని పాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి రాములు అన్నారు గురువారం అన్న అక్క మెంటల్ షిప్ కార్యక్రమాల్ని కళాశాలలో శ్రీకారం చుట్టారు సందర్భంగా నిర్వహించి ఉన్న రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం అవగాహన కల్పించేందుకు హాజరైన మాస్టర్ ట్రైనర్స్ ఆర్ వికాస్ నోడల్ అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు విద్యా వ్యవస్థలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషించనుందని విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని నైపుణ్యాలను పెంచుకోవాలని కోరారు. జులై 1 నుండి విద్యార్థులను సమీప ప్రభుత్వ పాఠశాలలకు పంపించి అక్కడ విద్యార్థులకు ఏఐ మరియు డిజిటల్ లెర్నింగ్ బోధన అందించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు ఈ సమావేశంలో నోడల్ అధికారులు దొడ్ల శివ వెంకటేష్ మనోజ్ కుమార్ వాయిస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుష్మ లైబ్రేరియన్ డాక్టర్ శ్రీనివాసులు అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజు డాక్టర్ రాధాకుమారి డాక్టర్ స్వప్న డాక్టర్ నాగలింగం ప్రకాష్ బాబు మహేశ్వర్ నాన్ టీచింగ్ సీనియర్ అసిస్టెంట్ కవిత జూనియర్ అసిస్టెంట్ కురుమయ్య అక్బర్ రికార్డర్ అసిస్టెంట్ బాలస్వామి అటెండర్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు





## భాష్యం స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎన్. నవీన్ కుమార్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం లాలాపహాడ్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన భాష్యం స్కూల్‌ను ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోగలరని అన్నారు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు కూడా విద్యార్థుల్లో పెంపొందేలా విద్యాసంస్థలు కృషి చేయాలని సూచించారు లాలాపహాడ్ ప్రాంతంలో భాష్యం స్కూల్ ప్రారంభం కావడం స్థానిక విద్యాభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భాష్యం యాజమాన్యం గ్రామస్తులు పాల్గొన్నారు.



# తక్షణ న్యాయానికే లోక్ అదాలత్ లు

**కక్షిదారులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



**నాగర్ కర్నూల్ జూన్ 18 (స్కైన్యూస్)** ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు జాతీయ లోక్ అదాలకు కృషి చేస్తున్నాయని రాజీమార్గమే రాజ మార్గంగా ఈనెల 20న రెండవ జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తెలిపారు కక్షిదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోర్టు పరిధిలో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో నమోదైన డిటెక్టివ్ డిపార్ట్మెంట్ కేసులు మరియు ఈ పెట్టి కేసులు చిన్నచిన్న కేసులతో పాటు ట్రాఫిక్ చలాన్లు మైనర్ క్రిమినల్ కేసులు భూ వివాదాలు వంటి వాటిని లోక్ అదాలతో సులభంగా పరిష్కారం చేసుకోవచ్చని సూచించారు శాంతియుత పరిష్కార విధానం కాబట్టి ఇరువర్గాలు పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని ఆయన వివరించారు

# సర్పంచ్ ఎన్నికల్లో ఓట్లు వేయలేదని భూమి రిజిస్ట్రేషన్ లో వేధింపులు

**ఆత్మకూర్ జూన్ 18( స్కై న్యూస్)**వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ పరిధిలో సింగంపేట గ్రామంలో గత సర్పంచ్ ఎన్నికల్లో తనకు ఓటు వేయలేదని నేపథ్యంతో దళిత మహిళకు దక్కవలసిన భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా వేధిస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చిందిబాధితురాలు రుక్కమ్మ వివరాలు 2007లో ఇందిరా మహిళ క్రాంతి పథకం కింద 55 మందికి నిరుపేదలకు 35 గుంటల భూమి చొప్పున భూమిని పంపిణీ చేశారు అప్పట్లో అధ్యక్షురాలుగా ఉన్న విజయలక్ష్మిఈ కార్యక్రమాన్ని నిర్వహించారు నా పేరు మీద 35 గుంటల భూమి ఎక్కించి న్యాయం చేయాలని ఆమెను కోరారు

# ఆత్మకూరులో విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**ఆత్మకూర్ జూన్ 18 (స్కై న్యూస్)**ఆత్మకూరు న్యాయస్థానంలో విధులను బహిష్కరించినట్లు న్యాయవాదులు తెలిపారు మహబూబ్నగర్ ఒక న్యాయవాదిపై దాడిని ఖండిస్తూ విధులను బహిష్కరించినట్లు తెలిపారు ప్రాథమిక హక్కులను పరిరక్షించేది న్యాయవాదులైన వారిపై దాడులు జరగడంహేయమైన చర్యగా పేర్కొన్నారు బార అసోసియేషన్ సభ్యులు జీకే రాములు అశోక్ రావు అబ్రహం శంకర్ లింగం సిద్ధార్థ మరియు దివాన్జ అశోక్ కుమార్ పలువురు పాల్గొన్నారున్యాయవాదుల మీదనే దాడి జరగడం ఇది పద్ధతి కాదని బారా అసోసియేషన్ మొత్తం మండిపడ్డారు

# నోటు పుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ రావు

**కి. శే. నాగ అరవింద్ జ్ఞపకార్థం గా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, రబ్బార్లు వితరణ సంతోషదాయకం.ప్రధానోపాధ్యాయులు బి శంకర్**



**బూర్గంపహాడ్ జూన్ 18 (స్కై న్యూస్ ):**తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల ప్రగతి, పాఠశాల నిర్వహణ, అభివృద్ధి తీరును గమనించి, గత సవంత్సరం పాఠశాల ఆవరణ గచ్చు వితరణ చేసారు. విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఏ సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మాటిచ్చారు.ఇచ్చిన మాట ప్రకారము ఈ విద్యా సంవత్సరంలో తిమ్మంపేట పాఠశాల విద్యార్థుల అవసరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులకు శంకర్.నామాల ప్రసాద్, నామాల కుమారి దంపతుల దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించి, తక్షణమే సహాయం చేయడానికి అంగీకరించారు.నోటు పుస్తకాలు స్టేషనరీ.వారు అందించిన ఆర్థిక సహాయంతో వెంటనే తెప్పించి విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ తుర్రం శ్రీనివాస్ రావు చే పంపిణి చేశామని ప్రధానోపాధ్యాయులు బి శంకర్ తెలియ జేసినారు.నామాల ప్రసాద్, నామాల కుమారి దంపతుల స్ఫూర్తితో మరింతమంది దాతలు ముందుకు వచ్చి పాఠశాల, విద్యార్థుల అభివృద్ధిలో భాగస్తులు కావాలని ప్రధానోపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలియజేశారు. పాఠశాలకు ఆర్థిక సహాయం చేయడం ఎంతో స్ఫూర్తిదాయకమని ఉపాధ్యాయులు బి శంకర్ ఆనందం వ్యక్తం చేశారుఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, గ్రామ పెద్దలు పుప్పాల గోపి తదితరులు పాల్గొన్నారు

# ముస్తాబవుతున్న అమరవీరుల స్తూపం..

**పనులను పరిశీలించిన జేఏసీ నేతలు**



**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారకార్థం షాద్‌నగర్ మండల పరిషత్ ఆవరణలో నిర్మిస్తున్న అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది షాద్‌నగర్ తాలూకా జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకోగా, గురువారం జేఏసీ నాయకులు పనులను పరిశీలించారు ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మూలే జనార్ధన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన వీరుల త్యాగాలకు గుర్తుగా ఈ స్తూపాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల సమక్షంలో త్వరలోనే స్తూపాన్ని ఆవిష్కరించి ప్రారంభోత్సవ తేదీని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ నక్క బాల్‌రాజ్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ త్రిప్పిశెట్టి కరుణాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్ జనరల్ సెక్రటరీ బాదేపల్లి సిద్ధార్థ, టీఎన్‌జీవో అధ్యక్షుడు జక్కుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల20 జాతీయ లోక్ అదాలత్

**ఆత్మకూరుజూన్ 18( స్కై న్యూస్ )** జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆత్మకూరు న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి శిరీష తెలిపారుసివిల్ కేసులో బ్యాంకింగ్ లోన్ రికవరీ ఫ్యామిలీ మెంటనిస్ యాక్సిడెంట్ ఇలా రకరకాల కేసులు వంటి క్లెయిమ్స్ రాజీ పడ్డదగా కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు ప్రజలు కక్షదారులుఈ అవకాశాన్ని వినిగించుకోవాలని కోరారు లోక్ అదాల కేసులు రాజపడటం ద్వారా సమయం ధనం ఆదా అవుతాయని జూనియర్ సివిల్ జడ్జి శిరీష ఒక ప్రకటనలో పేర్కొన్నది

# టెండర్ల గోల్ మాల్ పై బహిరంగ చర్చకు సిద్ధం...

**మా దగ్గర ఉన్న ఆధారాలతో వస్తాం.**

**సమయం, స్థలం ప్రభుత్వమే ప్రకటించాలి.**

**మంత్రులకు బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సవాల్.**



**నాగర్ కర్నూల్ జూన్ 18( స్కైన్యూస్)** విద్యార్థులకు అందాల్సిన వివిధ వస్తువుల కొనుగోలు టెండర్లలో 2000 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగిందని దీనిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని తగిన సమయం, స్థలాన్ని ప్రకటిస్తే అన్ని ఆధారాలతో చర్చకు సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర మంత్రులకు సవాల్ చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి స్వగృహం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు లో జరిగిన అక్రమాలపై అన్ని ఆధారాలతోనే శాసనసభలో బీఆర్ఎస్ ఉపనేత హరీష్ రావు ఇతర అగ్ర నాయకులు మాట్లాడుతున్నారని దీనిపై ఏ విధమైన అవగాహన లేని మంత్రులు ఆవాకులు చవాకులు పలుకుతున్నారని పేర్కొన్నారు. మంత్రులకు తెలియకుండానే జీవో 17 వచ్చిందని దీనిపై సవాల్ విసురుతున్న మంత్రులు అజారుద్దీన్ అట్లూరి లక్ష్మణ్ కుమార్ పొన్నం ప్రభాకర్లకు ఏ విధమైన అవగాహన లేదని వారికి తెలియకుండానే ఈ జీవో వచ్చిందని ఆరోపించారు. ఈ జీవోపై మంత్రులకు తెలిసి ఉన్నట్టయితే అట్టి మినిట్స్ ను బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు. మంత్రులకు తెలియకుండానే ముఖ్యమంత్రి కోటరీ సభ్యులైన వేం నరేందర్ రెడ్డి రఘువీర్ రెడ్డి లు సంబంధిత శాఖల అధికారులతో ఈ జీవోను తీసుకొని వచ్చారని, కాంట్రాక్టర్లు చెప్పిన విధంగా జీవోలలో మార్పులు తీసుకొని వచ్చారని వీటికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారికే టెండర్లు దక్కాలని స్పష్టమైన విధానం ఉండేదని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ వారు కాకుండా ఢిల్లీ హర్యానా ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లకు దాసోహం అయ్యేలా అప్పగిస్తున్నారని విమర్శించారు. టెండర్ల గోల్మాల్పై బహిరంగంగా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అమరవీరుల స్థూపం వద్ద గాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కానీ బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న అవినీతి జరగలేదని నమ్మకం ఉంటే దీనికి సంబంధించిన అన్ని రకాల ఫైళ్లను లావాదేవీల వివరాలను బహిర్గతపరచాలని ముఖ్యంగా టెండర్లు దక్కించుకున్న వారితో చేసుకున్న అగ్రిమెంట్ వివరాలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. జీవో 17పై అవగాహన లేని అజారుద్దీన్ పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో మాట్లాడిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తీవ్రస్వరంతో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న స్కామ్లు అవినీతి ఆరోపణలను వెలుగులోకి తెస్తుంటే సహనం కోల్పోయి సభ్య సమాజం సిగ్గుపడేలా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. గుండు చేయించుకున్న వారంతా మతి లేని వారైతే వివిధ పుణ్యక్షేత్రాలకు వెళ్లి తలనీలాలు ఇచ్చే వారంతా కూడా మతి తక్కువ వార అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకులనే కాకుండా తన మంత్రివర్గంలో ఉన్న మంత్రులను సైతం అవహేళన చేసేలా మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మాటలను చూసి తెలంగాణ ప్రజలు సిగ్గుపడుతున్నారని అన్నారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకత ఉన్నట్లయితే వెంటనే అన్ని ఫైలను బహిర్గత పరిచాలని డిమాండ్ చేశారు. పాలమూరు బిడ్డ అంటూ ప్రచారం చేసుకునే రేవంత్ రెడ్డి ఈ రెండున్నర ఏళ్ల కాలంలో పాలమూరు జిల్లాకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదని, తాను ప్రాతినిధ్యం వహించే కొడంగల్ ప్రాంతానికి సాగునీరు అందించే కొడంగల్ నారాయణపేట ప్రాజెక్టును 4000 కోట్లతో చేపడుతున్నట్లు ప్రకటించి మేఘా కృష్ణారెడ్డికి, మంత్రివర్గ సహచరుడైన పొంగులేటి కి పనులు అప్పగించారని కానీ ఇట్టి నిధులను ఫ్యూచర్ లేని ఫ్యూచర్ సిటీ పేరుతో అడ్డుగోలుగా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల సొమ్మును గోనె సంచులలో ఢిల్లీకి తరలిస్తున్నారని ఆరోపించారు. అడ్డగోలు వసూళ్లకు పాల్పడకుండా తెలంగాణ ధనాన్ని దోచుకోవాలని ఆలోచన ఉంటే బడ్జెట్లోనే రేవంత్ బడ్జెట్ అంటూ కేటాయింపులు చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణ ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకుందామంటే తాము సహించేది లేదని అక్రమాలను వెలుగులోకి తెస్తామని ప్రభుత్వం చేసే స్కాములు అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రజలను చైతన్యపరిచి వారితో కలిసి ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. బండి సంజయ్ రేవంత్ రెడ్డి మధ్య రహస్య బంధాలు ఉన్నాయని అందుకే బండి సంజయ్ కొడుకు పై కేసు నమోదు అయితే తొమ్మిది రోజులపాటు అరెస్టు చేయకుండా కాపాడారని ఆరోపించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ప్రారంభమైన వన మహోత్సవం కార్యక్రమం...

**మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల. ..**



**మహబూబాబాద్ జూన్ 18(స్కైన్యూస్ )** జిల్లా కేంద్రంలోని జామండ్లపల్లిలో గురువారం వన మహోత్సవం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్, డిఎఫ్ఓ విశాల్ బత్తుల, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు మొక్కలు నాటి నీరు పోశారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన మొక్కల లక్ష్యాలను చేరుకోవాలని పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు, జిల్లాలో శాఖల వారీగా వన మహోత్సవం లక్ష్యాలు వ్యవసాయ 1లక్ష, 60 వేల మొక్కలు, బీసీ వెల్ఫేర్ 5వేలు, పంచాయతీరాజ్ 30 వేలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ 31 లక్ష 40 వేలు , ఎక్సైజ్ 60 వేలు, ఫారెస్ట్ 4. లక్షల 50 వేలు, మెడికల్ అండ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ 5 వేలు, హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ 1 లక్ష 30 వేలు, పరిశ్రమల శాఖ 7 వేలు, ఇంటర్ కాలేజ్ ఎడ్యుకేషన్ 3 వేలు, ఇరిగేషన్ 11 వేలు, మైనారిటీ వెల్ఫేర్ 5 వేలు, మున్సిపల్ అథారిటీస్ 2. లక్షల 50 వేలు, పోలీస్ 60 వేలు, రోడ్లు భవనాల శాఖ 10 వేలు, పాఠశాల విద్యాశాఖ 15 వేలు, గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ 10 వేలు, మొత్తం 43 లక్షల 51 వేల మొక్కల లక్ష్యం పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు,నాటిన మొక్కల పెంపకం సంరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ట్రీ గార్డ్, రక్షణ ఏర్పాట్లు చేయాలని, సమయానికి నీరు అందించాలని, ఎవెన్యూ ప్లాంటేషన్, మంకీ ఫుడ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి పండ్ల మొక్కలను నాటాలని, ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో డిమాండ్కు అనుగుణంగా మొక్కలను పెంపకం చేపట్టి వెంటనే అందించాలని, సూచించారు.ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ఫారెస్ట్ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా హార్టికల్చర్ అధికారి జినుగు మరియాన్న, ఫారెస్ట్ రేంజర్ అధికారి సురేష్, స్థానిక కౌన్సిలర్లు రజిత, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ...






**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్)** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం లోని లింగారెడ్డి గూడా గ్రామ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు సుమారు 50 మంది విద్యార్థులకు ప్రభుత్వం అందించిన నోటు పుస్తకాలను గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, పాఠశాల సిబ్బంది పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చదువే విద్యార్థులకు అసలైన ఆస్తి అని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ విద్యాసంస్థలకు తీసిపోని విధంగా నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలి

**హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం**

**ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ**




**నాగర్ కర్నూల్ జూన్ 18 (స్కైన్యూస్)** కార్మిక లోకాన్ని నిర్వీర్యం చేసి హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరులను నిరసిస్తూ కార్మిక లోకం ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ కోరారు గురువారం జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను ఎత్తివేసి తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాలను లేబర్ కోడులను తీసుకువచ్చి హక్కులను హరించేందుకు కుట్రలు చేసిందని మండిపడ్డారు. 1925లో ఏర్పడిన ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలతో కార్మికులకు మరిన్ని హక్కులను సాధించిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్మికులను వీధిపాలు చేస్తూ బడా పారిశ్రామికవేత్తలకు ఊడిగం చేస్తున్నాయని మండిపడ్డారు సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ ఏఐటీయూసీ కార్యవర్గ సభ్యులు రామయ్య వెంకట స్వామి శ్రీనివాసులు రవీందర్ కృష్ణ సువర్ణ శ్రీను బండి లక్ష్మీపతి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం..

**వ్యతిరేకంగా పనిచేస్తే చర్యలు తప్పవు**

**ప్రజల గుండెల్లో బిఆర్ఎస్**

**నాగర్ కర్నూల్ జూన్ 18( స్కై న్యూస్)** పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో వెన్నుపోటు పొడిచి పార్టీని వీడిన వారిని సహించేది లేదని పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తలు కాపాడుకుంటామని గ్రూపులు కట్టి వ్యతిరేకంగా పనిచేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు పార్టీలోకి వచ్చి అన్ని పదవులు అనుభవించి అధికారం పోయిన తర్వాత పార్టీని వీడిన వారు ద్రోహులేనని అన్నారు. కష్టకాలంలో అండగా ఉండి రాబోయే రోజులలో పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తలు కాపాడుకోవడం తమ బాధ్యత అని అన్నారు. గృహ నిర్మాణానికి పునాది ఎంత ముఖ్యమో పార్టీ పటిష్టతకు కార్యకర్తలు అంతే ముఖ్యమని ఇంతకుముందు ఒక లెక్క ఇప్పటినుండి మరో లెక్క అంటూ కార్యకర్తలను





ఉత్తేజపరిచారు. తాను రాజకీయాలలోకి వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు గెలుపొందడం జరిగిందని ఈ సందర్భంలోనే ద్రోహులను గుర్తించకపోవడం తమ తప్పుగా భావిస్తున్నట్లు అసలు కార్యకర్తలు ఎవరో ప్రస్తుతం గుర్తించడం జరిగిందని అన్నారు. పార్టీలో కష్టపడే వారికి పదవులు దక్కుతాయని సాధారణ కార్యకర్త నుండి నాయకుడి వరకు సముచితస్థానం కల్పించే బాధ్యతను తీసుకుంటానన్నారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్ నువ్వు మరోసారి ముఖ్యమంత్రి చేసుకునే వరకు కష్టపడాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పార్టీపై విమర్శలు చేయడం దారుణమని పార్టీ ఎమ్మెల్యేను కొలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసిఆర్ దమ్మును సోనియాగాంధీని అడుగుతే తెలుస్తుందని సూచించారు. హైడ్రాతో పేదల ఇండ్లను కూల్చడం కాదు పేదలను ఆర్థిక ప్రయోజకులు కూడా చేర్చేందుకు పనిచేయాలని ప్రజాపాలనలో జూలైలో నిలబడి అవస్థలు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మెట్టు శ్రీనివాస్ నియోజకవర్గ సభ్యత్వ ఇంచార్జి జహంగీర్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## షాద్‌నగర్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా వారోత్సవాల బైక్ ర్యాలీ




**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా షాద్‌నగర్‌లో పతంజలి యోగా శిక్షణ కేంద్రాల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు పట్టణంలోని ప్రధాన యోగా కేంద్రం నుంచి ప్రారంభమైన ర్యాలీ ముఖ్య కూడళ్లు, ప్రధాన వీధుల గుండా సాగింది ర్యాలీలో పాల్గొన్న యోగా సాధకులు, యువత "ప్రతి ఒక్కరూ యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి", "యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం" అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో యోగా పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పతంజలి యోగా శిక్షణ కేంద్రాల వ్యవస్థాపక అధ్యక్షుడు పి. శశిధర్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో అవసరమని అన్నారు ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు జూన్ 21న నిర్వహించనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ వేడుకల్లో ప్రజలు, యువత, మహిళలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పతంజలి యోగా కేంద్రం నిర్వాహకులు, యోగా సాధకులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తలకొండపల్లిలో ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాల ప్రారంభం...







**రంగారెడ్డి జిల్లా జోన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో మాజీ జడ్పీటీసీ, మిషన్ భగీరథ మాజీ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఏర్పాటు చేసిన ఉప్పల బాలికల ఆశ్రమ పాఠశాలను మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, శేషారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికి ఇటువంటి విద్యాసంస్థలు ఎంతో దోహదపడతాయని అన్నారు విద్యా, సామాజిక రంగాల్లో ఉప్పల వెంకటేష్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా ఉప్పల వెంకటేష్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్‌ల సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం



**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్)** రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు మంత్రి పొన్నం ప్రభాకర్ను మర్యాదపూర్వకంగా కలిసి ఉప సర్పంచ్‌ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌ల చెక్ పవర్‌పై వస్తున్న వదంతులను ప్రభుత్వం అధికారికంగా ఖండించాలని, ఉప సర్పంచ్‌లకు నెలకు రూ.5,000, వార్డు సభ్యులకు రూ.3,000 గౌరవ వేతనం మంజూరు చేయాలని కోరారు అలాగే గ్రామాల్లో ఏర్పాటు చేసే శిలాఫలకాలపై ఉప సర్పంచ్‌ల పేర్లు కూడా పొందుపరిచేలా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు వారి వినతులపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత మంత్రులు మరియు అధికారుల దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి తగిన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ఫోరం ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరం సభ్యులు మట్ట శ్రీనివాస్ గౌడ్, మామిడి కవిత, కటకం స్వప్న, ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, మలకయ్యగారి గోవర్ధన్ రెడ్డి, లక్కిరెడ్డి కరుణాకర్ రెడ్డి, జె. లక్షపతి నాయక్, యారం రామ్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య





**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు పామెన గ్రామంలో ఎం. రాజేందర్, బి. మణెమ్మలు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లను చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ భద్రత కల్పిస్తున్నామని పేర్కొన్నారు అనంతరం నూతన గృహ యజమానులు రాజేందర్, మణెమ్మలను శాలువాతో సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కేశంపేటలో అగ్రి డ్రోన్స్ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి....







**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల కేంద్రంలో కిట్టు యాదవ్ ఏర్పాటు చేసిన అగ్రి డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీస్ షాప్‌ను ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను రైతులకు చేరువ చేయడం అభినందనీయమని అన్నారు అగ్రి డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందులను తక్కువ సమయంలో సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని, దీంతో సమయం, శ్రమ, ఖర్చు తగ్గుతాయని పేర్కొన్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరిగి మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు రైతులకు ఉపయోగపడే ఇలాంటి సేవలను అందుబాటులోకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు ఈ సందర్భంగా షాప్ యజమాని కిట్టు యాదవ్‌ను అభినందించిన ఎమ్మెల్సీ, వ్యవసాయ ఆధునీకరణకు ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు కార్యక్రమంలో పలువురు సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉమ్మెంత్యాలలో మైసమ్మ తల్లి ప్రతిష్టోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం ఉమ్మెంత్యాల గ్రామంలో నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టోత్సవ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన ఆయన, గ్రామ ప్రజలను ఆత్మీయంగా పలకరించి గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, ప్రతిష్టోత్సవ కార్యక్రమ నిర్వహణకు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పరిరక్షణకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ



సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నదీ జలాల వాటాపై నిర్లక్ష్యం వీడాలి...

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ జూన్ 18 (స్కై న్యూస్)** కృష్ణ గోదావరి నది జలాల వాటా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిర్లక్ష్యం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాలు తెలంగాణ నీటి వాటాను వినియోగించుకుంటున్నాయని బహిరంగంగా అన్యాయం జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు గురువారం జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం సాగు నీటిని రైతులకు అందించేందుకు కృష్ణ గోదావరి జలాలను తరలించుకుపోతున్న ఇక్కడి మంత్రులు ఎమ్మెల్యేలు స్పందించడం లేదని విరుచుకుపడ్డారు చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి అప్పనంగా ఈ ప్రాంత నేటి వాటాను



ఆంధ్రప్రదేశ్కు అప్పగించారని ఆరోపించారు కృష్ణ గోదావరి జిల్లాల నీటి వినియోగంలో ప్రభుత్వానికి స్పష్టత లేదని అక్రమంగా నీటిని తరలిస్తున్న ఎందుకు అడ్డుకోలేకపోతున్నారని నిలదీశారు. తుంగభద్ర పై అక్రమంగా ప్రాజెక్టులు నిర్మించి శ్రీశైలం జలాశయానికి వచ్చే నీటిని అడ్డుకుంటున్నారని విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుగా నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తూ సాగునీటిని విడుదల చేసుకుంటున్నారని మండిపడ్డారు కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తిచేస్తూ అక్కడి ప్రాజెక్టులను అడ్డుకోవడం జరిగిందని గుర్తు చేశారు ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టుపై ఆధారపడి నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నిప్రయోజనంగా మారే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను 90 శాతం పూర్తి చేసిన తమ ప్రభుత్వం 27 వేల ఎకరాల భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలలో మూడు ఎకరాల భూసేకరణ కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు తాము ప్రాజెక్టుల బాట పట్టేందుకు సిద్ధమైన తరుణంలో ముఖ్యమంత్రి జిల్లాలో సుడిగాలి పర్యటన చేసిన ఇలాంటి ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు

## భాష్యం స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**రంగారెడ్డి జిల్లా జూన్ 18 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలం లాల్‌పహాడ్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన భాష్యం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా స్కూల్‌ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు విద్యాసంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు విద్యా రంగ అభివృద్ధికి భాష్యం స్కూల్ తన వంతు సేవలు అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ




మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ నటరాజన్, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, మాజీ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాణయ్యతో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

శుక్రవారం 19 జూన్ 2026

## చైతన్యపురిలో పోలీస్ అభ్యర్థుల మహా ధర్నా

**హైదరాబాద్ :** పోలీస్ నియామకాల్లో వయోపరిమితి పెంపుతో పాటు పెండింగ్లో ఉన్న నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పోలీస్ అభ్యర్థుల జేఏసీ ఆధ్వర్యంలో చైతన్యపురిలో మహా ధర్నా నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో పోలీస్ అభ్యర్థులు ఈ కార్యక్రమానికి హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, 19/20 పే స్కేల్ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు 36 సంవత్సరాలు, ఎస్ఐ పోస్టులకు 38 సంవత్సరాల వయోపరిమితి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.

## అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ ఉక్కుపాదం..!

**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో సాగిన ఇసుక దందా బట్టబయలు**

**వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలో అక్రమ ఇసుక మాఫియాపై మైనింగ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ కొరడా ఝుళిపించింది. ఇందిరమ్మ ఇండ్లు, నేషనల్ హైవే పనుల పేరుతో అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాపై మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించి మొత్తం 15 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుంది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీజీ డి.ఎస్. చౌహన్, హైదరాబాద్ రూరల్ ఎస్పీ అశోక్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు యాలాల, తాండూర్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను గుర్తించి అడ్డుకున్నారు. విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్న విషయం తెలుసుకున్న డ్రైవర్లు, కూలీలు ట్రాక్టర్లను అక్కడికక్కడే వదిలేసి పరారయ్యారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో 9 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసిన అధికారులు, మిగిలిన వాహనాల యజమానులు, నిర్వాహకుల వివరాలను సేకరిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, నేషనల్ హైవే పనుల పేరుతో కొందరు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారని అధికారులు గుర్తించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. తాండూర్, యాలాల మండలాల్లో గత కొంతకాలంగా విస్తృతంగా కొనసాగుతున్న ఇసుక దందాపై విజిలెన్స్ శాఖ చేపట్టిన ఈ సడెన్ ఆపరేషన్తో ఇసుక మాఫియాలో కలకలం రేగింది. భవిష్యత్తులో కూడా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే

**గుడిసెలు వేసుకున్న పేదలకు వెంటనే పట్టాలు ఇవ్వాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**హనుమకొండ :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేకపోతే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగి ప్రభుత్వంపై తిరుగుబాటు అనివార్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. హనుమకొండ జిల్లా గుండ్లసింగారం భూపోరాట కేంద్రంలో నిర్మించిన "సురవరం సుధాకర్ రెడ్డి నగర్" సిపిఐ కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ భూములపై గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు జీవో 58 ప్రకారం పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేదలకు ఇప్పటికీ సొంత ఇల్లు లేదని, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా పేదల జీవన పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రాంతాల్లో భూపోరాటాలు నిర్వహించి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలందరికీ ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది కమ్యూనిస్టు పార్టీలేనని, పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలు అమలు చేస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లే తెలంగాణ విముక్తి సాధ్యమైందని, ప్రజా హక్కుల పరిరక్షణలో కమ్యూనిస్టుల పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గుండ్లసింగారం కాలనీవాసులు ఎంతో దీక్ష, పట్టుదలతో కాలనీ నిర్మించుకుని ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కాలనీలో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్ల పట్టాలు వచ్చేలా అధికారులతో, స్థానిక ఎమ్మెల్యేతో, అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుతానని హామీ ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, గుడిసెవాసుల హక్కుల సాధన కోసం సిపిఐ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. కాలనీలో విద్యుత్, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు అదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, హనుమకొండ మండల కార్యదర్శి ఎన్.ఏ. స్టాలిన్, జిల్లా నాయకులు, కాలనీ ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, వందలాది మంది కాలనీవాసులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసన సభా పతి..రైతుల మీద కేసులు పెట్టి జైలుకు పంపుతారా?

డాక్టర్ మెతుకు ఆనంద్

**వికారాబాద్ :** అమ్మ పెట్టదు అడుక్కోనివ్వదు అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. హామీలను నెరవేర్చకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. మర్పల్లి మండలం, తుమ్మలపల్లి గ్రామంలో అభివృద్ధిని అడ్డుకుంటున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రోడ్డు పక్కన గ్రామంలో గుంతలు ప్రభుత్వం పూల్చడం లేదు, ప్రజలు శ్రమదానం చేసి పూడ్చుకుంటామంటే కేసులు పెడతామంటుండ్రని అన్నారు. రైతులు పొలాలకు కంతతోవను సాఫ్ చేసుకుంటే వాళ్లను జైలుకు పంపిస్తాం అంటుండు. యధా రాజా తథా ప్రజా అన్నట్టు.. రైతుల విషయంలో రేవంత్ రెడ్డి గారు ఏది చేస్తుందో స్పీకర్ గారు దాన్ని ఆచరిస్తున్నారు. తుమ్మలపల్లి లో బిఆర్ఎస్ సర్పంచి ఉన్నాడని కక్షగట్టి ఈ విధంగా చేస్తున్నారని ఆరోపించారు.

## పెళ్లిళ్ల సీజన్ స్టార్ట్.... వేలాది కళ్యాణాలు...

**హైదరాబాద్ :** అధిక జ్యేష్ఠ మాసం కారణంగా నిలిచిపోయిన శుభకార్యాలకు బ్రేక్ పడింది. నిజ జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి తిథి ప్రారంభం కావడంతో, జులై 12వ తేదీ వరకు వరుసగా అత్యంత బలమైన సుముహూర్తాలు ఉన్నాయని ప్రముఖ వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఈ సుదీర్ఘ విరామం తర్వాత వస్తున్న ముహూర్తాలు కావడంతో ప్రతీ రోజూ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ముహూర్తాల సీజన్ జూన్ నెల రెండో సగం నుంచి ప్రారంభమై, జులై రెండో వారం వరకు నాన్-స్టాప్గా సాగనుంది. వేద పండితుల పంచాంగ గణనం ప్రకారం జూన్ నెలలో అత్యధికంగా ముహూర్తాలు అందుబాటులో ఉన్నాయి. జూన్ 16, 17, 19, 20, 21, 22, 24, 25, 26, 27, 28 తేదీల్లో వరుసగా కల్యాణ ఘడియలు ఉన్నాయి. అలాగే జులై నెల ప్రారంభంలోనూ మంచి రోజులు కుదిరాయి. జులై 1, 6, 7, 9, 10, 11 తేదీల్లో వివాహాలు నిశ్చయించుకోవడానికి, లగ్న పత్రికలు రాసుకోవడానికి అత్యంత అనుకూలమైన రోజులుగా పండితులు నిర్ణయించారు.కేవలం పెళ్లిళ్లే కాదు.. గృహప్రవేశాలు, శంకుస్థాపనలకూ ఇదే మంచి సమయంఈ ముహూర్తాల సీజన్ కేవలం వివాహాలకే పరిమితం కావడం లేదు. కొత్త ఇళ్లలోకి అడుగుపెట్టేందుకు చూస్తున్న వారికి నూతన గృహ ప్రవేశాలు చేయడానికి, కొత్త వ్యాపారాలు లేదా నూతన కట్టడాలకు శంకుస్థాపనలు నిర్వహించడానికి ఈ కాలం అత్యంత శ్రేష్ఠమైనదిగా భావిస్తున్నారు. అంతేకాకుండా, పలు ప్రాంతాల్లోని ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు, ప్రతిష్ఠాత్మక ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ఇదే కాలంలో భారీ ఎత్తున చేపట్టేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. దీంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక, మంగళకర వాతావరణం నెలకొంది.వరుస ముహూర్తాల నేపథ్యంలో మార్కెట్లలో వ్యాపారాలు ఒక్కసారిగా జోరందుకున్నాయి.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలి...

**కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి**

**పాలిటెక్నిక్ విద్యార్థులకు కలెక్టర్ దిశా నిర్దేశం**

**జోగులాంబ గద్వాల, జూన్ 18(స్కై న్యూస్):**ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం గద్వాల మండలం గోనుపాడు గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి, తరగతి గదుల్లో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు తీసుకున్న వివిధ కోర్సులు, వారి భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగారు. వివిధ ల్యాబ్ లను సందర్శించి విద్యార్థులకు అర్థమయ్యేలా శిక్షణ ఇవ్వాలని, అవసరమైన సెమినార్లు నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించాలని అక్కడి అధ్యాపకులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాలలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, కంప్యూటర్ సైన్స్ కోర్సులు ఉండగా ఈ సంవత్సరం నూతనంగా సైబర్ ఫిజికల్ సిస్టం సెక్యూరిటీ కోర్స్ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పాలిసెట్ కౌన్సిలింగ్ సందర్భంగా ఇప్పటికే వివిధ కోర్సుల్లో చేరిన



విద్యార్థులు కొత్త కోర్సులోకి మారేందుకు అవకాశం ఉందన్నారు. ఇటీవల పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులకు కూడా ఈ కళాశాలలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్స్ ద్వారా అవకాశం ఉంటుందన్నారు. వడ్డేపల్లి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్స్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కోర్సులో 60 సీట్లు ఉంటాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడి కళాశాలలో చేరిన విద్యార్థులు గద్వాలలోని పలు వసతి గృహాల్లో ఉన్నందున వారు కళాశాలకు వెళ్లి వచ్చేందుకు ఇబ్బంది లేకుండా బస్సులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమీపంలోని గద్వాల మండలానికి చెందిన కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. కొత్త విద్యార్థుల అడ్మిషన్స్ గురించి అడిగి, నిబంధనల ప్రకారం విద్యార్థులను చేర్చుకోవాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు రోజులవుతున్న విద్యార్థులు పూర్తిస్థాయిలో విద్యాలయానికి రాకపోవడమేమిటిని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులలో విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. మెనూ ప్రకారం భోజనం వండించాలని అక్కడి ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం కస్తూర్బా విద్యాలయ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో డీఈవో విజయలక్ష్మి, సెక్టోరియల్ అధికారి జ్యోతి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్, కస్తూర్బా విద్యాలయ ప్రత్యేక అధికారిని గోపీలత, తదితరులున్నారు.

# డీజేల జోరు పట్టించుకునేవారు....?

**-ఇండ్ల మధ్యనే పాఠశాల.**

**-సాయంత్రం అయితే చాలు కూతలు, పేడ బొబ్బలు.**

**-జిల్లా విద్యాధికారి కి ఫిర్యాదు.**

**జోగులాంబ గద్వాల, జూన్ 18(స్కై న్యూస్:**జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని వేణు కాలనీలో ఉన్న బెటర్ లైఫ్ పాఠశాల లో డీజేలు రోజురోజుకు మితిమీరి పోతున్నారనీ జిల్లా విద్యాశాఖ అధికారిని జయలక్ష్మికి ఫిర్యాదు చేసినట్లు వకీలు డాక్టర్ ఎక్బాల్ పాషా తెలిపారు. వేణుగోపాల్ కాలనీలో ఉన్న బెటర్ లైఫ్ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతులు ఎలా వచ్చాయో తెలీదనీ,కాలనీలో ప్రభుత్వపాఠశాల ఉండగా, అదికూడా అతి సమీపంలో ఉండికూడా ఎన్ ఓ సీ విద్యాశాఖ అధికారులు ఎలా ఇచ్చారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.ప్రైమరి సెక్షన్స్ నడిపే పాఠశాల అయితే మా నివాసాలకు అత్యంత సమీపంలో ఉన్నదనీ,ఈ పాఠశాలలో నిత్యం డీజే స్థాయి సౌండ్స్ తో ప్రోగ్రామ్స్ చేస్తుంటారనీ,గత సంవత్సరం చాలా న్యూసెన్స్ భరించామనీ,మళ్ళీ విద్యా సంవత్సరం మొదలయిందనీ, డీ జే సౌండ్స్ దుష్ట సాంప్రదాయం అని,నివాస గృహాల మధ్య ప్రశాంతతను భగ్నం చేసే చర్యలు ఆపాలని, గత వేసవి సెలవుల్లో సాయంకాలాలు పాఠ శాల ఆవరణలో ఎవరో మహిళలు పోగై పెడబొబ్బలు, అరుపులు చేస్తూ ఏవో జై జై మత నినాదలు హోరెత్తిస్తున్నారనీ, పాఠశాల ప్రారంభ దినమైన రోజు సాయంకాలం నుండి ఈ లొల్లి కొనసాగిందనీ, ఇవి ఏమిటీ.. ఎవరి అనుమతులతో ఎవరు నిర్వహిస్తున్నారో విచారించి తగు చర్యలు తీసుకోవాలనీ, కాలనీలో వృద్ధులు,చిన్నపిల్లలు అనారోగ్య



తో బాధపడుతున్న వారు డీజే సౌండ్ల మోత ఎన్ని రోజులు భరించాలని డీజే సౌండ్ లను తొలగించి మా కాలనీవాసుల ప్రాణాలను కాపాడాలనీ విద్యా శాఖాధికారిణిని కోరినట్లు ఎక్బాల్ పాషా తెలిపారు.

## తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి

# విజయవంతంగా శస్త్రచికిత్స..

**మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యంత అరుదైన అత్యవసర శస్త్రచికిత్స**

**నల్గొండ :** మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన అత్యవసర శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి తీవ్రమైన పేగు చీలిక, సెప్సిస్, బహుళ అవయవ సమస్యలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న 55 ఏళ్ల రోగి ప్రాణాలను కాపాడారు. నల్గొండ జిల్లా చిట్యాలకు చెందిన వుయ్యాల నర్సింహ అనే రోగి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు దిగువ భాగ నొప్పి,వణుకులతో కూడిన జ్వరం, ఆకలి లేకపోవడం,మల విసర్జన కాకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నాడు. ఇతర ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ అప్పెండిక్స్ శస్త్రచికిత్స అనంతరం పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. సమగ్ర వైద్య పరీక్షలు, స్కానింగ్, ల్యాబ్ పరిశోధనల అనంతరం రోగికి సెప్సిస్ విత్ మీణా, సీకల్ పర్ఫొరేషన్ (పేగు చీలిక), అప్పెండిక్యులర్ అబ్సెస్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉండటంతో వెంటనే అత్యవసర శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు.

**అత్యంత అరుదైన అత్యాధునిక అత్యవసర శస్త్రచికిత్స**

డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ఆధ్వర్యంలో రోగికి క్రింది అత్యవసర శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు:

ఎమర్జెన్సీ ఎక్స్ప్లోరేటరీ లాపరోటమీ ం రైట్ హెమికోలెక్టమీ ం ఐలియోట్రాన్స్వర్స్ సైడ్-టు-సైడ్ అనాస్టమోసిస్

ఈ శస్త్రచికిత్సను 05--04--2026న జనరల్ అనస్థీషియా కింద విజయవంతంగా నిర్వహించారు.

**శస్త్రచికిత్సలో గుర్తించిన అంశాలు:**

సీకమ్ భాగంలో పేగు చీలిక

సుమారు 150 మిల్లీలీటర్ల పుళ్లతో కూడిన ఇన్ఫెక్షన్ ద్రవం

సీకమ్, అసెండింగ్ కోలన్, ట్రాన్స్వర్స్ కోలన్ ప్రాంతాల్లో బహుళ గాయాలు

శస్త్రచికిత్స అనంతరం రోగికి ఐసీయూలో మల్టీడిసిప్లినరీ క్రిటికల్ కేర్ బృందం పర్యవేక్షణలో చికిత్స అందించారు.

హిస్టోపథాలజీ పరీక్షల్లో వెల్లడైన అంశాలు

బయాప్సీ మరియు హిస్టోపథాలజీ పరీక్షల్లో:

తీవ్రమైన ట్రాన్స్మ్యూరల్ నెక్రోసిస్, నెక్రో-ఇన్ఫ్లమేటరీ ఎక్సుడేట్

పర్ఫొరేషన్ పెరిటోనిటిస్

అమిబిక్ కొలైటిస్కు సంబంధించిన లక్షణాలు క్యాన్సర్ లక్షణాలు లేని రియాక్టివ్ లింఫ్ నోడ్స్ గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. సమయానికి వ్యాధిని గుర్తించడం, అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించడం వల్లే రోగి ప్రాణాలకాపాడగలిగామని వైద్యులు వెల్లడించారు.

**శస్త్రచికిత్స అనంతర చికిత్స**



**శస్త్రచికిత్స అనంతరం రోగికి:** ఇంటెన్సివ్ క్రిటికల్ కేర్ పర్యవేక్షణ ఐవి ద్రవాలు, బ్రాడ్-స్పెక్ట్రమ్ యాంటీబయాటిక్స్ డయాబెటిస్ నియంత్రణ, ఇన్సులిన్ థెరపీ,రక్తపోటు నియంత్రణ,పోషకాహార మరియు సహాయక చికిత్స,అందించగా రోగి క్రమంగా కోలుకుని స్థిర స్థితికి చేరుకున్నాడు., రోగి రేడియేషన్ మరియు కీమోథెరపీని విజయవంతంగా పూర్తిచేశారు., తీవ్రమైన రేడియేషన్ సంబంధిత దుష్ప్రభావాలు కనిపించలేదు. చికిత్స మొత్తం సమయంలో రోగి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా కొనసాగింది. తదుపరి వజైనల్ బ్రాకీథెరపీ (ఎడీ) ఫాలోఅప్ సూచనలతో డిశ్చార్జ్ చేశారు.

**విజయవంతమైన ఫలితాలు**

అత్యంత ప్రమాదకర అత్యవసర శస్త్రచికిత్స అనంతరం రోగి విజయవంతంగా కోలుకున్నాడు

తీవ్రమైన కడుపు ఇన్ఫెక్షన్, సెప్సిస్ను అదుపులోకి తీసుకువచ్చారు

రోగి హీమోడైనమిక్ పరిస్థితి స్థిరపడింది

క్లినికల్ మెరుగుదల అనంతరం ఐసీయూ నుండి గదికి తరలించారు

పేగుల పనితీరు క్రమంగా సాధారణ స్థితికి వచ్చింది

పోస్ట్-ఆపరేటివ్ ప్రధాన సమస్యలు ఏవీ తలెత్తలేదు

డయాబెటిస్, రక్తపోటును సమర్థవంతంగా నియంత్రించారు

ఫాలోఅప్ సూచనలతో రోగిని స్థిర స్థితిలో డిశ్చార్జ్ చేశారు

**వైద్యుల అభిప్రాయాలు:**"సెప్సిస్తో కూడిన సీకల్ పర్ఫొరేషన్ అనేది ప్రాణాపాయ అత్యవసర పరిస్థితి. చికిత్స ఆలస్యం అయితే బహుళ అవయవ వైఫల్యానికి దారి తీస్తుంది. ఈ కేసులో తక్షణ శస్త్రచికిత్స, దూకుడైన పోస్ట్-ఆపరేటివ్ చికిత్స వల్ల రోగిని విజయవంతంగా కాపాడగలిగాం."

**- డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, యశోదా హాస్పిటల్స్, మలక్పేట్.**

"రోగి సెప్సిస్, మెటబాలిక్ సమస్యలతో అత్యంత విషమ పరిస్థితిలో చేరాడు.నిరంతర ఐసీయూ పర్యవేక్షణ, సమన్వయ క్రిటికల్ కేర్ చికిత్స రోగిని స్థిరపరచడంలో కీలక పాత్ర పోషించాయి."

**-డా. కలాధర్ ఎస్, సీనియర్ కన్సల్టెంట్ ఓ హెచ్వోడీ క్రిటికల్ కేర్ మెడిసిన్, యశోదా హాస్పిటల్స్, మలక్పేట్**

"రోగికి డయాబెటిస్, హైబీపీ వంటి సమస్యలు ఉండటంతో చికిత్స మరింత క్లిష్టమైంది. మల్టీడిసిప్లినరీ వైద్య నిర్వహణ, నిరంతర పర్యవేక్షణతో రోగి ఆరోగ్యంగా కోలుకున్నాడు."

**- డా. గుత్తా శశిధర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్, యశోదా హాస్పిటల్స్, మలక్పేట్.**

ఈ కేసు ప్రాధాన్యత **ఈ కేసు ప్రాధాన్యత :** రోగి సెప్సిస్, పేగు చీలికతో ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రికి చేరడం చికిత్స ఆలస్యమైతే బహుళ అవయవ వైఫల్యం, మరణం సంభవించే అవకాశం ఉండటం క్లిష్టమైన అత్యవసర గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించడం సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, నెఫ్రాలజీ విభాగాల సమన్వయం కీలక పాత్ర పోషించడం హిస్టోపథాలజీ పరీక్షల్లో అరుదైన అమిబిక్ కొలైటిస్ సంబంధిత పేగు చీలిక లక్షణాలు బయటపడటం సమయానికి ఐసీయూ నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణతో రోగి ప్రాణాలను కాపాడగలగడం అత్యాధునిక అత్యవసర జీర్ణాశయ శస్త్రచికిత్స సదుపాయాల ప్రాముఖ్యతను ఈ కేసు చాటిచెప్పడం మలక్ పేట్, యశోదా ఆసుపత్రి యాజమాన్యం స్పందన ఈ విజయవంతమైన చికిత్స మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక జీర్ణాశయ శస్త్రచికిత్స నైపుణ్యం, అత్యవసర క్రిటికల్ కేర్ సేవలు, సమన్వయ వైద్య విధానానికి నిదర్శనమని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ తెలంగాణలో అత్యాధునిక గ్యాస్ట్రోఇంటెస్టినల్ శస్త్రచికిత్సలు, ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్,మినిమల్లి ఇన్వేసివ్ ప్రొసీజర్లలో యశోదా ఆసుపత్రి అగ్రగామిగా నిలుస్తోందని తెలిపారు. అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, వరల్డ్ క్లాస్ ఐసీయూ సదుపాయాలు, 24 గంటల అత్యవసర వైద్య సేవలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం సహకారంతో ప్రాణాపాయ పరిస్థితులను కూడా వేగంగా, సమర్థవంతంగా ఎదుర్కొంటున్నామని తెలిపారు. క్లిష్టమైన కేసులను విజయవంతంగా నిర్వహించడం ద్వారా రోగి-కేంద్రిత వైద్య సేవలు, అత్యాధునిక సాంకేతికత, మానవీయ వైద్య సంరక్షణ అందించడంలో యశోదా ఆసుపత్రులు తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నాయని వారు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378

# గుంటూరు మిర్చికి చైనా షాక్

**గుంటూరు, జూన్ 18:**మనదేశంలో మిరప ఎక్కువగా పండించే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో ఉంటాయి. ఇక్కడ పండే మిరపకు అంతర్జాతీయంగా డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా టమాటా మిర్చి.. తేజ రకం మిర్చికి ఈ రెండు రాష్ట్రాలు పెట్టింది పేరు. అందువల్లే చైనా వ్యాపారులు మన తెలుగు రాష్ట్రాలలో పండిన మిరపకాయలను ఎక్కువగా కొనుగోలు చేస్తూ ఉంటారు. ఎండు మిరపకాయల నుంచి కారం మాత్రమే కాకుండా.. కృత్రిమ రంగులలో ఉపయోగించే రసాయనాలను తయారు చేస్తూ ఉంటారు. ఈ రసాయనాలకు చైనాలో విపరీతమైన డిమాండ్ ఉంటుంది.సాధారణంగా మిర్చిలో రైతులు ఎక్కువగా క్రిమిసంహారకాలు వాడుతుంటారు. మిరప అనేది అత్యంత సున్నితమైన పంట. ఎక్కువ దిగుబడి సాధించడానికి రైతులు విపరీతంగా క్రిమిసంహారకాలు వాడుతూ ఉంటారు. గతంలో క్రిమిసంహారకాల వాడకం ఒక స్థాయి వరకు ఉండేది. కొంతకాలంగా మిరప మీద తెగుళ్లు విపరీతంగా దాడి చేస్తున్న నేపథ్యంలో దిగుబడి పూర్తిగా తగ్గిపోతుంది. అందువల్ల రైతులు క్రిమిసంహారకాలను ఎక్కువగా వాడాల్సి వస్తోంది. దేశీయంగా పెద్దగా ఇబ్బందులు లేకపోయినప్పటికీ.. ఎగుమతి అయ్యే మిరప విషయంలోనే కష్టాలు ఎదురవుతున్నాయి.మన దగ్గర పండిన మిర్చి ఎక్కువగా చైనా దేశానికి ఎగుమతి అవుతూ ఉంటుంది.



అయితే ఇటీవల కాలంలో రెండు కంటైనర్ల మిర్చి మన దేశానికి చైనా తిరిగి పంపింది. దీనికి ప్రధాన కారణం క్రిమిసంహారకాలు అధికంగా ఉండటమే. ఈ స్థాయిలో క్రిమి సంహారకాలు వాడిన మిరపని పంపిస్తే తీసుకునేది లేదని చైనా స్పష్టం చేసింది. దీంతో మిరప వ్యాపారులు ఆందోళన చెపుతున్నారు. మిరపలో క్రిమిసంహారకాల వాడకాన్ని తగ్గించే విధంగా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని.. రైతులు సహజ సిద్ధమైన పద్ధతుల్లో మిరపని పండించే విధంగా చూడాలని వ్యాపారుడు కోరారు. పదేపదే పురుగుమందుల అవశేషాల ఉల్లంఘన జరుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో భారత మార్కెట్ విలువ పడిపోతుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చైనాకు ఎగుమతి అవుతున్న మిరపలో మెతా మెడోఫాస్.. మోనోక్రోటఫాస్.. ప్రొఫెనోపాస్.. ట్రయాజో పాస్.. ఇతియాన్.. క్లోరోపైరీఫాస్.. పిఫ్రోనిల్ వంటి ఆందోళన కలిగించే క్రిమిసంహారకాలు ఉన్నాయని ఆంధ్ర ప్రదేశ్ మిరప వ్యాపారుల సంఘం అధ్యక్షుడు వెలగపూడి సాంబశివరావు.. ప్రధాన కార్యదర్శి తోట రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. చైనా ప్రధానంగా ఈ క్రిమిసంహారకాలను చూపించి ఎగుమతులను తీసుకోవడం లేదని వారు పేర్కొన్నారు.. అంతేకాదు ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని.. రైతులకు మేలైన విత్తనాలు.. పంట దిగుబడిలో తీసుకోవాల్సిన సూచనలు.. తెగుళ్ల బారిన పడకుండా మేలైన దిగుబడి అందించే వంగడాలను రూపొందించాల్సిన అవసరం ఉందని వారు చెబుతున్నారు.రైతులకు పురుగుమందులు అమ్మే డీలర్ల మీద కఠినమైన పర్యవేక్షణ కొనసాగించాలని ప్రభుత్వానికి సూచించారు.. గుంటూరు.. పల్నాడు.. ప్రకాశం.. కర్నూలు.. నంద్యాల.. తెలంగాణ.. కర్ణాటక వంటి రాష్ట్రాలలో మిరప పండించే రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉందని మిరప వ్యాపారులు చెబుతున్నారు. సక్రమంగా ఎగుమతులు చేయని పక్షంలో దేశీయంగా రేటు పడిపోతుందని.. అది రైతులకే నష్టం చేకూరుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

# వివాదాల సర్...

**విజయవాడ, జూన్ 18:**తెలుగు రాష్ట్రాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర ప్రక్షాళన చేస్తోంది. ఈనెల 15 నుంచి ఇంటింటా సర్వే ప్రారంభం అయింది. అయితే తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు భారత రాష్ట్ర సమితిలో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది . ఓట్ల తొలగింపు కోసం అధికారపక్షాలు అక్రమాలకు పాల్పడుతున్నాయంటూ ఆరోపణలు చేయడం మొదలుపెట్టారు. అయితే గతంలో ఆ రెండు పార్టీలు అధికారంలో ఉండేవి. అందుకే అంతలా కంగారు పడుతున్నాయి అనేది బహిరంగ రహస్యం. ఎందుకంటే ప్రతి గ్రామంలోనూ తమకు అనుకూలమైన ఓట్లు జాబితాలో ఉంచి.. తమకు ప్రతికూలమైన ఓట్లను తొలగించారు. అటువంటి ఓట్లు ఇప్పుడు తొలగిస్తారు అన్న భయం ఆ రెండు పార్టీలకు వెంటాడుతోంది. ఆ కారణంగానే ఆ రెండు పార్టీలు ఇప్పుడు గగ్గోలు పెడుతున్నాయి.ఈనెల 15 నుంచి ఇంటింటికి వెళ్తున్న బూత్ లెవెల్ అధికారులు సమగ్ర సర్వే చేపడుతున్నారు. అత్యంత పారదర్శకంగా, డిజిటల్ టెక్నాలజీ ఆధారంగా సాగుతోంది ఈ ప్రక్రియ. అర్హత ఉన్న ఈ ఓటరును కూడా తొలగించరు. కేవలం చనిపోయిన వారు, ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓటు ఉంటే అటువంటి వారిని తొలగిస్తున్నారు. డబుల్ ఎంట్రీలు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను మాత్రమే నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత తొలగిస్తారు. ఇది సాధారణ, చట్టబద్ధమైన ప్రక్రియ కూడా. అయితే గతంలో బెంగాల్లో మమతా బెనర్జీ నానా హడావిడి చేశారు. ఈశాన్య రాష్ట్రాల్లో బంగ్లాదేశ్ చొరబాటుదారులు, అక్రమ ఓటరు గుర్తింపు పొందిన వారు లేనిపోని హడావిడి చేశారు. అయితే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఆ పరిస్థితి లేదు. అటువంటి చొరబాటుదారులకు ఛాన్స్ లేదు. అయితే గతంలో చాలా రకాల విన్యాసాలు చేశాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు భారత రాష్ట్ర సమితి. అందుకే ఇప్పుడు కంగారు పడిపోతున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికారం చేపట్టాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, భారత రాష్ట్ర సమితి. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను అడ్డం పెట్టుకుని వేలాదిగా దొంగ ఓట్లు చేర్పించారన్న విమర్శలు ఉన్నాయి.

## ఉత్తరాంధ్ర టూ ప్రకాశం..

# విచిత్రమైన సైలెన్స్!



**ఒంగోలు, జూన్ 18:**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, ఓడిపోయిన సీనియర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ల విచిత్రమైన మౌన వ్రతం ఇప్పుడు అటు పార్టీ కేడర్‌లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ పెద్ద చర్చకు దారితీసింది. సాధారణంగా ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ప్రజా సమస్యలపై పోరాడుతూ లైమ్‌లైట్‌లో ఉండేందుకు నేతలు ప్రయత్నిస్తుంటారు. కానీ, వైసీపీకి చెందిన అత్యధిక శాతం మంది మాజీ ప్రజాప్రతినిధులు ప్రస్తుతం ఇటు అసెంబ్లీ వ్యవహారాలకు, అటు మీడియా ప్రెస్ మీట్లకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. కనీసం సొంత నియోజకవర్గాల్లో కేసులు, వేధింపులు ఎదుర్కొంటున్న కిందిస్థాయి కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకోవడం లేదా బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు షిఫ్ట్ అయిపోయారు. రెండేళ్లవుతున్నా మెరుపు తీగల్లా వచ్చి పోతున్నారు.ముఖ్యంగా ఉత్తరాంధ్ర , ప్రకాశం జిల్లాల పరిధిలోని కొందరు బడా మాజీ ఎమ్మెల్యేల ప్రవర్తన ఈ అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. గత ప్రభుత్వంలో మంత్రులుగా, జిల్లాలు ఏలిన కీలక నేతలుగా వెలిగిన వారు సైతం ఇప్పుడు నియోజకవర్గాల్లో గడప దాటడం లేదు. ప్రకాశం జిల్లాకు చెందిన ఒక సీనియర్ మాజీ కాకతాళీయంగా తన వ్యాపారాలన్నీ బెంగళూరుకు మార్చేసుకుని అక్కడే సెటిల్ అవ్వగా.. ఉత్తరాంధ్రకు చెందిన మరో ఇద్దరు కీలక నేతలు కనీసం స్థానిక పార్టీ ఆఫీసు వైపు కూడా చూడటం లేదు. ఐదేళ్ల పాటు హడావుడి చేసిన ఈ లీడర్లు హఠాత్తుగా ఇంతలా సైలెంట్ అయిపోవడం వెనుక కేవలం భయం మాత్రమే లేదు.. అంతకుమించిన పొలిటికల్ ప్లాన్ ఉందనే చర్చ నడుస్తోంది.పొలిటికల్ సర్కిల్స్ లో వినిపిస్తున్న అంతర్గత సమాచారం ప్రకారం.. ఈ మౌనం వెనుక అసలు కారణం కూటమి పార్టీల్లోకి జంప్ అయ్యేందుకు నడుస్తున్న గ్రౌండ్ వర్క్. గత హయాంలో తాము చేసిన కొన్ని వివాదాస్పద నిర్ణయాలు, ఆర్థిక లావాదేవీలపై ప్రస్తుత ప్రభుత్వం విచారణలు జరుపుతుండటంతో.. లీగల్ చిక్కుల నుండి ఎలాగైనా బయటపడాలని వీరు భావిస్తున్నారు. అందుకే, జగన్ రెడ్డి ఇచ్చే పిలుపులకు గానీ, తాడేపల్లి నుంచి వచ్చే ఆదేశాలకు గానీ స్పందించకుండా.. తాము వైకాపాకు దూరంగా ఉంటున్నామనే సంకేతాలను కూటమి పెద్దలకు పంపిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే లేదా సరైన రాజకీయ ముహూర్తం చూసుకుని అధికార పక్షంలో చేరిపోయేందుకు లోపాయికారీగా రాయబారాలు నడుపుతున్నట్లు తెలుస్తోందినాయకులు ఇలా బెంగళూరు రిసార్టులకో, విదేశీ పర్యటనలకో పరిమితమై 'సేఫ్ గేమ్' ఆడుతుండటంతో.. గ్రామాల్లోని వైకాపా సాధారణ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి లీడర్లు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. స్థానిక లొల్లీలు ఎదురైనప్పుడు కనీసం ఫోన్ చేసి ధైర్యం చెప్పే నాథుడే కరువవ్వడంతో.. కేడర్ అంతా ఒక్కొక్కరుగా కూటమి పార్టీల వైపు వెళ్లడమో లేదా రాజకీయాలకు దూరంగా ఉండటమో చేస్తున్నారు. లీడర్లేమో అటు అధినేత జగన్‌కు సమాధానం చెప్పలేక, ఇటు కేసులు భరించలేక కూటమి కండువా కప్పుకోవడానికి రూట్ క్లియర్ చేసుకుంటుంటే.. తమను నమ్ముకున్నందుకు పొలిటికల్ స్క్రీన్ పై తాము ఒంటరి వాళ్లమయ్యామని కిందిస్థాయి కార్యకర్తలు లోలోపల మథనపడుతున్నారు.

# ఏపీలో ఆపరేషన్ ఆకర్ష్...

**విజయవాడ, జూన్ 18:**ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలన మార్పులకు తెరలేవబోతోంది. ఎన్నికల్లో ఘనవిజయం సాధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఒక వ్యూహం ప్రకారం వాయిదా వేస్తూ వచ్చిన రాజకీయ చేరికల ప్రక్రియకు ఇప్పుడు గేట్లు ఎత్తడానికి ముహూర్తం ఖరారైనట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు కూటమి బాట పట్టడానికి సిద్ధంగా ఉన్న తరుణంలో.. ఈ చేరికలను క్రమబద్ధీకరించడానికి కూటమి పార్టీలు ప్రత్యేక వ్యవస్థలను సిద్ధం చేసుకోవడం హాట్ టాపిక్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విచ్చలవిడిగా చేరికలను ప్రోత్సహించకుండా ఒక పద్ధతి ప్రకారం ఆలస్యం చేస్తూ వస్తున్నారు. ఎన్నికల ముగిసిన వెంటనే కొంతమందికి మాత్రమే ఎంట్రీ ఇచ్చినప్పటికీ, ఆ తర్వాత చేరికలకు బ్రేకులు వేశారు. దీని వెనుక ప్రభుత్వ స్థిరత్వం, సొంత పార్టీల క్యాడర్‌లో అసంతృప్తి రాకుండా చూసుకోవాలనే చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల సుదీర్ఘ వ్యూహం ఉంది. అయితే, ప్రస్తుతం వైసిపిలో యాక్టివ్ గా లేని, ఇప్పటికే ఆ పార్టీకి రాజీనామా చేసి గోడ మీద పిల్లిలా ఉన్న సీనియర్ల సంఖ్య పెరిగిపోవడంతో, వారిని ఎక్కువ కాలం వెయిటింగ్‌లో ఉంచడం కంటే పార్టీల్లోకి ఆహ్వానించడమే శ్రేయస్కరమనే భావనకు కూటమి నేతలు వచ్చారు.చేరికలు ఒకరి పార్టీలోకి మరొకరు దూకడం వల్ల కూటమిలో అంతర్గత కలహాలు రాకుండా ఉండేందుకు ప్రత్యేక ఫిల్టరింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇతర పార్టీల నుంచి వచ్చే నేతల స్క్రీనింగ్ కోసం, చేరికల ప్రక్రియను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక కమిటీని రంగంలోకి దించారు. తెలుగుదేశం పార్టీలో చేరికలను సమీక్షించడానికి, స్థానిక నేతల అభ్యంతరాలను పరిష్కరించడానికి ఎప్పటి నుంచో ఒక ప్రత్యేక విభాగం అంతర్గతంగా పనిచేస్తోంది. టీడీపీ-జనసేన-బీజేపీల మధ్య సీట్ల సర్దుబాటు లేదా క్షేత్రస్థాయి సమన్వయం దెబ్బతినకుండా, ఏ నేత ఏ పార్టీలో చేరితే సామాజికంగా, రాజకీయంగా లబ్ధి చేకూరుతుందో తేల్చేందుకు కూటమి తరపున ఒక కో-ఆర్డినేషన్ కమిటీ తుది నిర్ణయం తీసుకోనుంది.ఇంతకాలం చేరికలపై వెనకడుగు వేయడానికి ప్రధాన కారణం స్థానికంగా ఉన్న లీడర్ల మధ్య టికెట్ల లొల్లి వస్తుందనే భయం. ఒక నియోజకవర్గంలో ఇప్పటికే కూటమి ఎమ్మెల్యే ఉన్నప్పుడు, వైసిపి నుంచి వచ్చే సీనియర్‌కు వచ్చే ఎన్నికల్లో సీటు ఎలా ఇస్తారు? అనే ప్రశ్న తలెత్తింది. అయితే, కేంద్ర ప్రభుత్వం త్వరలోనే డీలిమిటేషన్ ప్రక్రియను చేపట్టడం ఖాయమనే సంకేతాలు స్పష్టంగా రావడం ఇక్కడ గేమ్ ఛేంజర్‌గా మారింది. వచ్చే ఎన్నికల నాటికి ఆంధ్రప్రదేశ్‌లో



అసెంబ్లీ స్థానాల సంఖ్య గణనీయంగా పెరుగుతుందనే భరోసా రావడంతో, కొత్తగా వచ్చే నేతలకు కూడా భవిష్యత్తులో సీట్లు సర్దుబాటు చేయవచ్చనే ధీమాతో కూటమి అగ్రనేతలు గేట్లు ఎత్తడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ విడత చేరికల్లో ఉత్తరాంధ్ర తో పాటు కోస్తా తీరం వెంబడి నెల్లూరు జిల్లా వరకు ఉన్న వైసిపికి చెందిన కనీసం 15 నుండి 20 మంది కీలక నేతలు క్యూ కట్టబోతున్నారు. రాయలసీమలోనూ పట్టున్న కొందరు రెడ్డి సామాజికవర్గ నేతలు కూడా కూటమితో టచ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. వైసిపి అధినాయకత్వం వైఖరిపై నమ్మకం కోల్పోవడం, క్షేత్రస్థాయిలో క్యాడర్ మొత్తం కూటమి వైపు షిఫ్ట్ అయిపోవడంతో, తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి వీరంతా లగేజ్ సర్దుకుంటున్నట్లుగా భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సామాజిక సమీకరణాలు అత్యంత కీలకం. గత ఎన్నికల ఫలితాలు నిరూపించింది ఏంటంటే.. టీడీపీ – జనసేన కలిసి ఉన్నంత కాలం వైసిపి గెలవడం అసాధ్యం. ఇదే విషయాన్ని వైసీపీ నేతలు కూడా చెబుతూ వస్తున్నారు. ఈ కూటమి కనీసం మరో రెండు దశాబ్దాల పాటు బలంగా కొనసాగుతుందనే నమ్మకం రాజకీయ నాయకుల్లో ఏర్పడింది. ఎప్పటికీ అధికారంలోకి రాలేని పార్టీలో ఉండి సమయం, డబ్బు వృధా చేసుకోవడం కంటే, పవర్ సెంటర్‌గా మారిన కూటమిలో భాగమవ్వడమే సరైన మార్గమని వైసిపి నేతలు భావిస్తున్నారు. ఈ చేరికల తుఫాను కేవలం వైసిపిని మరింత బలహీనపరచడానికే కాకుండా.. కూటమిలోని అంతర్గత బలాబలాలను మార్చడానికి కూడా ఉపయోగపడనుంది. పవన్ కల్యాణ్ ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా జనసేన గ్రాఫ్ మరింత పెరిగేలా బలమైన సామాజికవర్గ నేతలను ఆకర్షించే అవకాశం ఉంది, తద్వారా రాబోయే రోజుల్లో టీడీపీకి సమానంగా లేదా బలమైన ప్రత్యామ్నాయంగా జనసేన ఎదిగే వ్యూహం ఇందులో కనిపిస్తోంది. మొత్తానికి, ఏపీలో రాబోయే కొన్ని వారాలు సరికొత్త రాజకీయ వలసలకు వేదిక కానున్నాయి.

జనసేనలో జాయినింగ్ కమిటీ

జనసేన అధినేత పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే పార్టీని సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. తనకు బలమైన నాయకత్వం కావాలని ఆయన భావిస్తున్నారు. జనసేన ఇప్పటి వరకూ కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే బలంగా ఉంది. రాష్ట్రంలో అధిక శాతం జనసేన విస్తరించాలంటే అందుకు సరైన నాయకత్వం అవసరమని భావిస్తున్నారు. అందుకే పవన్ కల్యాణ్ తాజాగా కీలక నిర్ణయం నిర్ణయం తీసుకున్నారు.జనసేనలో చేరికల సమన్వయానికి జాయినింగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. 14 మంది సభ్యులతో 'ఏపీ జనసేన కమిటీ' ఏర్పాటు చేశారు. త్వరలో ఏపీ తరహాలోనే తెలంగాణలో జాయినింగ్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ ప్రకటించారు. అంటే చేరికలకు పవన్ కల్యాణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లే కనిపిస్తుంది.అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సామినేని ఉదయభాను, కిలారు రోశయ్య వంటి వారిని పార్టీలోకి తీసుకున్నారు వారంతా వైసీపీ నుంచి వచ్చిన వారే. నియోజకవర్గాల్లో బలమైన నేతలు. ఇక వైసీపీ నుంచి వచ్చే వారికి కూడా పవన్ కల్యాణ్ ఒకరకంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు కనపడుతుంది. దీంతో రెండు లక్ష్యాలు నెరవేరుతాయని పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. మొదటిది జనసేనకు బలమైన నాయకత్వం ఏర్పాటు కావడం. రెండోది వైసీపీని బలహీనపర్చడం. వైసీపీలో ఉన్న బలమైన నేతలు వస్తామంటే తీసుకునేందుకు పవన్ కల్యాన్ సిద్ధం అని ఈ నిర్ణయం తో స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకూ జనసేనలో చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నా పవన్ కల్యాణ్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారు.ఇందుకోసం పథ్నాలుగు మందితో ప్రత్యేకంగా కమిటీని నియమించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఒక వ్యూహం ప్రకారం ముందుకు వెళుతున్నారని అనిపిస్తుంది. ఎందుకంటే వైసీపీ, టీడీపీ, బీజేపీ ఏ పార్టీ నుంచి వచ్చినా చేర్చుకోవాలంటే ముందు ఈ కమిటీ ఒకే అంటేనే తర్వాత పవన్ కల్యాణ్ అనుమతి కోసం వెళ్లాల్సి ఉంటుంది. కమిటీ అన్ని రకాలుగా పరిశీలించి నేతల చేరికపై పవన్ కల్యాణ్ కు నివేదిక ఇచ్చిన తర్వాత మాత్రమే జనసేన పార్టీ కండువా కప్పుతారు. కోస్తాంధ్రతో పాటు రాయలసీమ నుంచి కూడా జనసేనలో పెద్దయెత్తున నేతలను అంటే నియోజకవర్గ స్థాయిలో బలమైన లీడర్లను చేర్చుకుంటే వచ్చే ఎన్నికల్లో ఎక్కువ స్థానాల్లో పోటీ చేసి బలమైన పార్టీగా అవతరించాలన్న వ్యూహంతోనే చేరికలకు పవన్ ఈ స్ట్రాటజీని అమలు చేస్తునట్లు అనిపిస్తుంది. మరి ఏ పార్టీ నుంచి చేరతారన్నది చూడాల్సిందే.

## అమరావతికి ట్రాఫిక్ ఫ్రీ జర్నీ..

# నాలుగు లైన్లతో కొత్త ఆర్వోబీ..

**విజయవాడ, జూన్ 18:**ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి వెళ్లేవారి కష్టాలు తొలగిపోనున్నాయి. మంగళగిరి నుంచి రాజధాని ప్రాంతానికి వెళ్లే మార్గంలో ఇబ్బందిగా మారిన నిడమర్రు రైల్వే లెవెల్ క్రాసింగ్ సమస్యకు పరిష్కారం లభించింది. నిడమర్రు రైల్వే లెవల్ క్రాసింగ్ దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జికి గ్రీన్‌సిగ్నల్ రాగా.. ఇవాళ కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి నారా లోకేష్‌లు శంకుస్థాపన చేశారు. రూ.142 కోట్లతో ఈ ఆర్వోబీని నిర్మించనున్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించింది.గుంటూరు జిల్లా నిడమర్రు రైల్వే లెవల్ క్రాసింగ్ వల్ల మంగళగిరి నుంచి అమరావతి, తాడికొండ వైపు రాకపోకలు కొనసాగించేవారికి ఇబ్బందులు ఎదురయ్యాయి. వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యేవి. అక్కడ తరచూ గేటు మూయడంతో వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రద్దీ సమయంలో వాహన రాకపోకలు ఆగిపోవడంతో పాటుగా ప్రయాణ సమయం పెరగడం, అత్యవసర సేవలకు అంతరాయం ఎదురైంది. అలాగే మంగళగిరి దగ్గర ఉన్న క్రికెట్ స్టేడియానికి వెళ్లవారికి ఇబ్బందులు తప్పలేదు. ఈ విషయం మంత్రి లోకేష్‌కు తెలియడంతో ఆయన చొరవ తీసుకుని ఆర్వోబీ కోసం రైల్వే అధికారులకు రిక్వెస్ట్ చేయడంతో మంజూరు చేశారు. ఈ ఆర్వోబీ పూర్తయితే అమరావతి, తాడికొండ, మంగళగిరి, నిడమర్రు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయి. మంగళగిరి నుంచి నిడమర్రు, బేతపూడి, నీరుకొండ, కురగల్లు గ్రామాల ప్రజలకు ప్రమాయణ సమయం తగ్గుతుందని చెబుతున్నారు.నిడమర్రు ఆర్వోబీ 10 మీటర్ల ఎత్తు, 767.50 మీటర్లు పొడవు, 28 మీటర్ల వెడల్పుతో నాలుగు లైన్లుగా నిర్మించనున్నారు.

# కేడర్‌ను పట్టించుకోని నేతలు..

**లోకేష్ సీరియస్ వార్నింగ్!**

**గుంటూరు జూన్ 18:**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. కేవలం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పోస్టులు పెట్టినందుకే అర్ధరాత్రి వేళల్లో సీఐడీ, స్థానిక పోలీసులు ఇళ్లపై పడి అరెస్టులు చేసిన సంఘటనలు వందలాదిగా ఉన్నాయి. మరీ దారుణంగా, కేవలం రాజకీయంగా అణచివేయాలనే ఏకైక లక్ష్యంతో సోషల్ మీడియా ఐటీ చట్టాల కింద కాకుండా, జీవితాలను నాశనం చేసేలా గంజాయి రవాణా, రేప్ కేసులు, హత్యాయత్నం వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ అక్రమ కేసులను టీడీపీ కేడర్‌పై అక్రమంగా బనాయించారు. దీంతో ఎంతోమంది యువకులు, పార్టీ సానుభూతిపరులు కోర్టుల చుట్టూ తిరుగుతూ తీవ్ర మానసిక, ఆర్థిక నష్టాన్ని చవిచూశారు.టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమపై ఉన్న అక్రమ కేసులు తక్షణమే రద్దవుతాయని వేలాది మంది కార్యకర్తలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ప్రభుత్వం కూడా ప్రాథమికంగా బాధితుల వివరాలతో కూడిన లిస్టులను సేకరించింది. అయితే, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం పగ్గాలు చేపట్టి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇప్పటికీ అందరిపై కేసులు ఎత్తివేసే ప్రక్రియ పూర్తిస్థాయిలో కొలిక్కి రాలేదు. తాజాగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,



మంత్రి నారా లోకేష్ నియోజకవర్గాల ఇన్‌ఛార్జ్‌లు, ఎమ్మెల్యేలతో జరిపిన అంతర్గత సమీక్షా సమావేశాలలో మాట్లాడిన మాటలను బట్టి క్షేత్రస్థాయిలో కేడర్ ఇప్పటికీ ఈ అక్రమ కేసుల వల్ల ఇబ్బందులు పడుతోందనే చేదు నిజం స్పష్టమయింది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గాల్లో కొంతమంది ఎమ్మెల్యేలు, కీలక నేతలు తమ సొంత పనుల్లో, అధికారిక హోదాల్లో బిజీ అయిపోయి.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తమ కోసం లాఠీ దెబ్బలు తిని, జైలుపాలైన నిఖార్సైన కార్యకర్తలను విస్మరించారనే అసంతృప్తి పార్టీలో వ్యక్తమవుతోంది. ఈ క్షేత్రస్థాయి ఫీడ్‌బ్యాక్‌పై నారా లోకేష్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, వెంటనే వారందరికీ న్యాయ సహాయం అందించి కేసుల నుంచి విముక్తి కల్పించే బాధ్యతను స్థానిక నేతలే తీసుకోవాలని ఆయన గట్టిగా హెచ్చరించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.ఇప్పటికైనా ప్రభుత్వం , టీడీపీ అధిష్టానం కేవలం సాధారణ ఆదేశాలకే పరిమితం కాకుండా, ఒక స్పెషల్ లీగల్ సెల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, కోర్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్త కేసుకు సంబంధించిన డేటాను క్రోడీకరించి, చట్టపరమైన లూప్‌హోల్స్‌ను తొలగిస్తూ హోంశాఖ ద్వారా జీవోలు జారీ చేసి కేసులను మాఫీ చేయించాలి. ఐదేళ్లపాటు సర్వస్వం కోల్పోయి పోరాడిన కేడర్‌తో నిరంతరం టచ్‌లో ఉంటూ, వారిపై ఉన్న అక్రమ కేసుల మరకలను త్వరితగతిన తుడిచివేసినప్పుడే.. భవిష్యత్తులో పార్టీ కోసం పని చేసే కార్యకర్తల్లో నమ్మకం, ధైర్యం నిలుస్తాయి.

## బిజినెస్

### భారత ఆర్థికవ్యవస్థ సంతృప్తికరంగానే ఉంది.. అయితే.. : నిర్మలా సీతారామన్



భారత ఆర్థికవ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టంచేశారు. ఇవాళ జరిగిన 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026' లో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. 'మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి' అని అన్నారు. కేవలం ఆర్థికవృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదని, వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరని ఆమె పేర్కొన్నారు. అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని అన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్రమంత్రి కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు.

### భారత్‌లో మరో టెస్లా కారు.. డెలివరీ షురూ!

టెస్లా భారతదేశంలో లాంచ్ చేసిన మోడల్ వైఎల్ డెలివరీలు ప్రారంభమయ్యాయి. 6-సీటర్ ఎలక్ట్రిక్ ూఖఎ రూపంలో లాంచ్ అయిన ఈ కారు ప్రారంభ ధర రూ.61.99 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఇది సాధారణ మోడల్ కంటే కూడా విశాలమైన క్యాబిన్ పొందుతుంది. ఇది 2o2o2 సీట్ల అమరికలో ఉంటుంది. మోడల్ ూలో 16-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, రెండవ వరుసలోని ప్రయాణీకుల కోసం 8-అంగుళాల టచ్‌స్క్రీన్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ కారులో హీటెడ్ అండ్ వెంటిలేటెడ్ ఫ్రంట్, 2వ వరుస సీట్లు, హీటెడ్ స్టీరింగ్ వీల్, 19-స్పీకర్ సౌండ్ సిస్టమ్ కూడా ఉన్నాయి. మోడల్ ూ డ్యూయల్-మోటార్ ఆల్ వీల్ డ్రైవ్ కాన్ఫిగరేషన్‌లో అందుబాటులో ఉంది. ఇది 5.0 సెకన్లలో 0-100 కి.మీ/గం వేగాన్ని అందుకుంటుందని. ఇది ఒక ఫుల్ ఛార్జితో 681 కి.మీ రేంజ్ అందిస్తుందని టెస్లా పేర్కొంది. ఇది 250 ఎఔ ఫాస్ట్ ఛార్జర్ ద్వారా 15 నిమిషాల్లో 288 కి.మీ వరకు ప్రయాణించగల ఛార్జింగ్ పొందగలరు.

# ఇరాన్‌తో అమెరికా శాంతి ఒప్పందం.. భారీగా లాభపడ్డ భారత స్టాక్ మార్కెట్లు..

భారతీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిశాయి. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం మార్కెట్లకు భారీ బలాన్నిచ్చింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 736 పాయింట్లు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 231 పాయింట్లు లాభపడింది. సెన్సెక్స్ ఉదయం 76,725.27 పాయింట్లవద్ద లాభాల్లోనే ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 76,821.07 గరిష్టాన్ని తాకింది. ఒక దశలో దాదాపు 1200 పాయింట్ల వరకు లాభపడింది. కానీ, చివరలో అమ్మకాల ఒత్తిడి కారణంగా లాభాలు తగ్గాయి. చివరకు సెన్సెక్స్ 736.38 పాయింట్లు లాభపడి, 76,264.33 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా లాభాల బాటలోనే నడిచింది. నిఫ్టీ 231 పాయింట్లు లాభపడి 23,853.90 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ఎటర్నల్, ట్రెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభాలు పొందగా, ఐసీఐసీఐ, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, హిందుస్తాన్ యునీలీవర్, సన్ ఫార్మా షేర్లు నష్టాలు చవిచూశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ షేర్లు లాభాలు పొందగా, స్మాల్ క్యాప్ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. అంతర్జాతీయంగ చమురు ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. సోమవారం బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర అంతర్జాతీయంగా 82 డాలర్ల వద్ద కొనసాగింది. అలాగే ఔన్స్ బంగారం ధర 4338



డాలర్లుగా ఉంది. హోర్ముజ్ జలసంధిని తెరుస్తామని ట్రంప్ ప్రకటించడం, ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పదం కుదరడం మారట?్కట్‌కు లాభాలు తెచ్చిపెట్టింది. దీంతో రూపాయి కూడా స్వల్పంగా బలపడింది. సోమవారం డాలర్‌తో రూపాయి విలువ 94.71 వద్ద కొనసాగింది.

# బలపడ్డ రూపాయి

అంతర్జాతీయంగా చోటుచేసుకున్న కీలక పరిణామాల ప్రభావంతో నేడు ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా డాలర్ తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ బలపడింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో ముడి చమురు ధరలు పతనం కావడంతో రూపాయి ఏకంగా 58 పైసలు లాభపడింది. ఇంటర్ బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో 94.70 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన రూపాయి.. ఆ తర్వాత మరింత పుంజుకుని 94.60 వద్ద స్థిరపడింది. గత సెషన్‌లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 95.18 వద్ద ముగిసింది. అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతూ శాంతి ఒప్పందం కుదిరిందని, దీనిలో భాగంగా వ్యూహాత్మక హర్మ్యూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం ఈ సానుకూల పరిణామాలకు ప్రధాన కారణమైంది. 'ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ శుభాకాంక్షలు' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ఈ వారంలో స్విట్జర్లాండ్‌లో అధికారికంగా సంతకాలు జరగవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రపంచంలోని ఐదో వంతు ముడి చమురు రవాణా జరిగే ఈ కీలకమైన జలమార్గం తిరిగి తెరుచుకోనుండటంతో సరఫరాపై ఆందోళనలు తొలగిపోయాయి. ఈ ప్రకటనతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర దాదాపు 5 శాతం పడిపోయి 83 డాలర్లకు చేరగా.. యూఎస్ డబ్ల్యూటీఐ కూడా 5 శాతానికిపైగా తగ్గి 80 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ముడి చమురు ధరలు తగ్గడం భారత్‌కు పెద్ద ఊరటనిచ్చే అంశమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటైన భారతదేశానికి ధరలు తగ్గడంవల్ల దిగుమతి బిల్లు గణనీయంగా తగ్గుతుంది. ఇది దేశ కరెంట్



అకౌంట్ లోటుపై ఒత్తిడిని తగ్గించి, ఆర్థికవ్యవస్థకు మేలు చేస్తుంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా డాలర్ బలహీనపడటం, యూఎస్ ట్రెజరీ ఈల్డ్స్ తగ్గడం, ఆసియా మార్కెట్లలో సానుకూల వాతావరణం వంటివి కూడా రూపాయి బలోపేతానికి దోహదపడ్డాయి.

# ఫిఫా వరల్డ్‌కప్‌లో కొత్త ఒరవడి.. క్రికెట్ 'స్నికో మీటర్' పనికొచ్చిందిలా..!

ఆద్యంతం ఉత్కంఠగా సాగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ అభిమానులను అలరిస్తోంది. ఈసారి సాకర్ పండుగ ప్రత్యేకత ఏంటంటే.. మునుపెన్నడూ లేని విధంగా గోల్ నిర్ధరణ కోసం క్రికెట్ పరిజ్ఞానం ఉపయోగించారు. క్రికెట్‌లో చాలా సాధారణంగా కనిపించే స్నికో మీటర్ వాడకం అందరిలోనూ ఆసక్తి రేపింది. స్వీడన్, ట్యునీషియా మ్యాచ్‌లో స్నికో మీటర్ ఆధారంగా గోల్ వేసింది ఎవరు? అనేది నిర్ణయించారు. గ్రూప్ ఎఫ్‌లోని స్వీడన్ తొలి మ్యాచ్‌లో అదరగొట్టింది. ట్యునీషియాపై 5-1తో జయభేరి మోగించి ముందంజ వేసింది. అయితే.. మ్యాచ్‌లో నాలుగో గోల్ నిర్ధరణపై ఉత్కంఠ నెలకొనగా రిఫరీలు క్రికెట్ పరిజ్ఞానాన్ని ఆశ్రయించారు. క్రికెట్‌లో బ్యాట్‌కు బంతి తగిలిందా? లేదా? అనేది తెలుసుకోవడం కోసం ఉపయోగించే ఈ సాంకేతికతను గోల్ నిర్ధరణకు వాడారు. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మాట్టియాస్ స్వాన్‌బెర్గ్ 18 సెకన్లలోనే గోల్ కొట్టగానే స్వీడన్ ఆటగాళ్లు సంబురాల్లో మునిగిపోయారు. అయితే.. అసిస్టెంట్ రిఫరీ మాత్రం కార్డు చూపిస్తూ గోల్ కాదని చెప్పాడు. దాంతో, స్వీడన్ ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అసంతృప్తి వ్యక్తం చేశారు. అలెగ్జాండర్ ఇజాక్ కాలు సైతం తగిలినట్టు అనిపించడంతో గోల్ కొట్టింది ఎవరు? అనేది



తేల్చడం కోసం రిఫరీలు స్నికో మీటర్ సాయం తీసుకున్నారు. స్నికోలో ఇజాక్ కాలు దాటిన తర్వాత స్పైక్ కనిపించింది. సో.. ఆ గోల్ కొట్టింది స్వాన్‌బెర్గ్ అని తేలింది.

### క్రికెట్‌లో అతడొక జెంటిల్మన్.. యువతకు స్ఫూర్తి..!

అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కేన్ విలియమ్సన్ పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 16 ఏళ్ల కెరీర్లో ఎన్నో ఘనతలు సాధించిన కేన్ మామ ఆటకు తాను ఫిదా అయ్యానని సచిన్ పేర్కొన్నాడు. సోమవారం ఎక్స్ వేదికగా విలియమ్సన్ క్రికెట్ నైపుణ్యాన్ని, ప్రశాంతమైన అతడి వ్యక్తిత్వాన్ని మాస్టర్ బ్లాస్టర్ కొనియాడాడు.

న్యూజిలాండ్ క్రికెట్‌లో దిగ్గజంగా పేరొందిన మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఉన్నట్టుండి వీడ్కోలుతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. మరో రెండు మూడేళ్లు ఆడగల సత్తా ఉన్నప్పటికీ రిటైర్మెంట్ కబురు వినిపించి మరొకరికి అవకాశమిచ్చాడు. ఇంగ్లండ్ సిరీస్ మధ్యలోనే అల్విదా చెప్పేసిన విలియమ్సన్‌పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 'నేను క్రికెట్ ఆడే రోజుల నుంచి చూసిన వాళ్లలో సాంకేతికంగా ఉన్నతమైన అద్భుతమైన బ్యాటర్ విలియమ్సన్. క్రీజులో బ్యాలన్స్, టైమింగ్, అన్నింటికంటే ముఖ్యంగా అతడి ప్రశాంతత వంటివి అతడిని ప్రపంచ క్రికెట్‌లో నిలకడైన ఆటగాడిగా గుర్తింపునిచ్చాయి. అతడొక జెంటిల్మన్. యువతరానికి అతడు స్ఫూర్తి. అతడు అనూహ్యంగా వీడ్కోలు పలకడం కొంతమంది బౌలర్లకు పెద్ద ఊరట. అతడి తదుపరి ప్రయాణంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నా' అని సచిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.



టెస్టు ఛాంపియన్ ఫ్యాబ్ -4లో తన జోరు చూపించిన విలియమ్సన్.. విరాట్ కోహ్లీ, జో రూట్, స్టీవ్ స్మిత్‌లతో పోటీగా క్రేజ్ సంపాదించుకున్నాడు. 2021లో న్యూజిలాండ్‌ను ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిపాడు. అంతేనా.. 2019లో బ్లాక్ క్యాప్స్‌ను వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ చేర్చిన విలియమ్సన్.. అంపైర్ నిర్ణయంతో కప్ చేజారినా కోట్లాది మంది మనసులు గెలుచుకున్నాడు. నిరుడు నవంబర్‌లో అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన కేన్ మామ.. ఇప్పుడు తనకెంతో ఇష్టమైన టెస్టు, వన్డే ఫార్మాట్ల నుంచి కూడా వైదొలిగాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## స్పోర్ట్స్

### బడిసె వీరుడు వచ్చేస్తున్నాడు.. దోహా డైమండ్ లీగ్‌తో బరిలోకి..!



ఏడాది కాలంగా పలు పోటీలకు దూరమైన నీరజ్ చోప్రా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నాడు. వెన్ను గాయం నుంచి కోలుకుని ఫిటెనెస్ సాధించిన చోప్రా.. కామన్‌వెల్త్ క్రీడలకు ముందే ఈటెను విసరనున్నాడు. జూన్ 19 నుంచి మొదలయ్యే దోహా డైమండ్ లీగ్‌లో భారత స్టార్ పోటీ పడనున్నాడు. ఈ టోర్నీలో మెరిసి కామన్‌వెల్త్ క్రీడల్లో పతకం పట్టేయాలని చోప్రా భావిస్తున్నాడు. భారత అథ్లెటిక్స్‌లో కొత్త చరిత్ర లిఖించిన నీరజ్ చోప్రా త్వరలోనే పునరాగమనం చేయనున్నాడు. చివరగా నిరుడు జపాన్‌లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో పోటీపడిన చోప్రా.. దోహా డైమండ్ లీగ్‌లో ఆడనున్నాడు. స్విట్జర్లాండ్‌లో కోలుకుని, ఫిట్‌నెస్ మెరుగుపరచుకున్న జావెలిన్ త్రోయర్.. దేశం గర్వపడేలా చేయాలని ఉవ్విళ్లూరుతున్నాడు. మొన్నటివరకూ చోప్రా రీ ఎంట్రీపై నెలకొన్న సందేహాలు పటాపంచలవ్వగా.. ప్రత్యర్థుల్లో కంగారు మొదలైంది. ఎందుకంటే నిరుడు ఇదే టోర్నీలో 90 మీటర్ల దూరం ఈటెను విసిరిన చోప్రా.. వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిస్తే కామెన్‌వెల్త్‌లో పతకం ఖాయమైనట్టే. వరసగా రెండు ఒలింపిక్స్‌లో పసిడి, రజతంతో మెరిసిన నీరజ్ చోప్రా కామన్‌వెల్త్ క్రీడలకు ఎంపికయ్యాడు. దోహా డైమండ్ లీగ్‌కు దూరమైన నీరజ్‌ను భారత అథ్లెటిక్స్ సమాఖ్య(ూూఖీ) ఈ మెగా ఈవెంట్‌కు తీసుకుంది. ప్రస్తుతం వెన్ను గాయం నుంచి కోలుకున్న చోప్రాపై భారీ అంచనాలే ఉన్నాయి. జూలై 23 నుంచి మొదలయ్యే కామన్‌వెల్త్ క్రీడల కోసం ఆదివారం 32 మందితో కూడిన అథ్లెటిక్స్ బృందాన్ని ప్రకటించింది ఏఎఫ్ఐ.



# మూలాలను మరిచిపోను

పబ్బుల్లో, నైట్ పార్టీల్లో ఎంజాయ్ చేయడానికి ఎక్కువగా ఆసక్తి చూపే సెలబ్రిటీలు చాలామంది ఉన్నారు. కానీ మంగళూరు భామ శ్రీనిధి శెట్టి అలాంటి వాటికి పూర్తి వ్యతిరేకం. క్లబ్‌లు, పబ్‌ల కన్నా, దేవాలయాల సందర్శనలోనే ఎక్కువ ఆనందం ఉంటుందని, ఖాళీ టైమ్‌లో ఈషా ఫౌండేషన్‌కి వెళ్లి మెడిటేషన్ చేయడంలో ఉన్నంత ఆనందం మరెక్కడా దొరకదని శ్రీనిధి అంటున్నది. ఇంకా ఆమె మాట్లాడుతూ 'నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో నన్ను పెంచారు. బాగా చదివించారు. యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలో ఎలక్ట్రికల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న నన్ను మోడలింగ్ సినిమాలవైపు తీసుకొచ్చింది. నేను ఈ రోజు ఎంతటి స్టార్‌ని అయినా కావచ్చు. కానీ మూలాలను మాత్రం మరిచిపోను. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సంస్కారాన్ని వదులు కోను' అంటూ చెప్పుకొచ్చింది శ్రీనిధి శెట్టి.



# కన్నీళ్లు పెట్టించే కథ

విజయ్ ఆంటోని, స్వాసిక జంటగా నటిస్తున్న చిత్రం 'వంద దేవుళ్లు'. రైతు నేపథ్య కథాంశమిది. శశి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రామాంజనేయులు జవ్వాజి నిర్మించారు. ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు నిహారిక కొణిదెల, త్రినాథరావు నక్కిన ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. 'బిచ్చగాడు' సినిమాతో దర్శకుడు శశి తనకు కొత్త జీవితాన్నిచ్చాడని, ఆ సినిమా తరహాలోనే 'వందదేవుళ్లు' భావోద్వేగభరితంగా సాగుతుందని, ఈ కథ విని కన్నీళ్లను ఆపుకోలేకపోయానని విజయ్ ఆంటోని అన్నారు. 'బిచ్చగాడు' కంటే గొప్పగా చిత్రాన్ని తీశారని నిహారిక కొణిదెల ప్రశంసించింది. "తల్లీకొడుకుల కథ ఇది. 'బిచ్చగాడు' కథకు పూర్తి భిన్నంగా ఉంటుంది. హృదయాన్ని కదిలించే భావోద్వేగాలుంటాయి. ప్రతీ ఒక్కరికి కనెక్ట్ అవుతుంది' అని దర్శకుడు శశి తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: బాలాజీ శ్రీరామ్, నిర్మాత: రామాంజనేయులు జవ్వాజి, దర్శకత్వం: శశి.

# రవితేజ పాంచ్ పటాకా

హిట్లు, ఫ్లాపుల గురించి పట్టించుకోకుండా వరుసపెట్టి సినిమాలు చేసుకుంటూ వెళ్తుంటారు అగ్ర హీరో రవితేజ. ఈ క్రమంలోనే 'ధమాకా' లాంటి భారీ విజయాలు ఆయన ఖాతాలో పడుతుంటాయి. నిజానికి 'ధమాకా' తర్వాత ఆయనకు సరైన విజయం లేదు. అయినా ఆయన డైరీ మాత్రం ఎప్పుడూ ఫుల్‌గానే ఉంటుంది. ప్రస్తుతం 'ఇరుముడి' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తండ్రీ,కూతుళ్ల అనుబంధమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి శివ నిర్వాణ దర్శకుడు. త్వరలోనే సినిమా విడుదల కానున్నది. దీని తర్వాత దిల్ రాజు సంస్థలో ఓ సినిమా చేయబోతున్నారు రవితేజ. ఓ కొత్త దర్శకుడు ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నాడట. ఇక దర్శకుడు వివేక్ ఆత్రేయ కూడా లైన్లోనే ఉన్నాడు. వీరిద్దరి కాంబినేషన్లో కూడా సినిమా ఉంటుందని తెలుస్తున్నది. ఇక రవితేజ కోసం తమిళ దర్శకుడు హరి ఓ కథ సిద్ధం చేశారట. మాస్ అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తున్నది. దర్శకుడు మారుతీ సైతం ఇటీవలే రవితేజకు ఓ కథ వినిపించారట. మొత్తానికి రవితేజ లైనప్ మాత్రం చాలా స్ట్రాంగ్‌గానే ఉంది. అయితే.. వీటికి చెందిన అధికారిక ప్రకటనలు మాత్రం రావాల్సివుంది.



# 12 ఏండ్ల తర్వాత..

ప్రస్తుతం సినిమాలకంటే రాజకీయపరమైన కారణాలతోనే అగ్ర కథానాయిక త్రిష వార్తల్లో నిలుస్తున్నది. తమిళనాడు సీఎం విజయ్ సన్నిహితురాలిగా చలామణి అవుతూ అక్కడి రాజకీయ వర్గాల్లో కూడా ప్రత్యేకతను చాటుకుంటున్నది. ఇదిలావుండగా త్రిష నటించిన ఓ తమిళ సినిమా 12 ఏండ్ల తర్వాత విడుదలకు సిద్ధమవుతుండటం విశేషం. వివరాల్లోకి వెళితే.. అరవింద్‌స్వామితో త్రిష నటించిన 'శతురంగ వట్టై-2' 2014లో చిత్రీకరణ పూర్తిచేసుకుంది. అయితే ఆర్థిక సమస్యల కారణంగా సినిమా విడుదలకు నోచుకోలేదు. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీకి ఆర్‌వీ నిర్మల్‌కుమార్ దర్శకుడు. హెచ్ వినోద్ కథనందించారు. త్రిష దక్షిణాదిలో అగ్ర కథానాయికగా దూసుపోతున్న రోజుల్లో చేసిన సినిమా కావడంతో ఇప్పటికీ ఆమె అభిమానులు రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారని తెలిసింది. ప్రస్తుతం తమిళనాట త్రిషకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా కమర్షియల్‌గా వర్కవుట్ అవుతుందని నిర్మాతలు ధీమాతో ఉన్నారట. త్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తారని సమాచారం.





# మీ అభిమానం వెలకట్టలేనిది

'మూడేళ్లయింది నేను సినిమాలు చేసి. అయినా మీ నుంచి అదే ప్రేమ. వెలకట్టలేని అభిమానం ఇది. సినిమా చాలా బాగా వచ్చింది. నిర్మాతకు ఎంత స్ట్రెస్ ఉంటుందో ఈ సినిమా ద్వారా తెలిసింది. నిద్రను కూడా దూరం చేసుకొని అంతా ఈ సినిమాకు పనిచేశారు. వారివల్లే ఈ పాత్రను సమర్థవంతంగా పోషించగలిగాను. టెక్నికల్‌గా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్ ఉంటాయి. పాటలు బావుంటాయి. కచ్చితంగా ఈ బంగారం అందరికీ నచ్చుతుంది' అని అగ్ర నటి సమంత అన్నారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ, రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరుతో కలిసి నిర్మించిన యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'మా ఇంటి బంగారం'. నందినీరెడ్డి దర్శకత్వం వహించిన ఈచిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో సమంత మాట్లాడారు. డైరెక్టర్ నందినీరెడ్డి మాట్లాడుతూ 'నా లైఫ్‌లో ఇంతకష్టపడ్డ సినిమా లేదు. టీమ్ వల్లే ఇంత త్వరగా సినిమా చేయగలిగాను. ఈ నెల 19న థియేటర్లలో సమంత విశ్వరూపం చూస్తారు' అని నమ్మకంగా చెప్పారు. ఇంకా సంగీత విధ్వాంసురాలు శోభారాజ్, డి.సురేశ్‌బాబు, రాజ్ నిడుమోరు, డీకే, దేవకట్టా, స్వప్నదత్, వై.రవిశంకర్, శ్రీముఖి, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, శ్రీలక్ష్మిలతోపాటు చిత్రబృందమంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సచివాలయం ముట్టడికి జర్నలిస్టుల యత్నం..

## -అడ్డుకున్న పోలీసులు

## గన్ పార్కు వద్ద అరెస్టులు

**హైదరాబాద్, జూన్ 18:(స్పైన్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వ వివక్ష, నిర్లక్ష్య వైఖరికి నిరసనగా,తమ డిమాండ్ల సాధనకై గురువారం జర్నలిస్టులు "ఛలో హైదరాబాద్"కార్యక్రమం నిర్వహించారు. గన్ పార్క్ నుంచి సచివాలయం ముట్టడికి బయలుదేరిన జర్నలిస్టులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో హైదరాబాద్" పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుంచి తరలివచ్చిన జర్నలిస్టుల గన్ పార్క్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలు పెట్టి నివాళులర్పించారు.అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పన్నెండేళ్ళుగా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు వివక్ష చూపుతున్నారని విమర్శించారు.తెలంగాణ కోసం తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన జర్నలిస్టులను పాలకులు చిన్నచూపు చూడడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మొండి చేయి చూపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. తెలంగాణలో అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ ఇవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇవ్వాలని, గ్రేటర్






హైదరాబాద్ తో సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ఎన్ఐ, పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ తో రెగ్యులారిటీ ఉన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఉచిత విద్యను అందించాలని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రతి జర్నలిస్టుకు ఉచిత బీమా పథకం ఏర్పాటు చేయాలని, 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు పెన్షన్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి బడ్జెట్ లో రూ.100 కోట్లు కేటాయించాలని, జర్నలిస్టుకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన అనేక మంది జర్నలిస్టులు పాల్గొని ప్లకార్డులతో నినదించారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని పంజాగుట్ట పోలీస్ స్టేషన్,ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ లకు తరలించారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం నెరవేర్చకపోతే రాబోయే కాలంలో గత ప్రభుత్వాని పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వానికీ పడుతుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, యాదగిరి, కుడితాడు బాపురావు, తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిర్రా శ్రీనివాస్, దామెర జగదీశ్వర్ గుప్తా, కే. పాండురంగారావు, పద్మనాభరావు, సామ్రాట్ గుప్తా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి కుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, సంతోష్ కుమార్, ఎం.రవికుమార్, సుభాష్, రేగటి వెంకన్న, ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, మహబూబ్ నగర్ జిల్లా కార్యాధ్యక్షుడు గండీటి నర్సింహా, కార్యదర్శి గోపాల్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మధు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, పాలడుగు సురేందర్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దూమర్ల బాస్కర్, రంగారెడ్డి జిల్లా నాయకులు అశోక్ కుమార్ గౌడ్, పర్వతాలు, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ వ్యవస్థతో పిల్లల కలలు నాశనం

భారత విద్యా విధానం పిల్లలపై ఒత్తిడిని పెంచి, వారిని మానసికంగా అణచివేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. ఈ వ్యవస్థ విద్యార్థులను ప్రధానంగా ఇంజనీరింగ్, వైద్యం, సివిల్ సర్వీసెస్ వంటి కొన్ని వృత్తి మార్గాల వైపు మాత్రమే మళ్లిస్తోందన్నారు. ఇతర రంగాల పట్ల ఆసక్తిని నిరుత్సాహపరుస్తోందని, పిల్లల కలలను నాశనం చేస్తుందని అన్నారు. కోచింగ్ కేంద్రాలకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్?లోని కోటాలో నిర్వహించిన 'ఛాత్రోన్ కి గూంజ్' (విద్యార్థుల గళం) మహా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆయన పేపర్ లీక్‌లు, నిరుద్యోగం వంటి వివిధ అంశాలపై విద్యార్థులతో ముఖాముఖి చర్చించారు.

"ఇది రాజకీయ సమావేశం కాదు. ఇది మీ గురించి, ఉజ్వల భవిష్యత్తు కోసం పోరాడుతున్న యువత కోసం జరుగుతున్న సమావేశం. మన దేశంలో పిల్లలను కేవలం ఐదు పనులు మాత్రమే ఎందుకు చేయమని అడుగుతున్నారు? దానికి సమాధానం 'డబ్బు'. ఎందుకంటే ఈ వ్యవస్థ ఆ ఐదు మార్గాల ద్వారానే డబ్బు సంపాదిస్తోంది. భారత విద్యా వ్యవస్థ ఒక దోపిడీ యంత్రం. యువత పెద్ద కలలు కనేలా ప్రోత్సహించే వ్యవస్థ మాకు కావాలి. దేశంలోని యువత తీవ్రమైన వేదన, ఒత్తిడి, అసంతృప్తికి గురవుతున్నారు. ఇది దేశానికి మంచిది కాదు." ఈ క్రమంలోనే చీజుజు, జీజుజు, ఖూజ సివిల్ సర్వీసెస్ పరీక్ష, ూజ, ==దీ వంటి పరీక్షలను రాహుల్ గాంధీ ప్రస్తావించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తామన్న



గ్యారెంటీ లేకపోయినా, లక్షలాది మంది విద్యార్థులు పాఠశాల విద్య, కోచింగ్ సంస్థలు, యూనిఫాంలు హాస్టల్ వసతుల కోసం భారీ మొత్తంలో డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. చాలా తక్కువ సంఖ్యలో ఉండే పోస్టుల కోసం లక్షలాది మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని ఆయన అన్నారు. కేవలం చీజుజు పరీక్షకే దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు హాజరవుతుండగా, లక్ష కంటే తక్కువ మంది మాత్రమే ఎంపికవుతున్నారని, ఇది చాలా కఠినమైన పోటీ అని అన్నారు. ఇటువంటి విధానాలు విద్యా వ్యవస్థను అత్యంత కఠినంగా, చాలా మందికి అవకాశాలు దక్కకుండా చేసేలా మారుస్తున్నాయని అభిప్రాయపడ్డారు.


విద్యా రంగ ఆర్థిక వ్యవస్థ ప్రతి ఏటా కుటుంబాల నుంచి భారీ మొత్తంలో డబ్బును వసూలు చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం ఒక పరీక్ష కోసమే విద్యార్థులు, వారి కుటుంబాలు కలిసి ప్రభుత్వ మొత్తం విద్యా బడ్జెట్‌కు సమానమైన మొత్తాన్ని ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. చీజుజు పరీక్షకు 22 లక్షల మంది విద్యార్థులు హాజరవుతున్నారని, వారు మొత్తం రూ. 1.32 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఇది విద్యా శాఖ బడ్జెట్ కేటాయింపులకు సమానమన్నారు.

"అనే ఐదు ప్రధాన పరీక్షలను విద్యార్థులు తమ కలలుగా భావిస్తారు. ఈ ఐదు పరీక్షల కోసం కుటుంబాలు కలిసి దాదాపు రూ. 3.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఈ మొత్తం విద్య, ఆరోగ్యం, కార్మిక, విజ్ఞాన శాస్త్రం, మహిళా-శిశు అభివృద్ధి వంటి మంత్రిత్వ శాఖలపై ప్రభుత్వం చేసే వ్యయంతో సమానం. ఇంత భారీగా ఖర్చు చేస్తున్నప్పటికీ, చాలా తక్కువ శాతం మంది విద్యార్థులు మాత్రమే స్థిరమైన ఉద్యోగాలను పొందుతున్నారు. మిగిలిన వారు అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. ప్రతి వెయ్యి మంది విద్యార్థుల్లో కొద్దిమందికి మాత్రమే జీతంతో కూడిన ఉద్యోగాలు లభిస్తున్నాయి. మిగిలిన వారు ఇబ్బందులు పడుతున్నారు."

ప్రతి 100 మంది ఇంజనీర్లలో దాదాపు 80 మంది నిరుద్యోగులుగా ఉన్నారని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# భారత్ ఆల్ టైమ్ రికార్డ్

భారత రక్షణ రంగం స్వయం సమృద్ధి దిశగా జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆత్మ నిర్భర్ భారత్ పిలుపుతో దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ రంగ ఉత్పత్తుల విలువ ఏకంగా రూ. 1.78 లక్షల కోట్లకు చేరుకుంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం. అంటే ఆల్ టైమ్ రికార్డుగా చెప్పొచ్చు. ఈ విషయాన్ని భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం అధికారికంగా వెల్లడించారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15.6 శాతం ఎక్కువ. 2020-21 ఆర్థిక సంవత్సరంతో చూస్తే అంటే ఐదేళ్లలో రికార్డు స్థాయిలో 110 శాతం వృద్ధి నమోదు చేసింది. రక్షణ మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం దేశీయంగా తయారీ ఒకప్పటితో పోలిస్తే విపరీతంగా పెరగడం, ప్రైవేట్ రంగం భాగస్వామ్యం మరింత విస్తరించడం, రక్షణ ఎగుమతులు గణనీయంగా పెరగడం ఈ భారీ వృద్ధికి దోహదపడింది. ఇవే ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. భారత రక్షణ రంగం సాధించిన ఘనతపై మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఉత్పత్తి ప్రతి ఏటా సరికొత్త శిఖరాల్ని అధిరోహిస్తుందని వ్యాఖ్యానించారు. '2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత రక్షణ ఉత్పత్తి రూ. 1.78 లక్షల కోట్లకు చేరడం దేశ రక్షణ రంగ బలానికి నిదర్శనం.' అని సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి నిరంతర



విధానపరమైన మద్దతు, కొత్త ఆవిష్కరణలతో రానున్న రోజుల్లో రక్షణ రంగం మరింత వేగంగా దూసుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈసారి రక్షణ ఉత్పత్తిలో ప్రైవేట్ కంపెనీల పాత్ర మరింత పెరిగింది. మొత్తం రక్షణ రంగం ఉత్పత్తుల్లో 76 శాతం ప్రభుత్వ రంగ సంస్థల వాటానే. 24 శాతం వాటా ప్రైవేట్ రంగ కంపెనీలది. ఇక ఇందులో ప్రైవేట్ రంగ ఉత్పత్తి విలువ సుమారు రూ. 42 వేల కోట్లుగా ఉంది. గతేడాది 22 శాతంగా ఉన్న ఈ వాటా ఈసారి 24 శాతానికి చేరింది. దీంతో భారత రక్షణ రంగంలో ప్రైవేట్ కంపెనీల ప్రాధాన్యం పెరుగుతున్నట్లు సూచిస్తోంది.

### రికార్డు స్థాయికి రక్షణ ఎగుమతులు

భారత్ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తితో పాటు ఎగుమతుల్లోనూ సరికొత్త చరిత్ర సృష్టించింది. గత ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఎగుమతులు రూ. 38,424 కోట్లకు చేరి జీవన కాల గరిష్ఠాల్ని నమోదు చేశాయి. భారతదేశంలో తయారైన ఆయుధాలు, రక్షణ పరికరాలు, సాంకేతికతపై విదేశాల నమ్మకం పెరుగుతుందనేందుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

గత కొన్నేళ్లలో చూస్తే 2013-14 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 43,746 కోట్లుగా ఉండగా అక్కడి నుంచి ప్రస్తుతం 4 రెట్లు పెరిగింది. 2020-21 లో రూ. 84,643 కోట్లుగా ఉండగా.. అక్కడితో డబుల్ అయింది. 2024-25 లో రూ. 1.54 లక్షల కోట్లు, 2025-26 లో రూ. 1.78 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది రక్షణ రంగం ఎదుగుదలను సూచిస్తోంది. భారత రక్షణ ఉత్పత్తి పెరగడం వల్ల విదేశీ ఆయుధాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. దేశీయ భద్రత మరింత బలోపేతం అవుతుంది. దేశీయంగా పరిశ్రమలకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఎగుమతులు పెరగడం వల్ల విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. అత్యాధునిక సైనిక సాంకేతికత మన దేశంలోనే అభివృద్ధి చెందుతుంది.

## భారత్‌పై దాడి జరిగితే అండగా ఉంటాం, కానీ



భారత్‌పై దాడి జరిగితే అమెరికా సైనిక సహకారం అందిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక హామీ ఇచ్చారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య అధికారికంగా ఎలాంటి రక్షణ ఒప్పందం లేనప్పటికీ, ట్రంప్ బహిరంగంగా ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. బుధవారం ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఇరు దేశాల రక్షణ సంబంధాలపై మీడియా అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందించారు. "మా మధ్య అధికారిక ఒప్పందాలేవీ లేవు. అయినప్పటికీ, భారత్‌పై దాడి జరిగితే మేము అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నాం" అని స్పష్టం చేశారు. అనంతరం ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ, "ఆయనపై ఎవరైనా దాడి చేస్తే మేము అండగా ఉంటాం. ఒకవేళ కొత్త నాయకుడు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలియదు కానీ, మోదీ నాయకత్వంలో భారత్‌కు మా పూర్తి సహకారం ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. ఉభయ దేశాల మధ్య సంబంధాలు అసాధారణ స్థాయిలో బలపడ్డాయని ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ఒప్పందం కుదరవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపిస్తూ "చర్చల విషయంలో ఆయన చాలా నిక్కచ్చిగా వ్యవహరిస్తారు. అత్యంత కఠినంగా వ్యవహరించే నాయకుల్లో ఆయన ఒకరు" అని కొనియాడారు. ఈ భేటీ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, గత ఏడాది వాషింగ్టన్‌లో జరిగిన సమావేశం తర్వాత ఇరు దేశాల సంబంధాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని అన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం వైట్‌హౌస్‌లో భారత్‌కు అత్యంత సన్నిహిత మిత్రుడు ఉంటాడని ఈ సందర్భంగా ట్రంప్ భరోసా ఇచ్చారు.

## సైబర్ నేరగాళ్లు సమాజానికి పరాన్నజీవులు

సైబర్ నేరగాళ్లు అమాయక ప్రజల సంపదను దోచుకునే 'పరాన్నజీవులు' అని, వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని సుప్రీంకోర్టు బుధవారం ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఒక సైబర్ మోసం కేసులో నిందితుడికి బెయిల్ మంజూరు చేసేందుకు నిరాకరిస్తూ న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తనపై వివిధ రాష్ట్రాల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలిపి విచారించాలని కోరుతూ నిందితుడు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఈ అంశంపై సంబంధిత హైకోర్టులను ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. "మీలాంటి వారు పరాన్నజీవులు. అమాయక మదుపరుల నుంచి సొమ్ము వసూలు చేసి వారిని వంచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల విషయంలో మేము అత్యంత కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది" అని విచారణ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ తరహా నేరగాళ్లు తమిళనాడు నుంచి జమ్మూకశ్మీర్ వరకు దేశవ్యాప్తంగా అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ధర్మాసనం ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేసింది. ఇలాంటి నేరస్థులను జైల్లోనే ఉంచడం సామాజిక ప్రయోజనాలకు శ్రేయస్కరమని ధర్మాసనం పేర్కొంది. దేశంలో "డిజిటల్ అరెస్ట్" వంటి స్కామ్‌లతో సహా ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ మోసాల ధాటికి వృద్ధులు, సామాన్యులు కోట్ల రూపాయలు మేర నష్టపోతున్నారని, అటువంటి వారిని కట్టడి చేసేందుకు కఠినమైన న్యాయపరమైన వైఖరి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## దేశవ్యాప్తంగా 'ఎల్ నినో' ముప్పు..

రైతులకు, వ్యవసాయ రంగానికి ఆందోళన కలిగించే ఒక కీలక అప్‌డేట్ వాతావరణ శాఖ నుండి వచ్చింది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో దేశంలోని దాదాపు 12 రాష్ట్రాలపై 'ఎల్ నినో' తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. ఖరీఫ్ 2026 సన్నద్ధతపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కీలక వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలపై ప్రభావం ఉంటుందని తెలిపింది. ఈ జాబితాలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బీహార్, ఝార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో, శివరాజ్ సింగ్ చౌహాన్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గితే రైతులు నష్టపోకుండా ఉండేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ఉన్న జిల్లా అధికారులు, రాష్ట్రాల వ్యవసాయ విభాగాలు, కృషి విజ్ఞాన్ కేంద్రాలు, ఇతర అనుబంధ సంస్థలతో తక్షణమే సమన్వయ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. కరువు లాంటి పరిస్థితులు ఎదురైతే ప్రత్యామ్నాయ పంట ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

## ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రీన్ గోల్ఫ్ కోర్స్‌కు టూరిస్టుల ఫిదా! బ్రిటిష్ కాలంలోనే నిర్మాణం

చుట్టూ ఆకాశాన్ని తాకే హిమాలయ పర్వతాలు, మధ్యలో పచ్చని మైదానంలో ప్రకృతి సోయగాల మధ్య గోల్ఫ్ ఆట. ఇది వింటుంటేనే ఎంతో ఆహ్లాదంగా ఉంది కదూ. అలాంటి ప్రదేశం నిజంగా ఉందా? అనే సందేహం కూడా మొదలవుతుంది. కానీ అది నిజంగానే ఉంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గ్రీన్ గోల్ఫ్ కోర్సుల్లో ఒకటిగా పేరొందిన గుల్మార్గ్ గోల్ఫ్ కోర్స్ ప్రస్తుతం పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ గోల్ఫ్ కోర్స్ వేసవిలో పచ్చదనంతో కళకళలాడుతుండగా, శీతాకాలంలో దట్టమైన మంచు దుప్పటి కప్పుకుని మరో అందాన్ని సంతరించుకుంటుంది. అరుదైన పూలతో ఉండే ఈ ప్రకృతి రమణీయ ప్రదేశాన్ని చూసేందుకు దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలివస్తున్నారు. కశ్మీర్?లోని గుల్మార్గ్‌లో సముద్ర మట్టానికి సుమారు 2,650 మీటర్ల (8,694 అడుగులు) ఎత్తులో ఉన్న ఈ గోల్ఫ్ కోర్స్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పచ్చని మైదానాలు, చుట్టూ మంచు పర్వతాల నడుమ విస్తరించిన ఈ కోర్స్, గోల్ఫ్ క్రీడాకారులను మాత్రమే కాకుండా సాధారణ పర్యటకులను కూడా విశేషంగా ఆకర్షిస్తోంది. 18 హోల్స్‌తో రూపొందించిన ఈ గోల్ఫ్ కోర్స్ భారతదేశంలోనే అత్యంత పొడవైన గోల్ఫ్ కోర్స్‌గా పేరుగాంచింది. ప్రతి ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు ఈ గోల్ఫ్ కోర్స్ సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. వేసవి, వర్షాకాలాల్లో పచ్చదనంతో మెరిసిపోతూ గోల్ఫ్ ప్రేమికులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుంది. జూన్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో వివిధ రకాల అడవి పూలు వికసించి ఈ ప్రాంత సౌందర్యాన్ని మరింత రెట్టింపు చేస్తాయి. శీతాకాలంలో భారీగా మంచు కురవడంతో గోల్ఫ్ కోర్స్ పూర్తిగా మంచుతో కప్పుకుపోతుంది. ఆ సమయంలో ఈ ప్రాంతాన్ని స్కీయింగ్, ఇతర శీతాకాల క్రీడల కోసం వినియోగిస్తారు. దీంతో ఏడాది పొడవునా గుల్మార్గ్ పర్యాటకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. గుల్మార్గ్ గోల్ఫ్ కోర్స్‌కు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. బ్రిటిష్ పాలన కాలంలో 1911లో దీనిని నిర్మించారు. అనంతరం 1922లో ఇక్కడ తొలి గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించారు. అప్పటి నుంచి ఇది అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ ప్రపంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షిస్తోంది. ప్రస్తుతం అనుకూల వాతావరణ పరిస్థితులు నెలకొనడంతో దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో పర్యాటకులు గుల్మార్గ్‌కు చేరుకుంటున్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137